



# వార్త


తెలుగు జాతీయ దినపత్రిక

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

9-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 99 పేజీలు: 12 వెల: 6.50










09-5pg2exHMNWJQEC.qxd:09-5pg2exHMNWJQEC.qxd 01/01/01 8:15 AM Page 1



# విదేశాలకు వెళ్లేందుకు సిబిఐ కోర్టు అనుమతి కోరిన జగన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే8:** విదేశాలకు వెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాంపల్లిలోని సిబిఐ కోర్టు అనుమతి కోరారు. ఈనెల 17 నుంచి జూన్ 1 మధ్య లండన్,స్విట్జర్లాండ్,ఫ్రాన్స్ వెళ్లేందుకు అనుమతించాలని పిటీషన్ దాఖలు చేశారు. దేశం విడిచి వెళ్లొద్దన్న బెయిల్ షరతులు సడలించాలని కోరారు. సిఎం జగన్ పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన నాంపల్లి సిబిఐ కోర్టు కౌంటరు దాఖలు చేయాలని సిబిఐని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను గురువారం నాటికి వాయిదా వేసింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:08/05/24

DAY - SINGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 677837
2nd Prize Rs.7000/- 29042
3rd Prize Rs.3500/-
02523 06328 07090 09654 24705
35458 53558 68649 77962 89222
4th Prize Rs.200/-
0406 1238 1254 1451 1539 7352 8469
8663 8719 9317
5th Prize Rs.100/-
0931 0946 1185 1693 5192 6110 7229
8156 8431 8904
6th Prize Rs.50/-
0105 0875 2346 3481 5338 7279 9002
0219 0892 2390 3561 5396 7437 9100
0267 0944 2533 3633 5547 7537 9106
0286 0954 2650 3750 5644 7562 9128
0331 1211 2776 3909 5649 7697 9131
0378 1237 2804 3932 5662 7731 9152
0440 1552 2811 4044 5871 7895 9263
0471 1560 2823 4167 6072 7938 9437
0611 1590 3032 4394 6217 7970 9488
0642 1654 3086 4599 6424 7974 9941
0671 1656 3115 4666 6434 8097
0706 1769 3307 4695 6838 8213
0734 1914 3376 4837 6931 8415
0738 1931 3422 4923 7017 8761
0859 2181 3466 5070 7270 8961

DAY - KUIL SERIES Dr No:238
1st Prize Rs.100000/- 276756
2nd Prize Rs.7000/- 93171
3rd Prize Rs.3500/-
13934 14528 29335 30573 32147
57948 63354 80581 87114 87164
4th Prize Rs.200/-
0574 0898 2352 5160 6094 6735 7070
8986 9460 9656
5th Prize Rs.100/-
1333 1893 2134 2465 2856 3177 6181
6966 9369 9452
6th Prize Rs.50/-
0249 1178 2790 4222 5670 6876 9259
0254 1236 2861 4371 5698 7082 9503
0306 1303 2911 4508 5819 7548 9522
0358 1794 3052 4510 6009 7563 9569
0384 1896 3219 4515 6020 7641 9581
0436 2083 3224 4746 6124 7752 9595
0464 2213 3279 4792 6161 7849 9602
0561 2314 3280 4852 6247 7997 9814
0610 2320 3305 4921 6268 8027 9904
0654 2349 3404 5089 6318 8413 9955
0764 2534 3618 5121 6373 8531
0802 2556 3721 5331 6420 8762
1104 2560 3760 5370 6500 8797
1109 2702 3903 5389 6643 8870
1131 2772 4067 5472 6841 9044

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:08/05/24

DAY - ROSA SERIES Dr No:238
1st Prize Rs.100000/- 432123
2nd Prize Rs.7000/- 05531
3rd Prize Rs.3500/-
03309 13908 20024 40965 42425
70956 74720 77446 80089 90456
4th Prize Rs.200/-
0091 0244 1407 1682 4139 4593 5741
6742 7651 9976
5th Prize Rs.100/-
1512 3194 3791 4622 4768 5205 8266
8476 8559 9551
6th Prize Rs.50/-
0090 1920 3025 4923 6581 7578 9139
0094 1994 3153 5038 6622 7599 9233
0231 2053 3167 5166 6788 7698 9392
0415 2217 3257 5210 6798 7719 9560
0572 2230 3290 5246 6835 7914 9669
0701 2321 3389 5749 6861 7919 9717
0781 2368 3564 5788 6862 8066 9825
0843 2395 3773 5819 6872 8453 9837
0936 2415 3889 5867 6929 8459 9851
1025 2576 4228 5950 6984 8515 9886
1179 2605 4320 6349 7192 8596
1339 2646 4390 6402 7348 8797
1517 2799 4697 6458 7366 8900
1775 2867 4717 6516 7428 8920
1826 2919 4719 6540 7480 8950

DAY - DEAR SERIES Dr No:238
1st Prize Rs.100000/- 938845
2nd Prize Rs.7000/- 94726
3rd Prize Rs.3500/-
05267 09408 17812 18204 34586
64589 66746 70683 85084 94066
4th Prize Rs.200/-
0070 0221 0827 3104 3122 3508 5595
6293 7853 8090
5th Prize Rs.100/-
2291 2538 2577 3500 5265 5898 7093
7756 9146 9567
6th Prize Rs.50/-
0347 1712 2911 4446 5648 6770 8880
0398 1939 3113 4721 5799 7104 9179
0461 1948 3265 4926 5823 7110 9350
0529 2034 3315 4929 5830 7365 9413
0622 2068 3387 4947 5934 7453 9590
0713 2082 3398 5065 5949 7719 9615
0724 2132 3512 5067 5997 7817 9646
0734 2222 3558 5132 6060 8155 9807
0873 2348 3693 5193 6211 8165 9835
0961 2373 3961 5196 6212 8228 9872
1055 2568 4153 5226 6332 8249
1385 2604 4173 5262 6567 8475
1456 2711 4179 5292 6610 8523
1488 2790 4211 5335 6709 8770
1588 2812 4312 5397 6728 8782

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:08/05/24

DAY - THANGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 625315
2nd Prize Rs.7000/- 77292
3rd Prize Rs.3500/-
04983 07971 10096 12211 14400
30810 45484 49802 78921 80291
4th Prize Rs.200/-
0036 1028 2637 4242 4343 6013 6342
6656 8500 8744
5th Prize Rs.100/-
0275 1091 2445 4947 4957 5201 5311
6958 9726 9987
6th Prize Rs.50/-
0001 1770 2980 4485 5739 6891 9008
0076 1837 2988 4593 5815 6989 9075
0263 1877 2989 4638 5857 6991 9346
0333 2137 3038 4810 5889 7198 9450
0425 2208 3063 4971 5943 7218 9675
0654 2283 3111 5129 6037 7406 9730
0712 2285 3205 5218 6058 7516 9813
0863 2396 3706 5301 6179 8135 9835
1084 2448 3759 5447 6192 8179 9880
1157 2490 3867 5450 6209 8233 9925
1236 2691 3887 5494 6320 8283
1284 2699 4066 5547 6365 8366
1293 2735 4158 5548 6506 8383
1309 2740 4385 5593 6706 8528
1692 2887 4458 5712 6833 8828

DAY - VAIRAM SERIES Dr No:97
1st Prize Rs.50000/- 417199
2nd Prize Rs.7000/- 70768
3rd Prize Rs.3500/-
05356 07850 20865 25806 34692
37808 46273 79425 81274 83348
4th Prize Rs.200/-
3567 5142 5622 5820 6756 8404 8625
8898 9090 9316
5th Prize Rs.100/-
0750 2364 2866 4858 5898 6220 7919
8207 8735 9998
6th Prize Rs.50/-
0137 1135 3263 5285 6309 7598 9224
0189 1258 3266 5302 6424 7731 9260
0213 1295 3412 5416 6724 7846 9307
0228 1305 3507 5438 6729 7961 9321
0482 1896 3755 5467 6761 8073 9362
0547 1919 3781 5482 6875 8161 9535
0558 2128 3876 5508 6977 8314 9733
0639 2177 3888 5520 7061 8341 9867
0677 2385 4019 5606 7075 8468 9967
0702 2799 4371 5626 7096 8479 9993
0860 2893 4409 5788 7271 8537
0909 3019 4841 6004 7315 8716
1016 3045 4987 6013 7348 8816
1031 3147 4991 6083 7544 8918
1064 3166 5061 6136 7597 9187

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:08/05/24

DAY - NALLANERAM SERIES Dr No:238
1st Prize Rs.50000/- 197428
2nd Prize Rs.7000/- 97270
3rd Prize Rs.3500/-
09304 15680 31070 35916 53257
54768 84532 89712 95114 97165
4th Prize Rs.200/-
0757 1295 2759 3461 3999 4367 5922
6698 6752 9169
5th Prize Rs.100/-
2316 2571 2973 3267 3840 4551 5008
6286 7152 8830
6th Prize Rs.50/-
0083 1247 2363 3386 4684 6386 8791
0118 1251 2385 3452 4717 6420 9061
0149 1408 2479 3691 4809 6478 9282
0238 1414 2633 3727 4861 6507 9558
0352 1528 2656 3894 4957 6598 9564
0355 1547 2711 4024 5005 6631 9633
0394 1564 2795 4058 5315 6679 9916
0407 1568 2960 4274 5523 6851 9927
0530 1687 3014 4277 5534 7027 9971
0603 1725 3059 4279 5639 7178 9973
0610 1772 3069 4297 5870 7385
0742 1922 3254 4335 5941 7635
0905 2049 3262 4480 5985 7705
0919 2078 3277 4655 6066 8376
1234 2190 3356 4657 6376 8647

DAY - MANI SERIES Dr No:97
1st Prize Rs.50000/- 685555
2nd Prize Rs.7000/- 19888
3rd Prize Rs.3500/-
36433 45005 47940 53947 63042
83554 86327 88433 92710 95576
4th Prize Rs.200/-
0058 1315 3523 3576 3577 4696 6691
7643 7693 7902
5th Prize Rs.100/-
0004 2103 2454 3926 4589 6050 7478
8381 9695 9709
6th Prize Rs.50/-
0143 1277 2743 4068 5415 7067 8695
0155 1290 2745 4076 5495 7118 8868
0170 1294 3114 4081 5508 7318 9092
0229 1352 3166 4157 5594 7362 9283
0266 1459 3178 4221 5633 7404 9485
0270 1555 3188 4381 5676 7594 9608
0329 1587 3207 4493 5705 7697 9621
0356 1666 3260 4497 5878 7740 9623
0673 1767 3298 4559 6115 7866 9643
0799 1784 3306 4721 6402 7911 9887
0821 2091 3509 4729 6457 8013
0853 2266 3552 4976 6584 8279
0877 2329 3568 5179 6721 8373
0918 2377 3696 5189 6732 8428
0999 2514 3885 5307 6825 8681

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:08/05/24

DAY - KUMARAN SERIES Dr No:238
1st Prize Rs.50000/- 348408
2nd Prize Rs.7000/- 87294
3rd Prize Rs.3500/-
05329 13292 17323 22287 34898
48679 51856 53731 61680 83511
4th Prize Rs.200/-
0718 0751 1314 3125 3705 4682 5587
6548 6840 9856
5th Prize Rs.100/-
2482 2877 3580 4167 4404 5238 6504
6940 7525 9213
6th Prize Rs.50/-
0238 1293 2247 3319 5414 7194 8551
0245 1368 2286 3333 5461 7218 8583
0358 1421 2299 3436 5464 7381 8661
0378 1495 2452 3438 5483 7415 8733
0379 1537 2548 3749 5591 7422 8913
0550 1539 2639 3812 5916 7512 9293
0595 1541 2640 3819 6163 7658 9304
0669 1662 2699 4142 6260 7820 9713
0689 1831 2847 4281 6520 7821 9903
0747 1999 2870 4495 6686 7836 9966
0830 2041 2896 4659 6728 7859
0833 2048 2903 4815 6783 7975
0854 2049 3001 4819 6803 8075
0861 2066 3080 5053 6875 8175
0983 2141 3110 5217 6995 8391

DAY - VISHNU SERIES Dr No:238
1st Prize Rs.50000/- 536942
2nd Prize Rs.7000/- 14231
3rd Prize Rs.3500/-
04516 19333 30740 35627 48672
52080 58189 59339 73748 94893
4th Prize Rs.200/-
0131 1945 2479 2988 3766 4543 5321
5880 6657 9828
5th Prize Rs.100/-
0415 1142 1720 1964 4483 5740 7543
8205 9192 9303
6th Prize Rs.50/-
0143 1709 3219 4686 5955 7511 9161
0180 1798 3383 4758 5959 7514 9307
0247 1841 3464 4762 6321 7747 9386
0303 1852 3494 4789 6435 7979 9546
0436 1918 3877 4796 6445 8027 9558
0449 2129 4056 4819 6496 8059 9663
0561 2175 4115 4930 6673 8152 9775
0639 2345 4141 5174 6781 8160 9799
0752 2383 4213 5325 6825 8429 9901
0916 2458 4216 5370 6872 8618 9948
0961 2489 4405 5557 7007 8642
1003 2632 4493 5685 7076 8699
1078 2681 4591 5715 7128 8719
1248 2743 4592 5939 7157 8852
1295 3040 4662 5944 7487 8876

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:08/05/24

SWARNALAXMI SERIES Dr No:238
1st Prize Rs.50000/- 831311
2nd Prize Rs.7000/- 75839
3rd Prize Rs.3500/-
14556 16385 23412 39580 49998
59573 63404 71321 84346 93264
4th Prize Rs.200/-
1027 1097 1901 2479 2825 3293 5030
8207 8360 8720
5th Prize Rs.100/-
0316 1383 1405 2525 2888 4181 5123
5784 6141 6884
6th Prize Rs.50/-
0031 1711 2521 3840 6435 8321 9372
0072 1836 2805 3993 6663 8482 9456
0122 1919 2816 4321 6917 8536 9459
0331 1932 2907 4592 6970 8554 9532
0673 1996 2973 4739 7198 8736 9535
0963 2216 3117 4870 7402 8839 9704
0985 2243 3180 4942 7545 8847 9768
1049 2278 3242 5136 7576 8883 9846
1293 2362 3376 5369 7717 8987 9874
1312 2385 3383 5489 7841 9086 9963
1360 2420 3428 5677 7857 9115
1367 2457 3560 5745 7951 9160
1400 2484 3666 6080 8063 9176
1401 2491 3824 6128 8098 9253
1438 2520 3833 6313 8157 9284

DAY - LION SERIES Dr No:97
1st Prize Rs.50000/- 396847
2nd Prize Rs.7000/- 54780
3rd Prize Rs.3500/-
17492 28759 35448 48551 59594
64106 72259 77677 84523 99976
4th Prize Rs.200/-
1258 1632 2478 4263 4724 5393 5551
7473 8871 9916
5th Prize Rs.100/-
1648 1970 2016 3938 4105 5726 5904
6836 7264 7563
6th Prize Rs.50/-
0138 1312 2664 4528 6453 7569 8919
0142 1324 2775 4678 6463 7725 8978
0231 1647 3078 4771 6520 7758 9035
0238 1801 3192 4796 6521 7788 9226
0246 1842 3200 5045 6632 7793 9344
0321 1877 3203 5049 6650 7929 9465
0362 1892 3261 5073 6654 7979 9514
0396 1912 3400 5136 6672 8214 9536
0631 1980 3436 5523 6913 8257 9555
0702 2060 3553 5630 6988 8263 9861
0735 2071 3561 5636 7102 8321
0774 2085 3888 5800 7170 8441
0855 2436 4230 6111 7376 8620
1031 2574 4395 6145 7534 8649
1268 2622 4406 6301 7548 8877


**FORMAT C-1**

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **RAMAKRISHNAREDDY PINNELLI**
**H.No. 1-111, Kandlakunta Village,Veldurthy Mandal, Palnadu District**

Name of political party : **Yuvajana Sramika Rythu Congress Party**

(Independent candidates should write "Independent" here)

Name of Election : Andhra Pradesh State legislative Assembly

Name of Constituency : **101 - MACHERLA**

I, **RAMAKRISHNAREDDY PINNELLI** (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal case

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Hon'ble II Additional Junior Civil Judge, Guntur. | CC No. 7/2024 In FIR No.125/2019 of Macherla Town Police Station, 12.04.2019 | No Summon is received from the court. | 147, 148, 427, 307 R/W 149. 188 IPC, Sec 32 Police Act-1861, 132(1) Representation of People Act- 1951 The allegation is that on 11-04-2019 after the completion of election about 5.45 Pm the candidate along with 24 others who are the supporters of YSR congress party formed into a unlawful assembly armed with weapons and attacked the defacto complainant and others and damaged the vehicles. |
| 2 | Hon'ble II Additional Junior Civil Judge, Guntur. | CC No. 4/2024. in FIR No.92/2019 of Macherla Town Police Station, 22.03.2019 | No Summon is received from the court. | 143, 188 IPC, R/W 34 IPC & 32 Police Act-1861, Sec 131 Representation of people Act- 1951. The allegation is that on 21-03-2019 the candidate along with 6 others participated in the nomination program of A1 and there after participated in huge gathering by violating the model code of conduct of General Election 2019. |
| 3 | In the special Court for trail of criminal cases related to elected MP's and MLA's Vijayawada. | CC No: 9/2022. in FIR No. 331/2018 Gurazala Town Police Station, Dt. 21.12.2018 | No Summon is received from the court. | 143, 341, 188 R/w. 149 of IPC On 21-12-2018 the candidate and 15 others conducted Rasta-Rhoko on Macherla Guntur State High Way by obstructing the free flow of public and traffic. |
| 4 | Hon'ble IV Additional District Sessions Judge CUM SC/ST District Session Judge, Guntur. | SC. 56/S/2020. In FIR No. 75 /2014 of Machavaram Police Station, Dt. 07.10.2014 | No Summon is received from the court. | 147, 148, 324, 307, 354, 427, R/w 149 of IPC and Section 3(i)(x), 3(2)(V), 3(1)(xi) of SC ST POA Act 1989 & Sec 3 of Explosive Substances Act. The allegation is that on 07.10.2014 thecandidate conspired with A1 and others made an attempt to take back the lands of Saraswathi industries from the persons who are in possession and abused and insulted the defacto complainant by using the caste name. And committed the act of atrocity by using the Explosives. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date(s) of orders(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| Nil | Not Applicable | Not Applicable | Not Applicable |

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mentioned the election concerned in place of name of constituency.

Sd/- **RAMAKRISHNAREDDY PINNELLI**




బుధవారం కలికిరిలో జరిగిన ప్రధాని మోడీ బహిరంగ సభకు హాజరైన జనసందోహం

# ఐదేళ్లుగా అభివృద్ధి శూన్యం

>> ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆయన భరోసా కల్పించారు.

**అభివృద్ధికి వైఎస్సార్సీసహకరించడం లేదు: ప్రధాని నరేంద్రమోడీ**

ఆంధ్రప్రదేశ్‌ను ఎన్నో రకాలుగా అభివద్ధి పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్న ప్రస్తుత అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సహకారం అందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ ప్రభుత్వ నినాదం పేద ప్రజలకు ఇంటింటికి కుళాయి, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేసి ఇతర దేశాలలో ఉన్న ఎన్నారైలకు సహకారం అందించడం మోదీ సర్కార్ ఆశయమని ప్రధాని అన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను భారతదేశంలో గుర్తించి రెండు సార్లు ఇంటికి పంపించారని పేద ప్రజల కోసం ఎన్‌డీఏ ప్రభుత్వం పరిశ్రమలను అభివద్ధి చేసి కడప-బెంగుళూరు రైల్వే లైనులను బెంగుళూరు- తిరుపతి, నాలుగు, ఆరు రోడ్లకు నిధులు మంజూరుచేసి పనులు సైతం వేగవంతం అవుతుండటంతో ఇక్కడ ప్రజలు ఎన్‌డీఏ కూటమికి సహకారం అందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా బుల్లెట్ ట్రైన్ ప్రయాణించేందుకు నిధులు మంజూరు చేస్తామని ఆయన భరోసా ప్రకటించారు. కడప స్టీలు ఫ్యాక్టరీతో పాటు మరెన్ని ఫ్యాక్టరీలను ఆంధ్రప్రదేశ్‌కు మంజూరు చేయడంలో ముందు ఉంటామని ఆయన తెలిపారు.

**రౌడీల రాజ్యం పోవాలంటే ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి రావాలి:**

ఆంధ్రప్రదేశ్‌లో రౌడీల రాజ్యం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలంటే మరోసారి ఎన్‌డీఏ కూటమిని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. సమర్ధవంతుడు పరిపాలనాధ్యక్షులు మచ్చలేని వ్యక్తిగా ఉన్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని ఎన్‌డీఏ కూటమిలో రాజంపేట పరిధిలో ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసమావేశంలో కేంద్ర, రాష్ట్ర అధికారులు, మాజీ మంత్రి నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాన్, నాగబాబు, ఎంపీ అభ్యర్థులు తిరుపతి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు , రాజంపేట అభ్యర్థి నల్లారి కిరన్‌కుమార్‌రెడ్డి లతో పాటు రాజంపేట, తిరుపతి, చిత్తూరు ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొన్నారు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడీకి బ్రహ్మారథం

>> పోటెత్తారు.ప్రజలకు అభివాదం చేస్తూ కూటమి అగ్రనేతలు ముందుకు సాగారు.ఈ రోడ్ షో బెంచి సర్కిల్ వరకు కొనసాగింది.మున్సిపల్ స్టేడియం వద్ద ప్రధానిని అమరావతి రైతులు,మహిళలు చుట్టుముట్టారు.వారికి ప్రధాని అభివాదం చేసారు.ప్రధాని మోడీ ,చంద్రబాబు.వపన్ పాల్గొన్న రోడ్ షో విశేష స్పందన లభించింది. ఈ రోడ్‌షోలో జనం వైపు ముకుళిత హస్తాలతో ప్రధాని అన్ని వైపులకు చూస్తూ అభివాదం చేసారు.యువతీ,యువకులు రోడ్డు పక్కన నిలిచి "మోడీ,మోడీ' అని నినాదాలు చేస్తుంటే ప్రధాని వారి చేయి చూపిస్తూ హాయ్ చెప్పారు.యువకులు మోడీ ప్రజ రథంపై ఉన్న దృశ్యాల్లో తమను చూసుకునేందుకు సెల్ఫీ దిగారు.అంచనాలకు మించి సక్సెప్ అయ్యిందన్న ఆనందం కూటమి నేతల్లో వెల్లివిరిసింది.ఈ రోడ్ షోతో ప్రధాని ఎపి ఎన్నికల ప్రచారం ముగిసట్టు అయింది. ఈ షోలో టిడిప, బిజెపి కార్యకర్తలు భారీగా పాల్గొన్నా,పవన్ కల్యాణ్ అభిమానుల బిందాస్‌తో హడావిడి సృష్టించారు. రాష్ట్రంలో మే13న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రధాని పర్యటన కూటమి నేతల్లో జోష్ నింపింది.

# మరో ముగ్గురు పోలీసు అధికారులపై ఇసి బదలీ వేటు

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** మరో ముగ్గురు పోలీసు అధికారులపై ఎన్నికల కమీషన్ బదిలీ వేటు వేసింది. మాచర్ల సీఐ పి.శరత్‌బాబు, కారంపూడి సిఐ చిన్నమల్లయనఓయ.వెల్దుర్తి ఎస్ఐ వంగా శ్రీహరిని బదిలీ చేస్తూ ఇసి ఆదేశాలు జారీ చేసింది. కిందిస్థాయి అధికారులకు వెంటనే బాధ్యతలు అప్పగిం చాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.బదిలీ చేసిన అధికారులకు ఎన్నికల విధులు అప్పగించొద్దని ఇసి స్పష్టం చేసింది. తెలుగుదేశం పార్టీ నేతల ఫిర్యాదు మేరకు ఈసీ చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

# 10 వారాలు వాయిదా

>> సీనియర్ న్యాయవాది సిద్ధార్థలూథ్రా కల్పించుకోని ఈ విషయాన్ని తాము కోర్టుకే వదిలిపెడుతున్నామని, ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేద న్నారు. తమకు 17ఏ ఆధారంగా బెయిల్ ఇవ్వలేదని, ఆ అంశంపై సుప్రీం కోర్టు నిర్ణయం వెలువరించక ముందే హైకోర్టు బెయిల్ మంజూరుచేసినట్లు తెలిపారు. తాము 52 రోజులు జైల్లో ఉండి వచ్చాక ఛార్జిషీట్ దాఖలుచేశారని ప్రస్తుతం దాని పరిస్థితేంటో రాష్ట్ర ప్రభుత్వమే చెప్పాలన్నారు. జస్టిస్ త్రివేది జోక్యం చేసుకుంటూ 17ఏ పై త్రిసభ్య ధర్మాసనం నిర్ణయం వెలువరించేవరకూ ఈ కేసును తాత్కాలికంగా వాయిదా చేస్తామన్నారు. ప్రభుత్వ న్యాయవాది రంజిత్‌కుమార్ వాదిస్తూ ఛార్జిషీట్‌కు సీఆర్‌పీసీ 173(8) అనుమతి తీసుకున్నామని, కేసు ఇంకా పెండింగ్‌లో ఉందని, ప్రభుత్వం దర్యప్తు కొనసాగిస్తోందని చెప్పారు. 17-ఏ అంశాన్ని తాము జులైలో మెన్షన్ చేస్తామన్నారు. సిద్ధార్థలూథ్రా జోక్యం చేసుకుంటూ ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేస్తోందని సిఐడి తరపు న్యాయవాది చెబుతున్నారని, అదే తమకు సమస్య అన్నారు. రంజిత్‌కుమార్ జోక్యం చేసుకుంటూ ప్రభుత్వం అంటే దర్యాప్తు అధికారి అని వివరణ ఇచ్చారు. ఆ వాదనను చంద్రబాబు తరపు న్యాయవాది సిద్దార్ద లూథ్రా ఖండించారు.హైకోర్టు బెయిల్ ఇస్తూ జారీచేసిన ఉత్తర్వులో తాము పేర్కొన్న అభిప్రాయాలేవీ విచారణకు అడ్డుకావని, ఎలాంటి ప్రభావానికి లోనుకాకుండా దర్యాప్తు సంస్థ విచారణ కొనసాగించుకోవచ్చని చెప్పిందని గుర్తుచేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ త్రివేది కేసును పది వారాలకు వాయిదా వేస్తున్నామని చెప్పి విచారణ ముగించారు.దీనిపై తక్షణం విచారణ చేసట్టాల్సిన అవసరం ఉందని అనుకోవట్లేదని, వేసవి సెలవుల తర్వాత వింటామని పేర్కొన్నారు. 17ఏ కేసును త్రిసభ్య దర్మాసనం ముందు లిస్ట్ చేయడంపై తాము సెలవుల తర్వాత సీజేఐ ధర్మాసనం ముందు మెన్షన్ చేస్తామని రంజిత్‌కుమార్ పేర్కొన్నారు.

# కొట్టేసిన 'క్యాట్'

>> తీర్పును ప్రకటించింది.ఆయన సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆయనకు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని సస్పెన్షన్ కాలానికి జీతభత్యాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రక్షణ సామాగ్రి కొనుగోలు వ్యవహారంలో జరిగిన అక్రమాల వ్యవహారాల్లో రావు పాత్ర ఉందని అనుమానిస్తూ ఎపి ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసింది. దీనిపై రావు క్యాట్‌ను ఆశ్రయించారు.క్యాట్ రావును ప్రభుత్వం సస్పెండ్ చేయడాన్ని సమర్ధించింది.దాంతో ఎపి హైకోర్టును ఆశ్రయించారు.ఆ న్యాయస్థానం సస్పెన్షన్ కొట్టివేసింది. హైకోర్టు తీర్పునే ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్‌చేసింది. సర్వీసులో ఉన్నఅధికారిని రెండేళ్ళకంటే ఎక్కువ కాలం సస్పెన్షన్‌లో ఉంచొద్దని ఆదేశిస్తూ సస్పె న్షన్ రద్దు చేసింది. వెంకటేశ్వర రావుకు పోస్టింగ్‌ను న్యాయస్దానం ఆదేశాలకు అను గుణంగా రాష్ట్ర ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది.,ఈ పరిణా మాల నడుమ కొద్ది రోజులకే గతంలో ఏ కారణంతో సస్పెండ్ చేసారో,తిరిగి అదే కారణంతో మరోసారి ప్రభుత్వం రావునుసస్పెండ్‌దీంతో క్యాట్‌ను రావు ఆశ్రయిచడంతో విచారణ అనంతరం ఆయన సస్పెన్షన్‌ను కొట్టివేసింది.

# తెలంగాణలో బిజెపికి మద్దతు ప్రకటించిన టిడిపి

## 10న హైదరాబాద్‌లో జరిగే మోడీ సభకు టిడిపి నేతలు హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే8:** తెలంగాణలో బిజెపి పార్టీ దూకుడు పెంచింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 8 అసెంబ్లీ సీట్లను గెలిచి మంచి ఊపు మీదున్న బిజెపి సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ నుంచి ఎక్కువ ఎంపీ సీట్లను గెలవాలనే ప్లాన్‌తో ముందుకు పోతుంది. ఇక లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే 400 సీట్లు గెలవాలనే లక్ష్యంతో ఎన్నికల బరిలో దిగింది. అటు బిజెపి సొంతంగా 370 ఎంపీ సీట్లు గెలవాలనే టార్గెట్ పెట్టుకుంది. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా పలు ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకుంది. ఎపిలో జనసేన, తెలుగుదేశంతో కలిసి కూటమిగా బరిలో దిగుతోంది. ఇక తెలంగాణలో ఒంటరిగానే బిజెపి పోటీకి దిగింది. తాజాగా ఈ లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ తెలుగుదేశం బిజెపికి బేషరతు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే బిజెపి నేత,మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలంగాణ టిడిపి నేతలతో చర్చలు జరిపారు. చర్చల అనంతరం తెలుగుదేశంపార్టీ తెలంగాణలో బిజెపికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించిందని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్‌కుమార్‌గౌడ్ తెలిపారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలంగాణలో బిజెపికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఈనెల 10న హైదరాబాద్‌లో ఎల్బీ స్టేడియంలో జరిగే మోడీ సభకు టిడిపి నేతలు హాజరు కానున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 09-05-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
శు.పాడ్యమి ఉ.6.22, విదియ తె.4.18
కృత్తిక రా.11.55, వర్జ్యం రా.3.09-4.40
దు.సా.ఉ.10.03-10.54, మ.3.12-4.03
శుభసమయం ఉ.6.21-8.02,
మ.12.26-2.32
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. స్థాన మార్పు సూచనలు వుంటాయి.

**వృషభం :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. మిత్రుల సహాయ సహకారాలు అందుకుంటారు.

**మిథునం:** దూరప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కర్కాటకం:** బంధువర్గం నుండి విలువైన సమాచారం అందుతుంది. శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కారమవుతాయి. చేపట్టిన పనులలో పూర్తవుతాయి.

**కన్య :** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. స్వల్పధనలాభం పొందుతారు.

**తుల :** వాహన సౌఖ్యం పొందుతారు. సోదరుల నుండి ఆసక్తి కరమైన సమాచారం తెలుసుకుంటారు.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. బంధువుల ద్వారా ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** కుటుంబ సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఋణ వత్తిడులు తొలగుతాయి.

**కుంభం :** మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. దైవ దర్శనం చేసుకుంటారు.

**మీనం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వాహనాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 87.6% ఉత్తీర్ణత

>> 70.46శాతం ఉత్తీర్ణత సాధించారు. కనీస అర్హతకు 30 మార్కులు కాగా,ఎస్‌సీ,ఎస్‌టీ అభ్యర్దులకు కనీస అర్హత నుంచి మినహాయింపు ఉందన్నారు.ఆరుగురు అభ్యర్థులు 120కి 120 మార్కులు సాధించారు. చల్లా నాగసత్యవర్ధిని, పులబంధం మోహిత్ కృష్ణసాయి, జొన్నలగడ్డ యశ్వంత్ సాయి,శీలం శ్రీరామ్ భావదీప్,పోతుల జ్ఞాన హరిత,కుమ్మరపురుగు లోకేష్ శ్రీహర్షలకు మొదటి ర్యాంకు లభించింది.119 మార్కులు సాధించిన శీలం ఐశ్వర్య,దేవాశ్రీవేద్,గొల్లప్రభాస్ తేజ, కాకర్ల శ్రీసాయినాగ్, సిరిమల్ల లక్ష్మి తనుష్కలకు రెడ్డిజీవన్ గుడ్డ పాహితీలకు తరువాతి వరుస ర్యాంకులు సాధించారు.

09-5Pg3exHMNWJQE.qxd:09-5Pg3exHMNWJQE.qxd 01/01/01 8:20 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

9-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 99 పేజీలు: 12 వెల: 6.50

**14న ప్రధాని మోడీ వారణాసిలో నామినేషన్** 9లో

**జూన్ 4న దేశంలో తొలి ప్రైవేటు రైలు**


కూటములు కట్టినా.. కుట్రలు చేసినా చివరికి చరిత్ర చెత్త బుట్టలో దుష్ట చతుష్టయం
సరికొత్త చరిత్ర లిఖిస్తూ జగన్
Issued by YSR Congress Party

# ఐదేళ్లుగా అభివృద్ధి శూన్యం


బుధవారం కలికిరి బహిరంగసభలో ప్రధాని మోడీకి జ్ఞాపికను బహూకరిస్తున్న మాజీ సిఎం కిరణ్‌కుమార్

## ఎన్డీఏ వస్తేనే సత్వర పురోభివృద్ధి
## 400 పైగా సీట్లతో అధికారంలోకి వస్తాం
## వైఎస్సార్సీ మంత్రులు ఇసుక మాఫియాలో కూరుకుపోయారు
## కలికిరి బహిరంగ సభలో ప్రధాని మోడీ

**పీలేరు, మే 8 ప్రభాతవార్త:** పీలేరు నియోజకవర్గం లోని కలికిరిలో బుధవారం ఎన్నికల ప్రచారం నిమిత్తం బహిరంగ సభలో ప్రధాని నరేంద్రమోడీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధాని మాట్లాడుతూ భారతదేశంలో మరోసారి 400 సీట్లుకు పైగా భారతీయ జనతాపార్టీ ఏర్పాటుచేస్తుందని అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రౌడీ రాజకీయాన్ని అణగదొక్కాలంటే ఎన్డీయే కూటమిని బలపరచాలని వైఎస్సార్ మంత్రులు ఇసుక మాఫియాలో కూరుకుపోయి పేద ప్రజల రక్తం పీల్చుకు తింటున్నారని, రాష్ట్రంలో 5 సంవత్సరాలుగా అభివద్ధి శూన్యం అని, ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే ప్రజల కళలు సహకారం చేసేందుకు సులభతరం అవుతుందని కలికిరి బహిరంగ సభలో ప్రధాని నరేంద్రమోడీ అన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజంపేట పార్ల మెంటు బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఏర్పాటుచేసిన బహిరంగ సభకు లక్షలాదిమంది ప్రజల సమక్షంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగిస్తూ రాయలసీమ రైతులు రాష్ట్రానికి వెన్నుముఖ లాంటివారని రాయలసీమలోనే ఎంతోమంది ముఖ్యమంత్రులుగా కూడా పనిచేసిన చరిత్ర ఉందని, రాయలసీమలో ముఖ్యంగా టమోటా గిడ్డంగులు లేక రైతులు పండించిన పంటలను నిల్వచేయలేక నష్టపోతున్నారని వాటిని దష్టిలో ఉంచుకుని పార్టీ ఏర్పడిన అనంతరం స్టోరేజీ కోసం గిడ్డంగులు నిర్మించడం జరుగుతుందని ఆయన అన్నారు. తిరుపతి వెంకన్నస్వామి సన్నిధిలో గతంలో కూడా ఎన్నోసార్లు వచ్చి స్వామి ఆశీస్సులు పొందానని అటువంటి వెంకటేశ్వరస్వామి రాయల సీమలో వెలసి ఉండటం రాయలసీమ ప్రజలు చేసుకున్న అధష్టమని ఆయన కొనియాడారు. మరోసారి ఎన్డీయే ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఏర్ప డటం ఖాయమని దేశంలోనే ఆదర్శ వంత మైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశానికి బిజెపి >>2


బుధవారం విజయవాడ రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ, చంద్రబాబు, పవన్

# విజయవాడలో మోడీకి బ్రహ్మరథం

## రోడ్‌షోలో ఒకే వాహనంపై మోడీతో పాటు చంద్రబాబు, పవన్
## మూడు పార్టీల జెండాలతో కళకళలాడిన బెజవాడ

**విజయవాడ.మే8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీకి విజయవాడ నగర ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. నగరంలో బుధవారం సాయంత్రం తరువాత నరేంద్రమోడీ ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా స్దానికంగా స్టేడియం నుంచి ప్రధాని నరేంద్రమోడీ ప్రచారం రథం ఎక్కారు. అప్పటికే వివిధ ప్రాంతాలను భారీ సంఖ్యలో జనం అక్కడికి చేరుకుని, ప్రధానితోకలసి టిడిపి అగ్రనేత చంద్ర బాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లు ఎక్కారు. బిజెపి, టిడిపి, జనసేన నేతలు, >>2

# పాలిసెట్‌లో 87.6% ఉత్తీర్ణత

## ఆరుగురికి 120/120 మార్కులు


బుధవారం పాలిసెట్ ఫలితాలు విడుదల చేస్తున్న సాంకేతిక విద్యా కమిషనర్ నాగరాణి చదలవాడ

**విజయవాడ,మే8,ప్రభాతవార్త ప్రతినిధి:** పాలిసెట్ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. విజయవాడలో సాంకేతిక విద్యా కమీషనర్ నాగరాణి చదలవాడ ఫలితాలను విడుదల చేసారు. ఏప్రిల్ 27న పాలిసెట్ నిర్వహించారు. మొత్తం 1.42లక్షల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజర య్యారు. వారిలో 1.24లక్షల మంది అర్హత సాధిం చారు. మొత్తం 87,61శాతం ఉత్తీర్ణత సాధించి నట్లు సాంకేతిక విద్యాశాఖ ప్రకటించింది. ఇందులో బాలికలు 50,710 మంది అంటే 89.81శాతం, [illegible] శాతం ఉత్తీర్ణతల సాధించారు. ప్రవేశ పరీక్షలో మొత్తం మార్కులు ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థులకు ర్యాంకులు కేటాయించినట్లు సాంకేతిక విద్యా కమీషనర్ నాగరాణి చదలవాడ తెలిపారు. విశాఖ జిల్లాలో 87.17శాతం మంది అత్యధికంగా అర్హత సాధించారు. అత్య ల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో >>2



## చంద్రబాబు బెయిలు రద్దుకేసు 10 వారాలు వాయిదా

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో విపక్షనేత నారా చంద్రబాబుకు రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దుచేయాలని కోరుతూ ఎపి ప్రభుత్వం వేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీం కోర్టు 10 వారాలకు వాయిదా వేసింది. 17 ఏ అంశంపై త్రిసభ్య ధర్మాసనం నిర్ణయం వెలువడ్డాక దీన్ని పరిశీ లిస్తామని జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులిచ్చింది. విచారణలో ఎపి సిఐడి తరపున సీనియర్ న్యాయవాది రంజిత్‌కుమార్ వాదిస్తూ 17ఏ అంశాన్ని త్రిసభ్య ధర్మాసనానికి ప్రతిపా దించిన కేసు పెండింగ్‌లో ఉందని, దానిపై నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు. జస్టిస్ త్రివేది స్పందిస్తూ ఆ అంశం తేలాక ఈ కేసును విచారణకు స్వీకరిస్తామని చెప్పొచ్చా అని ప్రశ్నిం చారు. చంద్రబాబు తరపున >>2

# మేం రాగానే మెగా డిఎస్సీ

## తప్పుచేస్తున్న అధికారులను ఇసి తొలగిస్తే గగ్గోలెందుకు?
## ఇసుక ఉచితంగా ఇస్తాం
## భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటాం
## హనుమాన్ జంక్షన్ బహిరంగ సభలో పవన్


బుధవారం హనుమాన్‌జంక్షన్ బహిరంగ సభలో మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్

**హనుమాన్‌జంక్షన్(కృష్ణా), మే 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మరో 25రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, తమ ప్రభుత్వం అది కారంలోకి రాగానే మెగా డిఎస్సీ ప్రకటిస్తామని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం కృష్ణాజిల్లా హను మాన్‌జంక్షన్‌లో జరిగిన బహిరంగసభలో పవన్ ప్రసంగిస్తూ రాష్ట్రఅభివృద్ధి కోసమే మూడుపార్టీలు కూటమి కట్టామని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా ఇసుక ఇవ్వటంతోపాటు భవననిర్మాణ కార్మికు లకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. >>11



## సీనియర్ ఐపిఎస్ అధికారి ఎబివి సస్పెన్షన్‌ను కొట్టేసిన 'క్యాట్'

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐపిఎస్ అధికారి బి వెంకటేశ్వరరావు సస్పెన్షన్‌ను కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్) కొట్టివేసింది. ఆయనను రెండోసారి సస్పెండ్ చేయడం చట్ట విరుద్ధమని ఈ సందర్భంగా క్యాట్ వ్యాఖ్యా నించింది. ఒకే కారణంతో ప్రభుత్వం తనను రెండు సార్లు సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ క్యాట్‌ను ఎబివి రావు ఆశ్రయించారు. ఈ అంశంపై క్యాట్ సుదీర్ఘ విచారణను జరిపింది. చివరికి ఇటీవల విచారణ ముగించి క్యాట్ నేడు >>2

# ఓటుకు నోటు తీసుకుంటే ఉద్యోగులపై కఠిన చర్యలు

## సిఇఓ ఎంకె మీనా హెచ్చరిక



**విజయవాడ,మే 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోలీసులు 40 వేలమందిని కలుపుకుని 4.3 లక్షల మంది ఇలా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుంటున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సిఇఓ) ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేసేందుకు 3.2 లక్షల మంది ఉద్యోగులకు అనుమతి ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. హోం ఓటింగ్‌కు 28వేల మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. అత్యవసర సర్వీసులు కింద 31,000 మందికి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ముఖేష్‌కుమార్ మీనా ఇప్పటికే రాష్ట్రంలో హోం ఓటింగ్ పూర్తి అయినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగుల ఓటింగ్ కొనసాగుతోంది. ఇందులో ఉద్యోగులు చాలాచోట్ల ఓటుకు నోటు తీసుకుంటున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. ఈ క్రమంలో ఉద్యోగుల ఓటుకు నోటు వ్యవహారంపై తగిన రీతిలో స్పంది స్తామని ఏపీలో చాలా మంది ఉద్యోగులు ఓటుకు నోటు తీసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా ఇవాళ తెలిపారు. ఇందులో 3 లక్షల 3వేల మంది ఇప్పటివరకూ ఓటు వేశారని ఎన్నికల ప్రధానాధికారి తెలిపారు. పలు కారణాలతో ఓటు వేయలేనివారి కోసం ఈరోజు, రేపు మరో అవకాశం ఇచ్చామన్నారు. ఓటు వేయలేకపోయిన ఉద్యోగులు వారు సొంత నియోజకవర్గానికి వెళ్లి పోస్టల్ ఓటు వేయవచ్చన్నారు. అయితే పోస్టల్ బ్యాలెట్ వేసే వారికి నగదు పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదు వచ్చిందన్నారు. ఉద్యోగులు నగదు తీసుకోవడం చాలా దారుణమని ఆయన తెలిపారు. పశ్చిమ గోదావరిలో నగద పంపిణీ చేస్తున్న నలుగురి అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఒంగోలులో యూపీఐ ద్వారా కొంతమంది ఉద్యోగులకు నగదు పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని సిఇఓ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవన్నారు.

# నీటి గుంతలో పడి ఇద్దరు మహిళా కార్మికుల మృతి

## ఎన్టీఆర్ జిల్లాలో విషాదం

**విజయవాడ,మే 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లాలో ఘోరవిషాదం చోట చేసుకుంది. కంచికచర్ల మండల శివారు దోనబండ క్వారీలో ఉన్న నీటి గుంతలో పడి ఇద్దరు మహిళలు మృతిచెందారు. ఒడిశాకు చెందిన అక్కా చెల్లెళ్లు క్వారీలో కార్మి కులుగా పనిచేస్తున్నారు.

ఈ రోజు పనిలేకపోవడంతో క్వారీ దగ్గరలోని నీటి గుంత వద్ద బట్టలు ఉతుకుతుండగా వారిలో ఒకరు కాలు జారి పడిపోయారు. ఆమెను కాపాడబోయి మరో మహిళ గుంతలో పడిపోయింది. ఆపై ఊపిరాడక వారిద్దరూ మృతి చెందారు. ఇది గమనించి వారిని రక్షించేందుకు సమీపస్తులు వచ్చినా ఫలితం లేకుండా పోయింది. ఈ ఘటన సమాచారం అందుకన్న పోలీసులు గుంత దగ్గరకు చేరుకొన్నారు. మృతదేహాలను వెలికి తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్వారీలో నిర్వాహకులు కనీస మౌలిక వసతులు కల్పించని కారణంగానే తరచు కార్మికులు ఇటువంటి ప్రమాదాలకు గురవుతున్నారని ఆ ప్రాంత నివాశితులు ఆరోపిస్తున్నారు,

## మరో ముగ్గురు పోలీసు అధికారులపై ఇసి బదలీ వేటు

2లో

ఇతరుల్ని కష్టపెడుతూ నువ్వు కష్టపడకపోవచ్చు కానీ సంతోష పెట్టేటప్పుడు మాత్రం నువ్వు తప్పక సంతోషంగా ఉంటావు.

-సిసిరో

# భాగ్యనగర వాసుల బాధలెన్నాళ్లు?

హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలని ఒక పక్క పాలకులు కృషి చేస్తుంటే మరొకపక్క కొందరు అధికారుల దళారుల అవినీతి,నిర్లక్ష్యం, ఆశ్రితపక్షపాతంతో భాగ్యనగర ప్రతిష్టకు మచ్చపడుతుందేమోననిపిస్తున్నది. హైదరాబాద్‌లో మంగళవారం సాయంత్రం ప్రారంభమైన వర్షం చేసిన బీభత్సం అంతా ఇంతా కాదు. జనజీవనం అతలాకుతలమైంది. డజన్ మందికిపైగా మరణించినట్లు అనధికార వార్తలు అందుతున్నాయి. హైదరాబాద్ బాచ్‌పల్లి సమీపంలో నిర్మాణంలో ఉన్న ఒక గోడ కూలి పసిపాపతోసహా ఏడుగురు మరణించారు. వారంతా ఛత్తీస్‌ఘడ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన కార్మికులుగా గుర్తించారు. పొట్టకూటి కోసం నగరానికి చేరుకొని భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. ఇక భారీగా వీచిన ఈదురుగాలులతో చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడ్డాయి. అనేక ప్రాంతాల్లో గంటల తరబడి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులతోసహా అనేక రోడ్లు చెరువులను తలపించాయి. వర్షపు నీరు కొన్ని లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లల్లోకి చొచ్చుకు వచ్చింది. ఇక ట్రాఫిక్ గురించి చెప్పక్కర్లేదు. వరద నీరు రోడ్లపైకి రావడంతో ఎక్కడ వాహనాలు అక్కడ ఆగిపోవడం, గంటలపాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఆఫీసుల నుండి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు పడిన అవస్థలు అన్నీఇన్నీ కావు. కొందరు ఉద్యోగులు అయితే రాత్రి రెండు గంటల వరకు రోడ్లపైనే ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మరొకపక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత సీనియర్ అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. యుద్ధప్రాతిపదికపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. వర్షం కారణంగా నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అంతేకాదు ప్రభుత్వ యంత్రాంగం చేపట్టే సహాయ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. మున్సిపల్ సిబ్బంది ఉన్నతాధికా రులతోసహా బుధవారం తెల్లవారుజామున వరకు నగరం లోనే పర్యటిస్తూనే ఉన్నారు. మృతి చెందిన కుటుంబ సభ్యులను ఓదార్చారు. సహాయ కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు. ఎన్ని ఓదార్పు మాటలు చెప్పినా, ఎంత డబ్బు ఇచ్చినా మరే సహాయం చేసినా పోయిన ప్రాణాలు తిరిగి రావు. ఓదార్పు మాటలు వారి శోకాన్ని తీర్చలేవు. దక్షిణ భారతదేశంలోనే గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరా నికి ఈ పరిస్థితి ఎందుకు వస్తున్నది? ప్రకృతి చేస్తున్న బీభత్సం సరే ఆ బీభత్సాన్ని ఎదుర్కొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై లేదా? ప్రకృతి కంటే తోటి మానవుడు చేస్తున్న కార్యక్రమాల వల్లనే నష్టాలు పెరుగుతున్నాయని, ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయనే వాదనలను కొట్టి వేయలేం. తెలంగాణ రాష్ట్రానికే కాదు దక్షిణ భారతదేశంలోనే స్థానిక సంస్థలకు ఆదర్శంగా ఉండాల్సిన ఈ కార్పొరేషన్ పరిస్థితి గత రెండు, మూడు దశాబ్దాలుగా దినదినం దిగజారిపోతున్నది. ఒకపక్క నడిరోడ్డుపై ఇల్లు నిర్మించినా పట్టించుకోరు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా కార్పొరేషన్ నుంచి పొందిన ప్లాన్లలో మార్పులు చేసి నిర్మించుకోవడం పరిపాటిగా మారిపోయింది. ఏకంగా చెరువులను ఆక్రమించుకొని ప్లాట్లు చేసి అమ్ముకునే కార్యక్రమం ఏనాడో మొదలైనా నేటికీ కొనసాగుతూనే ఉంది. చట్టాల్లో ఉన్న లొసుగులను అడ్డం పెట్టుకొని ఈ చిన్ననీటి వనరులను ఇష్టానుసారంగా ఆక్రమించుకున్నారు. చివరకు కాల్వలను కూడా వదిలిపెట్టడం లేదు. ఈ కాలువల ఆక్రమణ వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తున్నదనేది కాదనలేని వాస్తవం. డ్రైనేజీ పైపుల సైజును పెంచకుండా ఇష్టానుసారంగా వందల సంఖ్యలో బహుళ అంతస్తుల నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. ఇటీవల కాలంలో హైరేంజ్ బిల్డింగ్స్ అంటూ ఏకంగా యాభై, అరవై అంతస్తులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. దీంతో మురికినీరు పైపుల్లో పట్టక రోడ్లపైకి వస్తున్నది. ఈ పరిస్థితుల్లో వర్షపు నీరు కలవడంతో రోడ్లు చెరువులను తలపిస్తూ పొంగిపొర్లుతున్నాయి. నాలాలపై ఉన్న ఆక్రమణలను తొలగించే కార్యక్రమం అప్పుడప్పుడు చేపట్టినా పూర్తి చేయలేకపోతున్నారు. న్యాయపరమైన ఇబ్బందులతో కొన్ని, రాజకీయ ఒత్తిడిలతో మరికొన్ని అలాగే కొనసాగుతున్నాయి. మురికి కాల్వలను ఆక్రమించుకొని కట్టిన భవనాలను కూలగొట్టేందుకు చాలాసార్లు ప్రయత్నాలు జరిగాయి. ఒకటి, రెండు నిర్మాణాలు కూలగొట్టగానే రాజకీయ జోక్యమో, మరే కారణాలేమో కానీ అర్థాంతరంగానే ఆగిపోతున్నాయి. దీంతో ఒకరిని చూసి ఒకరు పోటీపడి నాలాలను యధేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారు. దీంతో అటు వరద నీరు, ఇటు మురికి నీరు వెళ్లేదారిలేక రోడ్లపైకి పొంగిపొర్లుతున్నాయి. ఇక గల్లీల పరిస్థితి వేరే చెప్పక్కర్లేదు. అన్నీ ఇన్నీ ఆక్రమణలు కావు. ఈ మురికినీటి వ్యవస్థను ప్రక్షాళన చేయకుండా ఆక్రమణలను తొలగించకుండా ఉన్నంత కాలం సమస్య అంతకంతకు పెరుగుతుందే తప్ప తగ్గే అవకాశం లేదు. ఈ యేడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇది మొదటివర్షం. వర్షాకాలం అంతా ముందుంది. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనాలు వేస్తున్నారు. వర్షపు నీటితో వచ్చే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేం దుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

విద్య లేకపోయినప్పటికీ గర్వించేవాడు, దరిద్రుడైనప్పటికీ పెద్ద ఎత్తులు వేసేవాడు, పనులు చేయనప్పటికీ ధనాన్ని ఆశించే వాడు మూర్ఖుడు.



డబ్ల్యు ఎమర్సన్

అధికారం ఉంటేనే గొప్పవారు కారు, దాన్ని వినియోగించే తీరును బట్టి గొప్పవారు అవుతారు.



ఆస్కార్‌వైల్డ్

## ప్రజావాక్కు



### మహిళా సాధికారతకు కృషి చేయాలి

రాష్ట్రంలో కొద్ది రోజుల్లో కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందేలా పథకాలు రూపొందించి అమలుచేయాలి. డ్వాక్రా, స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహకాలు అందించాలి. చేతి వృత్తుల వారికి, కుటీరపరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి బ్యాంకులద్వారా రాయితో కూడిన రుణాలను అందించాలి. స్థానికసంస్థల్లో, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలి. దారిద్ర్యరేఖకు దిగువున ఉండే కుటుంబాలకు ఉచిత,విద్య,వైద్యసదుపాయాలు కల్పించాలి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు అందేలా కృషి చేయాలి.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

### ప్రత్యేక ప్రణాళిక అవసరం

కేంద్రప్రభుత్వం సికిల్ సైకిల్‌మిషన్ ప్రవేశపెట్టిన తరువాత కూడా భారత్‌లో రక్తహీనత శాతం మునుపటి ఆరోగ్య సర్వే కంటే ఇప్పటి ఆరోగ్య సర్వేలో పెరగడం విచారించాల్సిన విషయమే. అంత మాత్రమే కాదు. ప్రభుత్వ సమగ్ర పిల్లల అభివృద్ధి కార్యక్రమాన్ని, ఇరవై సూత్రాల పథకాన్ని 1975లో ప్రవేశపెట్టిన ఇంకా పిల్లలకు రక్తహీనత ముఖ్యంగా ఆడవాళ్లలో ఎక్కువగా ఉండడం చాలా బాధాకరం. ఇక గిరిజనుల బాధలు చెప్పనలవి కాదు. ఇంతకుముందు ఉన్న తెలంగాణ మొదటి ప్రభుత్వం గిరిగోరు ముద్దలు ప్రవేశపెట్టి అమలు అంతంత మాత్రంగా జరిపినారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని తెలంగాణలో ఉన్న గిరిజనుల కోసం ప్రత్యేక గిరిజన ప్రణాళికను తయారు చేయాలి.

-భారత అవినాష్, జనగామ

### వెనక్కు తగ్గని పుతిన్

అనుకున్నదే అయింది. రష్యా, ఉక్రెయిన్‌పై దాడులు తీవ్రతరం చేసింది. ఉక్రెయిన్‌లో మార్పు వచ్చేంత వరకు దాడులు చేస్తూనే ఉంటాం అని పుతిన్ ప్రకటించడం కలవర పెడుతోంది. ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాలు సహాయం చేస్తున్నామా సమగ్రతకు,మా సార్వభౌమాధికారానికి భంగంకలిగితే ఊరుకోం అనిఉక్రెయిన్,దాని మిత్ర దేశ్శాలకు గట్టి హెచ్చరిక చేసింది. అందు నిమిత్తమే ఉక్రెయిన్ సమీపంలో ఆయుధవిన్యాసాలు మొదలుపెట్టాడు. అదిచూసి అయినాఉక్రెయిన్‌వెనక్కు తగ్గుతుందనిరష్యా ఆశాభావం.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

### ప్రజాస్వామ్య పండుగ

పద్దెనిమిదవ సార్వత్రిక ఎన్నికలు మనదేశంలో జరుగుతున్న వేళ, అతిపెద్ద ప్రజాస్వామ్య,లౌకికవాద దేశంగా ప్రపంచం మనల్ని చూస్తున్న వేళ, గత పదిహేడు సార్వత్రిక ఎన్నికలు పరిశీలిస్తే 70శాతం ఓటింగ్ నమోదు కాకపోవడం కొంత మన నిర్లక్ష్యానికి, ఓటువిలువ గుర్తించకపోవడానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఓటంటే ఈ దేశ ఇంటి నిర్మాణానికి ఇటుకల వంటివి. కేవలం మన ఓటు ద్వారా మాత్రమే మనదేశంలో వివేకానంద, గాంధీజీ, అబ్దుల్‌కాలం వంటి మహానుభావుల ఆశయాలను నిజం చేయగలం. ఉన్నత విద్యావంతులుగా ఉంటూ ఉన్న ఉద్యోగాలు చేసే యువ ఓటర్లు అధికంగా ఉండే పట్టణాల్లో ఓటింగ్ శాతం చాలా తక్కువగా ఉండటం ఈ దేశ భవిష్యత్తుకు ప్రమాదం. ఓటర్ల తీరు మారాలి. ఈ దేశపు రూపు మారాలి.

-పి.అరుణ్‌కుమార్, నాగర్ కర్నూల్

### ఎన్నికల్లో ఓటరు నిర్ణయమే కీలకం

ఒకనాటి పొరపాటు కాకూడదు ఐదేళ్లగ్రహపాటు అంటూ ఎన్నికల ప్రచారసరళితో ఓటరుని తమవైపు ప్రసన్నం చేసుకోవాలని ఎన్నికల్లో నిలుచున్న రాజకీయనాయకులైన అభ్యర్థులను ఎన్నుకునే విధానంలో భారతదేశ ప్రజాస్వామ్య పాలనలో ఎన్నికలు ప్రత్యేకత,వాటి అవశ్యకతను ఒకకోణంలో పరిశీలిస్తే దేశ భవిత కోసం, సంక్షేమం కోసం ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే పాలించుకునే అత్యుత్తమ ప్రజాస్వామ్య విధానం అనుసరిస్తున్న భారతదేశం పాత్ర కీలకమైనది. 18 యేళ్ల వయస్సు దాటిన తర్వాత అన్నినేపథ్యాల ప్రజలకు సమాన ఓటుహక్కు కల్పించిన మనదేశంలో మంచి ఫలితాలను ఆశిద్దాం. ఓటు హక్కును వినియోగించుకుని సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకొని ఐదేళ్ల సుఖమైన జీవితానికి బాటలు వేసిన వాళ్లమవుతాం.

-డా. చిటికెన కిరణ్ కుమార్, రాజన్న సిరిసిల్ల

### ఓటు హక్కు వజ్రాయుధం

త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతీ ఓటరు ఓటు హక్కు ఓటు వేయాలి. ప్రజాస్వామ్యం ప్రజలకు కల్పించిన గొప్ప వరం ఓటు. ఎండవేడి వడగాలులు ఉన్నాయని కారణంతో ఓటు హక్కుకి దూరంగా ఉండే అవకాశం ఉంది. ఓటింగ్ శాతం తగ్గే అవకాశం ఉందని అంటున్నారు. ఓటు హక్కు విలువైనది. ఓటర్లు మీ అమూల్యమైన ఓటును మీకు నచ్చిన నాయకుడికి వేయండి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కాంగ్రెస్‌కు హామీలు కలిసి వచ్చేనా!

**అధికారం చేపట్టేందుకు, బిజెపిని లోక్‌సభ ఎన్నికల్లో నిలువరించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు పెట్టిన హామీలు ఓటర్లు ఆదరించి ఆ పార్టీకి బాసటగా నిలుస్తారా.. ఎటువైపు మొగ్గు చూపుతారు అన్న చర్చ రాజకీయ వేడిని పుట్టిస్తుంది. కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో వున్న బిజెపి ఓటమికి కాంగ్రెస్ ప్రకటించిన ఐదు న్యాయ'హామీ'లు విజయం తీరంవైపు నడిపిస్తాయా! హామీలు ఏ మేరకు ఫలితాలు ఇస్తాయన్న చర్చోపచర్చలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు న్యాయాలపట్ల ఒకింత ప్రజలనుంచి సానుకూలత వ్యక్తమౌతున్నప్పటికి భౌతికంగా ఓటు రూపేణ ఆ పార్టీ మల్చుకుంటుందా అన్నప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.**

గుర్రం రాం మోహన్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు ఉంచిన హామీలు వాగ్దానాలు కలిసి వచ్చేనా! అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. అధికారం చేపట్టేందుకు, బిజెపిని లోక్‌సభ ఎన్నికల్లో నిలువరించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు పెట్టిన హామీలు ఓటర్లు ఆదరించి ఆ పార్టీకి బాసటగా నిలుస్తారా.. ఎటువైపు మొగ్గు చూపుతారు అన్న చర్చ రాజకీయ వేడిని పుట్టిస్తుంది. కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో వున్న బిజెపి ఓటమికి కాంగ్రెస్ ప్రకటించిన ఐదు న్యాయ'హామీ'లు విజయం తీరంవైపు నడిపిస్తాయా! హామీలు ఏ మేరకు ఫలితాలు ఇస్తాయన్న చర్చోపచర్చలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు న్యాయాలపట్ల ఒకింత ప్రజలనుంచి సానుకూలత వ్యక్తమౌతున్నప్పటికి భౌతికంగా ఓటు రూపేణ ఆ పార్టీ మల్చుకుంటుందా అన్నప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇండియా కూటమిలో అనేక రాజకీయ పక్షాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ హామీలతోపాటు "యువ న్యాయం','నారీ న్యాయం' రైతు న్యాయం' 'శ్రామిక న్యాయం' 'సామాజిక న్యాయం' వంటి ఐదు గ్యారెంటీలను ప్రకటించింది. సి.పి.ఐ. సి.పి.ఐ.యం, ఆర్.జె.డి, సమాజ్ వాజ్ పార్టీ, డి.యం.కె. నేషనల్ కాన్ఫరెన్సు, పీపుల్స్ డెమాక్రటిక్ పార్టీ,శివసేన, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, జార్ఖండ్ ముక్తి మోర్చ, వంటి పార్టీలు కాంగ్రెస్ పార్టీతో జతకట్టి లోక్‌సభ ఎన్నికలు-2024 పోటీపడుతున్నాయి. ఇండియా కూటమిలోఉన్న పార్టీలు వేరు వేరుగా ఎన్నికల ప్రణాళికను ప్రకటించాయి. కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీతో పలు పార్టీలు పొత్తుపెట్టుకోగా,మరికొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో జతకట్టకుండా ఆయా పార్టీలు ఎన్నికల గోదాలోకి తలపడుతున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ 5 గ్యారంటీల ప్రభావం చూపి విజయాన్ని ఏ మేరకు అందిస్తాయన్న ప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి. ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ప్రకటించిన ఎన్నికల ప్రణాళికను ఓటర్లు ఆదరిస్తారా! కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు గ్యారంటీలతోపాటు ఇతర హామీల వైపు మొగ్గు చూపుతారా అన్న అంశాలు గట్టిగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ఒక్కసారి పరిశీలిద్దాం. సమన్యాయం, గ్యారంటిలో జనగణనతోపాటు ఆర్థిక, సామాజిక అంశాలతో కూడిన కులగణన, రిజర్వేషన్ హక్కుల రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్.సి. ఎస్‌టి. ఓ.బి.సిలకు..రిజర్వేషన్ 50శాతం మించ కూడదనే పరిమిత తొలగింపు, ఎస్.సి,ఎస్‌టిలకు ఏ ఉపప్రణాళిక, ఎస్.సి,ఎస్‌టి వర్గాల జనాభా ప్రాతిప్రదికన వార్షిక బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు, జల్ జంగల్ జమీన్‌కై చట్టపరమైన హక్కులు అమలు, గిరిజన, ఆదివాసి సమస్యలను సత్వర పరిష్కారం చేస్తామని హామి ఇచ్చింది. రైతు సమన్యాయంలో స్వామినాథన్ కమిటీ సిఫారస్‌లను అనుసరించి పంటలకు మద్దతు ధర చట్టబద్ధత, రుణమాఫీ కమిషన్ ఏర్పాటుచేసి రుణమాఫి కోసం కృషి, పంట నష్టం జరిగిన రైతులకు పంట బీమాపథకం ద్వారా 30 రోజుల్లో పరిహారం, రైతుల లాభసాటి స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తులు, ఎగుమతులు, దిగుమతులు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ భరోసా ఇచ్చింది. కార్మిక న్యాయం, ఆరోగ్య హక్కు



చట్టం ద్వారా ప్రతి కార్మికునికి ఉచిత వైద్య పరీక్షలు మందులు, ఆపరేషన్‌తో కూడిన ఆరోగ్య రక్షణ, కనీస వేతనం రోజుకు 400 చొప్పున జాతీయ ఉపాధి పథకం అమలు, పట్టణ ప్రాంతాల కార్మికులకు ఉపాధి చట్టం హామీ, అసంఘటిత కార్మికులకు జీవిత భద్రత ప్రమాద భీమా వర్తింపు, కీలక ప్రభుత్వ రంగసంస్థల్లో కాంట్రాక్టు విధానం రద్దుచేస్తామని స్పష్టమైన హామీను ఓటర్ల ముందు ఉంచింది. యువ న్యాయం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 30 లక్షల ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్, విద్యావంతులైన యువకులకునెలకు 8500 చొప్పున సంవత్సరానికి లక్షరూపాయలు ఉపకార వేతనం, అన్ని ప్రవేశపరీక్షల లీకేజీలను అరికట్టేందుకు కొత్త చట్టం, కార్మికులకు సామాజిక భద్రతతో కూడిన అనువైన పరిస్థితులు ఏర్పాటు, యువ కిరణాల పేరిట 5వేల కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని మరో హామీని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. మహిళ న్యాయం పేరిట పేద మహిళలకు సంవత్సరానికి లక్షరూపాయలు, కేంద్ర ప్రభుత్వాల ఉద్యోగాలతో 50శాతం రిజర్వేషన్‌లు, అంగన్‌వాడి, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపు, ప్రతి గ్రామంలో మహిళల రక్షణ కోసం మహిళ అధికారిని నియమిస్తాం, ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు గృహ వసతి కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మరో గ్యారంటీని ఓటర్ల ముందు ఉంచింది. కాగా తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. ఐ.టి. ఐ.ఆర్. ప్రాజెక్టు పునర్ ప్రారంభం, విభజన చట్టంలో పెర్కొన్న విధంగా ఖాజీ పేటలో కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, హైదరాబాద్ ఐ.ఐ.యం పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా, దక్షిణ భారతదేశంలో నీతి అయోగ్ కార్యాలయం హైదరాబాద్‌లో ఏర్పాటు, నూతన ఎయిర్‌పోర్టులు, మణుగూరు రామగుండం నూతన రైల్వే నిర్మాణం,నాలుగు సైనిక పాఠశాలలు ఏర్పాటు, నవోదయ విద్యాలయ సంస్థల సంఖ్య పెంపు, జాతీయ క్రీడల విశ్వవిద్యాలయం ఏర్పాటు, భారత వ్యవసాయ పరిశోధన సంస్థ ఏర్పాటు, నేషనల్ ఎవియేషన్ యూనివర్శిటి ఏర్పాటు,73, 74 రాజ్యంగ సవరణ కింద కేంద్ర ప్రభుత్వ నిధులు నేరుగా పంచాయితీలకు బదిలీ చేయటం, ప్రతి ఇంటికి సౌరశక్తి సరఫరా, హైదరాబాద్‌లో సుప్రీం కోర్టు బెంచ్ ఏర్పాటు, హైదరాబాద్ బెంగుళూరు కారిడార్, హైదరాబాద్ నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్, సింగరేణి కారిడార్ ఏర్పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో సాంస్కృతిక వినోద కేంద్రం ఏర్పాటు, మేడారం సమ్మక్క సారలక్క జాతరలకు జాతీయ హోదా కల్పిస్తామని ప్రత్యేక హామీలను కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రాంతానికి కురిపించింది. అటు జాతీయ స్థాయిలో గ్యారెంటీలను, ఇటు రాష్ట్రానికి ఇచ్చిన హామీల విషయంలో ఓటర్లు, సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతారా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. 5 గ్యారంటీలతోపాటు ఇతర హామీలను కాంగ్రెస్ ఓటర్లకు వివరిస్తూ, ఆకట్టుకునే ప్రయత్నంలో నిమగ్నమయింది. కాంగ్రెస్ పార్టీ హామీలు ఎంతవరకు ఫలితాలను ఇస్తాయన్న విషయం జూన్ 4న తేలనున్నది. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మాత్రం, తాము ఓటర్ల ముందు ఉంచిన హామీల పట్ల సానుకూలత వ్యక్తం చేస్తున్నారన్న విశ్వాసంతో ఉంది. ●

# నిధుల కేటాయింపులు సరే.. ఖర్చు ఎక్కడ?

మన్నారం నాగరాజు

సమాజం ఎప్పటికప్పుడు మారుతుంది. ప్రజల్లో కూడా దానికి అనుగుణంగా మార్పులువస్తున్నాయి. ఇక రాజకీయ నాయకుల భవిష్యత్తు రాజకీయ పార్టీల భవిష్యత్తు ప్రజలు ఓటు ద్వారానే మారుస్తారని రాజకీయ నాయకులకు గుర్తెరగాలి. ఆధునిక టెక్నాలజీ అన్ని రంగాలకూ విస్తరిస్తోంది. ఈ పరిణామ క్రమంలో కులవృత్తులు, చేతివృత్తులు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్నాయి. ఇంతవరకు ఈ వృత్తులపైనే ఆధారపడిన కులాలు, వర్గాలకు యాంత్రీకరణ, కార్పొరేటీకరణ దక్కాలి. కానీ ప్రస్తుతం వ్యవస్థలో అలా జరగడం లేదు. స్టీల్, ఐరన్, పరిశ్రమలతో కమ్మరి, కుమ్మరి,వడ్రంగి కులాలు తమ వృత్తులను కోల్పోయాయి. ప్లాస్టిక్ పరిశ్రమ కారణంగా అనేక వృత్తులు మరుగనపడ్డాయి.ఉమ్మడి రాష్ట్రంలో 1974లో బిసి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి 2014 వరకు దీని ద్వారా లక్షలాది మందికి సబ్సిడీ రుణాలుఅందాయి. బిసి కార్పొరేషన్, ఫెడరేషన్ల ద్వారా ఇచ్చిన మార్జిన్, మనీ రుణాలను మాఫీ చేయాలని బిసి సంఘాలు అప్పటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా 2007లో 18 లక్షల మంది బిసి లబ్ధిదారులకు చెందిన దాదాపు రూ.800 కోట్ల రుణాలను మాఫీచేశారు. మార్జిన్ మనీ రుణాల స్కీము ఎత్తేయాలని, మొత్తం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరగా 20శాతం సబ్సిడీ రుణాల పథకాన్ని ప్రారంభించారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత సబ్సిడీ రుణాల పథకానికి మాజీ సిఎం కెసిఆర్ కొత్త రూపు ఇచ్చారు. లక్ష రూపాయల రుణం వరకు 80 శాతం, రెండు లక్షల వరకు 70శాతం, మూడు లక్షలవరకు 60 శాతం, ఆపై రుణాలకు 50 శాతం సబ్సిడీ ఇచ్చేలా స్కీములను డిజైన్ చేశారు. స్కీముల డిజైన్ బావుంది కానీ రుణాలు మాత్రం ఇవ్వడం లేదు. ఈ ఏడేళ్లల్లో 2015-16లో 3.36 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 50వేల మందికి, 2018లో 5.77 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 40వేల మందికి రుణాలు మంజూరు చేశారు. రాష్ట్రంలో 60 లక్షల బిసి కుటుంబాలు ఉంటే ఏడేళ్లలో 90వేల మందికే సబ్సిడీ రుణాలు ఇచ్చారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2015లో అత్యంత వెనుకబడిన తరగతుల కోసం ఎంబిసి కార్పొరేషన్ ఏర్పాటైంది. అయితే బిసి కార్పొరేషన్, ఎంబిసి కార్పొరేషన్లకు కొన్ని ఫెడరేషన్లకు మాత్రమే బడ్జెట్ కేటాయిస్తున్నారు. సబ్సిడీ రుణాలు మాత్రం ఇవ్వడం లేదు.సబ్సిడీ రుణాలు ఇస్తామని పదేళ్లలో రెండుసార్లు నోటిఫికేషన్లు ఇచ్చిబిసికులాల అభ్యర్థుల నుంచి అప్లికేషన్లు తీసుకున్నారు. 2014-15లో నోటి ఫికేషన్ జారీచేసినప్పుడు బిసి కార్పొరేషన్ ద్వారా1,62,000 దరఖాస్తులు, బిసి కులఫెడరేషన్ల ద్వారా 1,33,000 దర ఖాస్తులు వచ్చాయి.కానీ సబ్సిడీరుణాలు మంజూరు చేయలేదు. 2017లో మళ్లీ దరఖాస్తులను ఆహ్వానించగా అప్పట్లో 5,77,000 పైగా దరఖాస్తులు వచ్చాయి. 2018లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు 40వేల మందికి రూ.50వేల చొప్పున సబ్సిడీ రుణాలిచ్చి చేతులుదులుపుకున్నారు. మిగతా 5,37,000 మంది రుణాలు ఎప్పుడు వస్తాయని కాళ్లుఅరిగేలా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా జవాబు చెప్పే దిక్కులేదు. ఒక్కో బిసి కుల ఫెడరేషన్‌కు రూ.200 కోట్లు కేటాయిస్తామని గత సిఎం కెసిఆర్ హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్‌లో చూస్తే పదిపైసలు కూడా కేటాయించలేదు. ఫెడరేషన్లలో పనిచేసేవారి జీతభత్యాలకు కూడా నిధులు కేటాయించ లేదు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతి దరఖాస్తు దారునికి సబ్సిడీ రుణాలు ఇస్తామని ప్రకటించారు. వాస్తవానికి రాష్ట్రంలో 60లక్షల బిసి కుటుంబాలున్నాయి. అయితే గత ప్రభుత్వంలో సరైన ప్రచారం లేకపోవడంతో సబ్సిడీ రుణాలకు 5,77,000 దరఖాస్తులే వచ్చాయి. తొమ్మిదేళ్లలో సంక్షేమానికి చేసినఖర్చు అంతంత మాత్రంగానే ఉంది. ప్రకటనలో ఊదరగొట్టడంలో ఉన్న గొప్ప అమలులో లేదన్నది ప్రభుత్వ లెక్కలే స్పష్టం చేస్తున్నాయి. బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమానికి బడ్జెట్లో కేటాయించిన నిధులు, వాస్తవంగా ఖర్చు చేసిన మొత్తం వివరాలు పరిశీలిస్తే అసలు సంగతి అర్థమైతుంది. సంక్షేమంపై చేసిన ఖర్చు వివరాలతో గతంలో ఒక రిపోర్టు తయారుచేశారు. దీంట్లో మొన్నటి వరకు ఒక్కో వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్లో ఎన్ని ఫండ్స్ ఖర్చు చేశారో పొందుపరిచారు. దీని ప్రకారం రాష్ట్రంలో వెల్ఫేర్ను పట్టించుకోలేదనేది తెలుస్తున్నది. నాలుగు వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్లలో ఒక్కదాంట్లో కూడా ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.5వేలకోట్లు దాటిఖర్చు పెట్టలేదు.గత యేడాది మాత్రమే అదీ దళితబంధు కొంతమేర అమలు చేసినందుకు ఎస్సీ వెల్ఫేర్ ఖర్చు పెరిగింది. 2014-15 నుంచి 2022-23 వరకు రాష్ట్ర ప్రభుత్వం బిసి, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వెల్ఫేర్కు మొత్తం రూ.1.35లక్షల కోట్ల మేర బడ్జెట్ కేటాయింపులు గత ప్రభుత్వం చేసింది. అయితే ఇందులో రిలీజ్ చేసిన నిధులు సగం మాత్రమే. రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్నబిసిలకు ప్రభుత్వం ప్రతియేటా బడ్జెట్‌లో చేస్తున్న కేటాయింపులు నాలుగు శాతం మించడం లేదు. కేటాయించిన మొత్తంలో ఖర్చు చేస్తున్నది రెండు నుంచి మూడు శాతమే ఉంది. రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు బిసి సంక్షేమానికి మొత్తం రూ. 37,862 కోట్లు కేటాయించారు. ఈ మొత్తం ఖర్చు చేసింది రూ. 24,487 కోట్లు మాత్రమే. అనేక సంక్షేమ పథకాలు అమలుకు నోచుకోలేదు. సబ్సిడీ స్కీములు అటకెక్కాయి. కళ్యాణలక్ష్మి, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు తూతూ మంత్రంగా నిధులు విడుదల చేశారు. స్కాలర్షిప్‌ల కోసం రెండేళ్లు ఆగాల్సిన పరిస్థితిఉంది. రాష్ట్రంలో దళితులకుమూడెకరాల భూమి,సబ్సిడీ లోన్లు, ఇట్లా సర్కారు ఇచ్చిన హామీలన్నీ పత్తా లేకుండాపోయాయి. దళితబంధు అని ఆర్భాటంగా ప్రకటించినప్పటికీ పైలెట్ ప్రాజెక్టు మినహా స్కీమ్ ముందుకు పడలేదు. స్కీములు ప్రకటించడం, బడ్జెట్లో నిధులు కేటాయించడం తప్ప ఫండ్స్ రిలీజ్ చేసి వాటిని అమలు చేయడం లేదని దళితులు మండిపడుతున్నారు. ఎస్సీ డెవలప్‌మెంట్ కింద రూ.55,655 కోట్లు కేటాయించగా, రూ.29,188 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఎస్టీ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న ఖర్చు నామమాత్రంగా ఉంది. ●

# రైతును నిర్లక్ష్యం చేస్తే పార్టీలకే ముప్పు!



డాక్టర్ సంగని మల్లేశ్వర్

రెండువేల ఇరవై నాలుగు సార్వత్రిక ఎన్నికల సమరం ఉన్నట్టుండి మరింత ఆసక్తిగా మారింది. దేశంలో రైతులు నిశ్చితంగా ఉండేలా, ఎన్నికల్లో రైతుల సంక్షేమాన్ని సమకూర్చగలమా? గెలిచిన తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పాలకులు ప్రప్రథమంగా ఎదుర్కోవాల్సిన సవాల్ ఇది. స్వాతంత్ర్యానంతరం వ్యవసాయక పెట్టుబడులు ఇతోధికంగా పెరిగినాయి. దానితో రైతుల జీవన స్థితిగతులు దిగజారాయి. ఎన్నికల వేళా అన్ని పార్టీలు రైతు కేంద్రంగా దిగజారుతున్నాయి. అత్యాశలతో అందలం ఎక్కాలను కున్న రైతన్న సమస్యలకు పరిష్కారం దొరకక ఆత్మహత్యలే గత్యంతరం అవుతున్నాయి. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు దోచిపెట్టే విధంగా రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి, రైతన్నల నడ్డి విరిచింది. ఎన్నికల వేళ తాజా బడ్జెట్‌లో రైతులు కంటున్న కలలను నెరవేరుస్తుందని అంతా ఎదురుచూసినా వారికి దింపుడు కళ్లం ఆశలే మిగిలాయి. ఏ మాత్రం రాజకీయ సంకల్పం లేకపోతే ఇలాగే ఉంటుంది. భారతరత్న ఎం.ఎస్ స్వామినాథన్ సిఫారస్ చేసిన ప్రకారం రైతుల కుటుంబ సేవల తోపాటు సేద్యపు వ్యయం ఖర్చులకు ప్రతి వంద రూపాయలకు 50 శాతం కలిపి కనీస మద్దతు ధర ప్రకటించి, చట్టబద్ధత కల్పించాలని, శషభిషలు లేకుండా కమిషన్ చేసిన సిఫారసులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తొక్కిపెట్టింది. బ్యాంకుల ద్వారా కార్పొరేట్ సంస్థలకు వేల కోట్లు మాఫీ చేసిన ప్రభుత్వం రైతుల విషయంలో మాత్రం బడ్జెట్‌లో అలాంటి ఔదార్యం చూపడం లేదనే విమర్శ ఉంది. తెలంగాణ విభజనను తప్పుబట్టి, తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని పదే, పదే ఘంటాపథంగా చెప్పిన మోడీని నమ్మి తెలంగాణలో బిజెపిని గెలిపిస్తే రైతుల మోటార్లకు మీటర్లు పెట్టడం ఖాయం. దేశీయంగా సాగు రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు సరైన ఆదాయాలు లభించేలా చూడడం ప్రభుత్వాల కనీస బాధ్యత.అయితే వ్యవసాయ రంగంలో పాలకుల అనాలోచిత నిర్ణయాలు, తాత్కాలిక విధానాల వల్ల సాగుదారులకు తీవ్ర నష్టాలు తప్పడం లేదు. మోడీ ప్రభుత్వ పాలనలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామనే నినాదం దేవుడెరుగు కానీ, తెచ్చిన మాయదారి నల్ల చట్టాలతో తలప్రాణం తోకకొచ్చింది. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఎముకలు కొరికే చలిలో, వానకు తడిచి,



ఎండకు ఎండి యేడాదిపాటు చేసిన పోరాటంలో 700 మందికిపైగా ప్రభుత్వం జరిపిన దాడిలో అసువులుబాశారు. రైతుల దయనీయ స్థితిని ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. రైతులకు ఏదో మేలు చేయాలన్న ఉద్దేశ్యం కూడా ఎక్కడా కన్పించలేదు. మనదేశంలో ఏదైనా చట్టాన్ని రూపొందించేటప్పుడు పూర్తిగా పేటెంట్ విధానానికి వెళ్లకుండా రైతుల ప్రయోజనాలను కూడా దృష్టిలో పెట్టుకొని చట్టాలు చేయాల్సిన అవసరం ఉంది. ఉత్తరభారతంలో వీస్తున్న ఎదురుగాలిని భర్తీ చేసుకునేందుకు తన మాటల గారడితో, ఎప్పటికప్పుడు అలవికాని హామీలు ప్రకటిస్తూ ఓట్ల కోసం ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగిస్తున్నారు. ఇంకా రైతులపై పైశాచికంగా దాడిచేసినా ఓట్లు తమకే దక్కుతాయన్న ధోరణిలో కేంద్ర ప్రభుత్వం ఉంది. రైతాంగాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ చట్టాలు దేశంపై దండెత్తుతుంటే వచ్చే కాలంలోనైనా రైతు సంక్షేమం తప్పనిసరిగా పట్టించుకోవాల్సిన ఎజెండాగా రాజకీయ యవనికపై నిలుస్తుందేమో చూడాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నేర్చుకోవాల్సిన పాఠం చాలా స్పష్టంగా కన్పిస్తోంది. దేశవ్యాప్తంగా వ్యవసాయ సంక్షోభంలో చిక్కుకున్న రైతులు తమ సమస్యలను ఏదో మేరకు గుర్తించి, పరిష్కరించిన చోట ప్రభుత్వాలను అందల మెక్కిస్తున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలలో రైతు భరోసాలో నియమ నిబంధనలు ఖరారు కానందున పాత పద్ధతిలోనే పెట్టుబడి సాయం అందించింది. రైతురుణ మాఫీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఆగస్టు 15లోపు త్వరితగతిన మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 'పంచ్ న్యాయ్'లో రైతులకు పెద్దపీట వేసింది. అధికారం కోల్పోయిన బిఆర్‌ఎస్ మాత్రం నాలుగు నెలలుగా రైతులకు జరిగిన మేలేమిటి? తెలంగాణ ప్రజలు ఆకాంక్షలు మాకు తెలిసినట్టు మరెవరికి తెలియదు. పార్లమెంట్ ఎన్నికల్లో మాకే ఓటెయ్యండని కెసిఆర్ కాలుకు బలపం కట్టుకొని తిరుగుతున్నారు. దశాబ్దాలపాటు అధికారంలోఉండి కుటుంబ సభ్యుల పెత్తనంతో చీదరించుకున్న ప్రజలతో మాకు అవకాశం ఇస్తే అద్భుతాలు జరుగుతాయని ప్రచారం చేయడం, విశృంఖల రాజకీయాలకు పూనుకున్నదనే అభిప్రాయం నెలకొంది. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో జాప్యం కాకుండా ఉండాలంటే కత్తి ఒకరికి ఇచ్చి, యుద్ధం మరొకరిని చేయమంటే ఎట్లా? అంటూ ప్రజాస్వామ్య వాదులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే రేవంత్ ప్రభుత్వం 64 లక్షల రైతులకు రైతు భరోసా సాయం అందకుండా కుట్రలు తెరలేపారు. శాసనసభ ఎన్నికల్లో రైతు సాయం అందని కారణంగా కాంగ్రెస్‌కు కలిసి వచ్చిందనే ప్రచారం ఉంది. అప్పుడు రైతుబంధు ప్రారంభంలోనే అడ్డుకుంటే, రైతు భరోసాను మధ్యంతరం ఆపడాన్ని ఏమిటని రైతాంగం ప్రశ్నిస్తున్నది. రాజకీయాల కోసం రైతును నిర్లక్ష్యం చేసిన రాజకీయ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో పతనం తప్పదు. ●

# జగనన్న ముఖ్యమంత్రి కాకుంటే సంక్షేమ పథకాలు మర్చిపోవడమే

- వైసీపీ అభ్యర్థులు అనిల్‌కుమార్ యాదవ్, రామకృష్ణారెడ్డి

**మాచర్ల, మే 8 ప్రభాతవార్త**



కులం, మతం, డబ్బు వంటివి ప్రభావితం చేసి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాకపోతే పేద, మధ్య తరగతి ప్రజలు ఇక సంక్షేమ పథకాలను మర్చిపోవడమేనని వైసీపీ నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, మాచర్ల అసెంబ్లీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి, ద్వారకాపురి, లచ్చుంబావి, అచ్చమ్మకుంట, సుబ్బారెడ్డిపాలెం, బెల్లంకొండవారిపాలెం, నాగులవరం, తాళ్లపల్లి, భైరవునిపాడు గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరుగా డబ్బు పంపి ఆయా కుటుంబాల ఆర్థికాభివృద్ధి చేస్తుంటేనే గెలవకపోతే ఇక ఏ రాజకీయ పార్టీ కూడా చంద్రబాబులా మభ్యపెట్టే మాటలకు.. నాలుగైదు రోడ్లు.. ఆరేడు బిల్డింగ్‌ల నిర్మాణానికి పరిమితం అవుతాయన్నారు. దీని వల్ల ప్రజలకే



నష్టమన్నారు. మొదట చంద్రబాబు చేసే పని ఇంగ్లీష్ మీడియం చంక నాకించడం.. తద్వారా చైనా స్కూల్స్‌ను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. దీంతో లోయర్, మిడిల్, పూర్ క్లాస్ ప్రజలు యేటా లక్షల రూపాయలు అప్పు చేసి కావాల్సిన చదవులు కొనుక్కోవాల్సి వస్తుందన్నారు. అమ్మ ఒడి, రైతు భరోసా, కాపు నేస్తం ఇలాంటి పథకాల పేర్లు మార్చి స్కీములు కొనసాగిస్తా అని చెప్తున్న బాబు భవిష్యత్తులో లబ్ధిదారులను ఫిల్టర్ చేసే ప్రమాదం లేకపోలేదు. గతంలో రేషన్ కార్డుల కుదింపు అందుకు ఉదాహరణ అన్నారు. లక్షల నగదు, లక్షల విలువైన ఇంటి స్థలాలు ఇచ్చిన జగనే తిరిగి గెలవక పోవడం క్షుద్ర రాజకీయ పార్టీలకు స్కీంలు ఎత్తివేసే అవకాశం దక్కుతుందన్నారు. గ్రామాలకు చేరుకున్న అభ్యర్థులకు వైసీపీ నేతలు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పూలవర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ నాటుబాంబుల కలకలం

**దుర్గి, మే 8 ప్రభాతవార్త**



మండలంలోని జంగమహేశ్వరపాడులో ఎన్నికల వేళ నాటుబాంబుల కలకలం రేగింది. విశ్వసనీయ సమాచారం మేరకు గురజాల డీఎస్పీ పల్లపురాజు, కారంపూడి సీఐ చిన మల్లయ్యలు బుధవారం గ్రామానికి చేరుకొని గుమ్మా నాగరాజు ఇంటిపై ఆకస్మిక దాడి చేశారు. నిర్మాణంలో ఉన్న ఆ ఇంటి నుంచి 17 బాంబులు, మూడు వేట కొడవళ్లు, మూడు బరిసెలు, ఒక గొడ్డలి, కొన్ని ఇనుపరాడ్లను స్వాధీనం చేసుకున్నారు. కొన్ని దశాబ్ధాలుగా గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరగడం అందరికీ తెలిసిన విషయమే. గొడవలకు బయపడి ఒక వర్గానికి చెందిన 78 కుటుంబాలు గ్రామాన్ని వదిలివెళ్లాయి. ఈ విషయం ఎన్నికల కమిషన్ దృష్టికి వెళ్లగా జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ వారిని తిరిగి గ్రామాల్లోకి తీసుకురావాలని ఆదేశించడంతో పోలీసు శాఖ ఆ కుటుంబాల్లో 29 మందిని గ్రామంలోకి తీసుకొచ్చారు. గ్రామంలో ఎటువంటి అలజడులు చెలరేగకుండా పోలీసులు పటిష్టమైన పికటింగ్‌ను ఎస్ఐ కోటయ్య పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. ఎన్నిసార్లు కౌన్సిలింగ్ ఇచ్చినా గ్రామస్తుల్లో మార్పు రావడం లేదు. ఈ పరిస్థితుల్లో బాంబాబు కలకలం గ్రామస్తులను భయాందోళనలకు గురి చేస్తోంది. ఎప్పుడు ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. డీఎస్పీ పల్లపురాజు గ్రామస్తులను హెచ్చరిస్తూ ఎటువంటి దుందుడుకు చర్యలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. గ్రామంలో ఎటువంటి అలజడులు జరగకుండా పికెటింగ్ కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

## ఓడిపోతున్నారని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి కూడా అర్థమైంది

- మాజీమంత్రి, కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి
- టిడిపిలో చేరిన యడ్లపాడు, పట్టణానికి చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు

**చిలకలూరిపేట,మే8,ప్రభాతవార్త**



రాష్ట్రంలో అధికార వైకాపా ఘోరపరాజయం ఎదుర్కొనున్నదని, ఓడిపోతున్నారనే విషయం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి కూడా స్పష్టంగా అర్థమైందని మాజీమంత్రి, నియోజకవర్గ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం యడ్లపాడు మండలం ఉన్నవ పంచాయితీ మర్రిపాలెం ఎస్సీకాలనీకి చెందిన 20 కుటుంబాలు వైసిపిని వీడి ప్రత్తిపాటి సమక్షంలో పట్టణంలోని ప్రత్తిపాటి నివాసంలో టిడిపిలో చేరారు. వీరంతామల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో దివ్వె కోటేశ్వరరావు, యడ్లపాడు జడ్పిటిసి సభ్యుడు ముక్తా వాసు, ఎంపిటిసి మాజీ సభ్యుడు శ్రీను సహకారంతో టిడిపిలో చేరారు.



పట్టణంలోని 9వ వార్డు నెహ్రూనగర్‌నుండి వైసిపికి చెందిన 7 కుటుంబాలు టిడిపిలో చేరారు. వీరందరికి ప్రత్తిపాటి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఓటమి నైరాశ్యంతో సానుభూతి కోసం మళ్లీ డ్రామాలు మొదలుపెట్టినట్లు కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. తన చిన్నాన్నను హత్యకేసులో, అయిన వారందరిని తన్ని తరిమేసి తర్వాత తాను అనాధనయ్యానని ఏడ్చే కంత్రిరకం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని దుయ్యబట్టారు. ఐదేళ్ల తరువాత మళ్లీ ఢిల్లీమీద యుద్ధం చేస్తానంటున్న ముఖ్యమంత్రి ఇంతకాలం నిద్రపోయారా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. 2019 ఎన్నికలకు ముందు ఆయన ఎన్ని అబద్దాలు చెప్పాడో, ఎన్నివిధాలుగా బీరాలు పోయి తెలుగుదేశం మీద బురదజల్లి అధికారంలోకి వచ్చి ఏంచేశారో రాష్ట్రం మొత్తం చూసిందన్నారు. అందుకే ఈ ఉత్తరకుమార పలుకులు కట్టిపెట్టాలని ప్రత్తిపాటి హితవు పలికారు. వైకాపా, జగన్‌ను ఎవరో ఎక్కడినుంచో రావాల్సిన పనిలేదని, అందుకు రగిలిపోతున్న అన్నివర్గాల ప్రజలే చాలన్నారు. కావాలని పేదల పథకాలన్నాంటికి నిధులు తొక్కిపెట్టి తనకు కావాలసిన వారికి దోచిపెట్టింది కాక ఇప్పుడు విపక్షాలపై కోడ్ వస్తుందని తెలిసి లబ్ధిదారులకు నిధులు ఎందుకు వేయలేదని ప్రత్తిపాటి ప్రశ్నించారు. తన దివాళాకోరు తనాన్ని విపక్షాలపై నెట్టాలన్న కుట్రలు ఎందుకని ఆయన నిలదీశారు. ఇదే వైకాపా 2019 ఎన్నికలకు ముందు తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఎన్నివిధాలుగా ఇబ్బంది పెట్టిందో కూడా గుర్తు చేసుకోవాలన్నారు. ఏది ఏమైనా రాబోయేది కూటమి ప్రభుత్వమే అన్న ప్రత్తిపాటి పెంచిన ఫించన్లు సహా సంక్షేమపథకాలతో అన్నివర్గాల వారికి త్వరలోనే మంచిరోజులు రాబోతున్నాయన్నారు. ప్రతినెలా ఠంచన్‌గా ఇంటికే రూ 4వేలు ఫించన్ కావాలంటే ఈనెల 13వతేదిన జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో తనను, యంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలను గెలిపించాలని ప్రత్తిపాటి అభ్యర్థించారు.

# గుంటూరు వార్త



## మాచర్లలో పిన్నెల్లి రమ నిరసన ర్యాలీ

**మాచర్ల, మే 8 ప్రభాతవార్త**



పిన్నెల్లి రమ టీడీపీ కార్యకర్తల దాడిలో గాయపడిందని తెలుసుకున్న మాచర్ల వైసీపీ నేతలు, కార్యకర్తలు సుమారు 1000 మంది శ్రీశైలం రహదారిలోని ఆంజనేయస్వామి గుడి వద్దకు చేరుకున్నారు. శిరిగిరిపాడు నుంచి వచ్చిన రమ, ఇతర మహిళలు అక్కడ వాహనాన్ని దిగి తనపై జరిగిన దాడికి నిరసనగా పట్టణంలోకి నడిచి వచ్చారు. ఆమెతోపాటు భారీగా కార్యకర్తలు కూడా చేరుకోవడంతో మాచర్ల పట్టణ సీఐ శరత్‌బాబు తన సిబ్బందితో కలిసి ఎటువంటి అసాధరణ చర్యలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పార్కు సెంటర్లో వైసీపీ కేడర్ రోడ్డుపై బైటాయించి టీడీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఎన్నికల ప్రచారంలో ఘర్షణ

- రాళ్ల దాడిలో ఎమ్మెల్యే సతీమణి రమకు గాయాలు
- పలు వాహనాలు ధ్వంసం









**వెల్దుర్తి, మే 8 ప్రభాతవార్త**

మాచర్ల నియోజకవర్గం సమస్యాత్మకమైనదని మరోసారి నిరూపితమైంది. వైసీపీ పార్టీకి ఆ పార్టీ తరపున మహిళలు ప్రచారం చేస్తుంటే కొందరు దుండగులు రాళ్ల దాడికి పాల్పడి గాయపరిచారు. ఈ దాడిలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమ గాయాలపాలైంది. ఆమెతోపాటు రెంటచింతల మాజీ ఎంపీపీ చౌడేశ్వరి, మాచర్ల పట్టణానికి చెందిన మహిళా నాయకురాలు అనంతరావమ్మల తలలకు కూడా గాయాలయ్యాయి. ఇదే దాడిలో టీడీపీ కార్యకర్త అందుగుల లచ్చయ్యకు గాయాలయ్యాయి. బుధవారం జరిగిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి...

పిన్నెల్లి రమ తన భర్త తరపున ప్రచారం నిర్వహించేందుకు వెల్దుర్తి మండలం శిరిగిరిపాడుకు 40 మంది మహిళలతో కలిసి వెళ్లారు. అదే సమయంలో శిరిగిరిపాడులో వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు వేయించే ప్రక్రియ జరుగుతుంది. వైసీపీకి చెందిన వికలాంగ ఓటరు ఇంటికి టీడీపీ ఏజెంట్లు వెళ్లడం చూసి ఆఊర్లోని వైసీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఇరుపక్షాలు సవాళ్లు విసురుకునే క్రమం కాస్త రాళ్లదాడికి దారితీసింది. ఈఘర్షణ వ్యవహారం ఏమీ తెలియని మహిళలు తమ మానాన తాము ప్రచారం చేసుకుంటూనే ఉన్నారు. ఘర్షణ తీవ్రరూపం దాల్చిన విషయాన్ని పసిగట్టి అప్పటికప్పుడు ప్రచారాన్ని కట్టిపెట్టి రమ తన బృందంతో కలిసి వాహనాలు ఎక్కేశారు. దీన్ని గుర్తించిన కొందరు రాళ్లతో ఆ వాహనాలను ధ్వంసం చేయడం ప్రారంభించారు. వాహనం అద్దాలు పగిలి రమతోపాటు ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. ఈ ఘర్షణను అదుపులోకి తెచ్చేందుకు అక్కడకు చేరుకున్న వెల్దుర్తి ఎస్ఐ శ్రీహరి తలకు కూడా బలమైన గాయమైంది. ఎస్ఐ, ముగ్గురు మహిళలు అక్కడి ఆర్ఎంపీ డాక్టర్ వద్ద చికిత్స తీసుకున్నారు.

### తలకు గాయాలతోనే ప్రచారం

చికిత్స అనంతరం రమ పట్టుదలతో తన ప్రచారాన్ని కొనసాగించడం విశేషం. ఆమెకు దెబ్బలు తగిలిన విషయం తెలిసి గ్రామంలోని కార్యకర్తలంతా అక్కడకు చేరుకొని ఆవిడ వెంటే ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి వీధి తిరిగి టీడీపీ అధికారంలోకి వస్తే ఇటువంటి అరాచకాలే జరుగుతాయని తమకు తగిలిన దెబ్బలను చూపిస్తూ ప్రచారం నిర్వహించారు. గురజాల డీఎస్పీ పల్లపురాజు, మాచర్ల రూరల్ సీఐ సురేష్ తమ బలగాలతో శిరిగిరిపాడులో బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా ఈ ఘర్షణకు సంబంధించి రాత్రి 9 గంటల వరకు ఎటువంటి కేసు నమోదు కాలేదని సమాచారం.

### మహిళలపై దాడులా బ్రహ్మారెడ్డి: పిన్నెల్లి రమ

ఈ విషయమై శిరిగిరిపాడులో పిన్నెల్లి రమ విలేకరులతో మాట్లాడుతూ మహిళలపై దాడులకు తెగబడడం తెలుగుదేశం పార్టీ దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. ఇప్పటి వరకు ఇటువంటి సంస్కృతి లేదని, బ్రహ్మారెడ్డి సరైన రాజకీయాలు చేయాలని హితవు పలికారు. శిరిగిరిపాడు ఎవరి జాగీరూ కాదన్నారు. తమపై దాడి చేసిన వారు మాచర్లకు రాకుండా ఉంటారా అని ప్రశ్నించారు.

### ఇద్దరు సిఐలు, ఒక ఎస్ఐ బదిలీ..

మాచర్ల నియోజకవర్గంలో ప్రచారంలో జరిగిన ఘర్షణ నేపథ్యంలో ఇద్దరు సిఐలు, ఒక ఎస్ఐని బదిలీ చేస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీచేసింది. మాచర్ల టౌన్ సిఐ శరత్, కరెంపూడి సిఐ చిన్న మల్లయ్య, వెల్దుర్తి ఎస్ఐ వంగా శ్రీహరిలను బదిలీ చేస్తూ కమిషన్ ఉత్తర్వులు జారీచేసింది.







# సార్వత్రిక ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించడానికి సంసిద్ధం కావాలి

**బాపట్ల,మే08,ప్రభాతవార్త:**



సార్వత్రిక ఎన్నికలు సంసిద్ధంగా నిర్వహించడానికి అధికారులందరూ సంసిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రంజిత్‌బాష తెలిపారు. ఎన్నికల నిర్వహణ పై వివిధ విభాగాల నోడల్ అధికారులతో స్థానిక కలెక్టరేట్‌లో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నందున ఎఫ్ఎస్‌టి ,ఎస్ఎస్‌పి టీమ్‌లు పటిష్టంగా పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎస్‌టి టీమ్‌లు తనిఖీ చేసే ప్రాంతాలను ఎప్పటి కప్పుడు మార్చాలన్నారు. ముఖ్యంగా నగదు ,మద్యం,అభరణాలు వంటి బహుమతులు పంపిణి చేయడాన్ని పూర్తిగా అరికట్టాలన్నారు. ఓటరు గుర్తింపు కార్డులన్ని ఓటరు చిరునామాలకు పంపాలన్నారు. పోలింగ్ సిబ్బందికి అన్ని రకాల శిక్షణలు పూర్తి అయ్యాయన్నారు. ఈ నెల 12వ తేది ఉదయాన్నే ఆయా నియోజకవర్గాల్లోని పంపిణి కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బంది రిపోర్టు చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది సూక్ష్మ పరిశీలకులు కలిసి పోలింగ్ కేంద్రానికి చేరుకునేలా పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ యంత్రాలు,సామగ్రి తరలించడానికి ఆర్‌టిసి బస్సులను సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల సామగ్రి ప్రతి పోలింగ్ కేంద్రానికి నూరు శాతం అందే విధంగా ఏర్పాట్లు చేయడం జరగిందన్నారు. సెక్టార్ అధికారులు ఎస్ఎస్‌టి టీమ్‌లు ప్రయానించే ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది సంక్షేమం చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందన్నారు. పోలింగ్ రోజు వినియోగంలోకి రానిఈవిఎంలు ,రిజర్వు ఈవిఎంలను బాపట్ల మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ క్యాస్టింగ్,విడియోగ్రఫీ తప్పని సరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సత్తిబాబు,అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు,వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.


**FORMAT C-1**

**(FOR CANDIDATE TO PUBLISH IN NEWS PAPERS, TV)**

**Declaration about Criminal Cases**

As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **VASUDEVARAO DOPPALAPUDI**

Name of Political Party : **INDIPENDENT**

Name of Election : **General Assembly Election for A.P.State**

Name of Constituency: **88- PONNURU Assembly Constituency**

I, **VASUDEVARAO DOPPALAPUDI** (name of candidate), a candidate for the above mentioned election, declare for public Information the following details about my Criminal antecedents.

**(A) PENDING CRIMINAL CASES**

| Sl.No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | AJCJC PONNURU | Cr.No. 16/2022 Ponnuru Rural PS | Attack on person | U/s 324, 506, 448, 509, r/w 34 IPC |

**(B) Details about cases of conviction for Criminal Offences :**

| Sl.No. | Name of Court & date(s) of order(s) | Description of office(s) & Punishment Imposed | Maximum Punishment |
|---|---|---|---|
| 1. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 2 | Not Applicable | Not Applicable | Not Applicable |
| 3. | Not Applicable | Not Applicable | Not Applicable |

**Format C-1**

(Declaration about Criminal Cases)

(As per the judgment dt.25th September, 2018 of the Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of Candidate: **BOLLA VEERANJANEYULU S/O. BRAHMAIAH R/o H NO : 4-47,Inumella , Ipur, Palnadu Dist., Andhra Pradesh ,Pin.522 661**

Name of Political Party: Independent

(Independent candidates should write "Independent 'here)

Name of Election: **Member of Legislative Assembly**

Name of Constituency: **99 - Vinukonda AC**

I. **Bolla Veeranjaneyulu** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of the Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offences(s) |
|---|---|---|---|---|
| 1. | JCJC Vinukonda | Crime no 120/2019 of Ipur PS.cc no 16/2020 | Pending | U/s.323 of IPC |
| 2. | JCJC Vinukonda | Crime NO 70/2021, Of Ipur PS. C NO 232/2021 | For Trail | U/s.353,506 IPC |
| 3. | JCJC Vinukonda | Crime No 117/2023of IPur PS CC NO 43/2024. | Pending | U/s.323,324,R/w 34 of IPC |

(B) Details about case of Conviction for Criminal Offences : **NIL**

| Sl. No. | Name of the Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | Maximum Punishment Imposed. |
|---|---|---|---|
| | | | |

In the case of election to council of state or election to legislative council by MLA's, mention the election concerned in place of name of constituency.

Sd/- **Bolla Veeranjaneyulu.**

**Format C-1**

(Declaration about Criminal Cases)

(As per the judgment dt.25th September, 2018 of the Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &OrsVs. Union of India &Anr.)

Name and address of Candidate:
**GONUGUNTLA VENKATA SIVA SITA RAMAANZANNEYLLU**
**S/o late Satyanarayana. R/o Door No.29-377, Kothapet, Vinukonda (P&M), Palnadu Dist., Andhra Pradesh Pin.522 647**

Name of Political Party: **Telugu Desam Party**
(Independent candidates should write "Independent 'here)
Name of Election: **Member of Legislative Assembly**
Name of Constituency: **99 - Vinukonda AC**

**I, GonuguntlaVenkata Siva Sita Rama Anzanneyllu** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No | NAME OF THE COURT | CASE NO. AND DATED | STATUS OF CASE(S) | |
|---|---|---|---|---|
| 1. | JCJC Vinukonda | F.I.R No. 33/2024 04-04-2024 Ipuru P.S | Investigation | U/s.188 and 504 of IPCDisobedience to Order duly promulgated by Public Servant and Intentional Insult with intent to provoke breach of the Peace. |
| 2. | JCJC Vinukonda | F.I.R No. 163/2023 Dt.25-07-2023 Vinukonda P.S | Investigation | U/s.143,447,379,506 r/w 34 IPCUnlawful Assembly, Criminal Trespass, Theft, Criminal Intimidation r/w Common intention. |
| 3. | JCJC Vinukonda | F.I.R No. 130/2023 Dt.17-05-2023 Vinukonda P.S | Investigation | U/s.143,341,188 r/w 34 IPCUnlawful Assembly, Wrongful Restraint and Disobedience to Order duly promulgated by Public Servant r/w Common intention. |
| 4. | JCJC Vinukonda | F.I.R No. 86/2023 Dt.09-09-2023, as CC NO 641/2022. Vinukonda P.S | Summons | U/s.143, 341 r/w 34 of IPC Unlawful Assembly, Wrongful Restraint r/w Common intention. |
| 5. | JCJC Vinukonda | F.I.R No. 39/2023 Dt.17-05-2023, as cc no :196/2023. Savalyapuram P.S | Summons | U/s.143,188,341 r/w 34 IPCUnlawful Assembly, Disobedience to Order duly promulgated by Public Servant, Wrongful Restraint r/w Common intention. |
| 6. | JCJC Guntur | F.I.R No. 407/2023 Dt.07-10-2023 Arundelpet P.S | Investigation | U/s.188,341,143,147 r/w 149 IPCDisobedience to Order duly promulgated by Public Servant, Wrongful Restraint, Unlawful Assembly, Rioting r/w Common Object. |
| 7. | JCJC Vinukonda | F.I.R No. 279/2021 Dt.27-07-2021, as CC NO : 362/2021Vinukonda P.S | Summons | U/s.188,143,341r/w 34 IPCDisobedience to Order duly promulgated by Public Servant, Unlawful Assembly, and Wrongful Restraint r/w Common intention. |
| 8. | JCJC Vinukonda | F.I.R No. 68/2021 Dt.10-02-2021 Vinukonda P.S | Investigation | U/s.188,143 and 341r/w 149IPCDisobedience to Order duly promulgated by Public Servant, Unlawful Assembly and Wrongful Restraint r/w Common Object. |
| 9. | JCJC Vinukonda | F.I.R No. 169/2021 Dt.12-12-2021 Ipur P.S | Investigation | U/s.341,353 r/w 34 IPCWrongful Restraint, Assault or Criminal force to deter Public Servant from discharge of his duty r/w Common intention. |
| 10. | JCJC Vinukonda | F.I.R No. 147/2021 Dt.22-11-2021, as CC No : 462/2022. Savalyapuram P.S | Summons | U/s.188,143,341IPCDisobedience to Order duly promulgated by Public Servant, Unlawful Assembly and Wrongful Restraint. |
| 11. | JCJC Guntur | F.I.R No.193/2021 Dt.24-05-2021 Kothapet P.S | Investigation | U/s. 269,188 IPC and Sec 51(B) DM Act 2005 Negligent act likely to spread Infection of deceased dangerous to Life, Disobedience to Order duly promulgated by Public Servant and Refuses to comply with any direction of Government. |
| 12. | JCJC Mangalagiri | F.I.R No. 924/2021 Dt.17-09-2021 Tadepalli P.S | Investigation | U/s 143,341,188,269,270 r/w 149 IPCUnlawful Assembly, Wrongful Restraint, Disobedience to Order duly promulgated by Public Servant, Negligent act likely to spread Infection of deceased dangerous to Life, Malignant act likely to spread infection of decease dangerous to life r/w Common Object. |
| 13. | JCJC Vinukonda | F.I.R No. 218/2020 Dt.12-09-2020, as CC No: 401/2021 Vinukonda P.S | Summons | U/s.188,269 IPC & Sec3 of EDA ActDisobedience to Order duly promulgated by Public Servant and Negligent act likely to spread Infection of deceased dangerous to Life and Commits act of violence against Health Care service Personnel. |
| 14. | JCJC Vinukonda | F.I.R No. 38/2020 Dt.14-03-2020,as CC No;275/2022. Savalyapuram P.S | Summons | U/s.188,341,290 IPCDisobedience to Order duly promulgated by Public Servant, Wrongful Restraint and Public Nuisance in cases not otherwise provided for. |
| 15. | JCJC Sattenapalli | F.I.R No. 32/2020 Dt.27-02-2020 Sattenapalli Town P.S | Investigation | U/s.143,341,188 r/w 149 IPCUnlawful Assembly, Wrongful Restraint, Disobedience to Order duly promulgated by Public Servant r/w Common Object. |
| 16. | JCJC Guntur | F.I.R No. 309/2020 Dt.01-07-2020 Kothapet, P.S | Investigation | U/s.143,283,341,353,188,269 r/w 34 IPC and Sec 51 DM Act of 2005 and Sec 3 of ED Act 1897Unlawful Assembly, Danger or Obstruction in Public Way or Line of Navigation, Wrongful Restraint, Assault or Criminal force to deter Public Servant from discharge of his duty, Disobedience to Order duly promulgated by Public Servant, Negligent act likely to spread Infection of deceased dangerous to Life r/w Common intention and for Obstruction etc., and Commits act of violence against Health Care service Personnel. |
| 17. | JCJC Mangalagiri | F.I.R No. 463/2019 Dt.16-08-2019 Tadepalli, P.S | Investigation | U/s.143,342,186, 188,353,341 r/w 149 IPC & Sec 32 of IPC Unlawful Assembly, Wrongful Confinement, Obstructing Public Servant in discharge of Public Functions, Disobedience to Order duly promulgated by Public Servant, Assault or Criminal force to deter Public Servant from discharge of his duty Wrongful Restraint r/w Common Object and Words referring to acts include illegal omissions. |
| 18. | JCJC Vinukonda | F.I.R No. 62/2009 Dt.26-02-2009 Vinukonda P.S | Investigation | U/s.151 Cr. P.C., Arrest to prevent the commission of Cognizable Offences. |

(B) Details about case of Conviction for Criminal Offences : **NIL**

| Sl. No. | Name of the Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | Maximum Punishment Imposed. |
|---|---|---|---|
| Not Applicable | | | |

In the case of election to council of state or election to legislative council by MLA's, mention the election concerned in place of name of constituency.

Sd/-*GonuguntlaVenkata Siva Sita RamaAnzanneyllu*

9- 5pg 8 cheli.qxd:9- 5pg 8 cheli.qxd 01/01/01 7:30 AM Page 1



# సంప్రదాయ పిండివంటలను అందిస్తూ...



**అరవయ్యో పడిలోకి వచ్చాక విశ్రాంతి కోరుకున్నే వారే ఎక్కువ. కానీ ఈ అక్కాచెల్లెళ్లు మాత్రం వ్యాపారంలోకి అడుగుపెట్టారు. సంప్రదాయ పిండివంటలను అందిస్తూ సినీతారలనీ ఆకర్షించారు. విదేశాలకీ ఎగుమతి చేస్తున్నారు ఉషా పెనుమత్స, దాట్ల సీతా రాజేశ్వరి. ఆ ప్రయాణాన్ని చెల్లెలు ఉష మనతో పంచుకున్నారిలా..**

మాది పశ్చిమగోదావరి జిల్లాలోని దర్భారేవు. ఉమ్మడి కుటుంబం. ఇద్దరం ఎనిమిది వరకూ చదువుకునానసం. 13 ఏళ్లకే ఎన్నో వంటలు చేసేవాళ్లం. అమ్మదగ్గర.. పెళ్లయ్యాక అత్తాంట్లో రకరకాల వంటకాలు నేర్చుకున్నాం. కొత్తగా ప్రయత్నించి, చుట్టుపక్కల వాళ్లకీ, బంధువులకీ పంచడం.. వాళ్లు బాగున్నాయి అంటోంటే ఉత్సాహంగా మరిన్ని చేసేవాళ్లం. అప్పటివరకూ సరదాగానే చేసేవాళ్లం. వ్యాపార ఆలోచన ఎప్పుడూ లేదు. దానికి బీజం పడింది కొవిడ్‌లో! ఆ సమయంలో ఏం తోచక వంటకాలు చేసి, తెలిసినవారికి పంపేవాళ్లం. మా సంప్రదాయ వంటలు వాళ్లకి బాగా నచ్చేవి. కొందరు అడిగి చేయించుకోవడానికి మొహమాటపడితే.. మరికొందరు డబ్బులిస్తాం చేసివ్వగలరా అనిఅడిగేవారు. మాకూ ప్రయత్నించాలి అనిపించింది.

ఆలోచన విన్నాక కొంతమంది 60 ఏళ్ల వయసులో వ్యాపారం అవసరమా అంటే.. కొందరు మాత్రం ఏదైనా చేయడానికి వయసుతో సంబంధమేంటి ప్రయత్నించండి అని ప్రోత్స హించారు. సరేనని ప్రారంభిస్తే.. కొవిడ్‌లో ముడిసరకుకు ఇబ్బంది అయ్యేది. పని వాళ్లూ దొరికేవారు కాదు. 5 రకాల పిండివంటలతో మొదలుపెట్టాం. నెమ్మదిగా ఆర్డర్లు పెరిగాయి. దీంతో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని తయారీ ప్రారంభించాం. అప్పుడు మా బంధువొకరు క్లౌడ్ కిచెన్‌గా మార్చమని సలహానిచ్చారు అలా 2021 ఏప్రిల్‌లో హైదరాబాద్‌లో 'బాణలి' మొదలైంది. బాణలి అంటే వాడుకలో కడాయి అని అర్థం. వంటకాలకు సంబంధించిన వ్యాపారం కదా.. దానికి అనుబంధంగా ఉండాలని ఈ పేరు ఎంచుకున్నాం. స్వీట్లు, స్నాక్స్, కారప్పొడులు, పచ్చళ్లు.. ఇలా 80కి పైగా వంటలు చేస్తున్నాం. తోటకూర పకోడి, కంద కారప్పూస, ఆకుపకోడి, ఆవిరి బూరెలు, తీపిగారెలు.. లాంటి ఆనాటి కాలం వంటలకే ఎక్కువ ప్రాధాన్యం. నోటి ప్రచారం ద్వారానే మాకుకస్టమర్లు పెరిగారు. ఈ కాలానికి తగ్గట్టుగా గిఫ్ట్ హ్యాంపర్లనూ తయారుచేశాం. ఓసారి మాకు తెలిసిన వాళ్ళ ద్వారా సినీ నిర్మాత శోభు యార్లగడ్డకి హ్యాంపర్ వెళ్లింది.




ఆయన ద్వారా దర్శకుడు రాఘవేంద్రరావు గారి అమ్మాయి నుంచి సంక్రాంతికి ఆర్డర్ వచ్చింది. ఆయన ద్వారా దర్శకుడు రాఘవేంద్రరావు గారి అమ్మాయి నుంచి సంక్రాంతికి ఆర్డర్ వచ్చింది. అలా ఒక్కక్కరూ పెరిగారు. హీరో ప్రభాస్, మంచు లక్ష్మి, రాజమౌళి.. ఇలా ఎంతోమంది సినీ పెద్దల నుంచీ ఆర్డర్లు



వస్తుంటాయి. యూఎస్‌ఎ, కెనడా, యూకె, ఆస్ట్రేలియా, దుబాయి సమా ఇతర దేశాలకూ పంపిస్తున్నాం. వ్యాపారం.. అదీ ఈ వయసులో అంత సులువేమీ కాదు. మాకూ ఎదురుదెబ్బలు తగిలాయి. అయినా నిలదొక్కుకొని ముందుకు సాగుతున్నాం. రూ.కోటిన్నర టర్నోవర్ సాధించడమే కాదు, 15 మందికి ఉపాధినిస్తున్నాం. దీన్నింకా విస్తరించడం మా ముందున్న లక్ష్యం. □

# మెరుపునిచ్చే సహజ స్క్రబ్



**పెళ్లిళ్ల సీజన్ కావడంతో.. కాబోయే వధువులు షాపింగ్‌లూ, స్నేహితులతో పార్టీలూ అంటూ తరచూ బయటే తిరగాల్సి వస్తుంది. దీంతో తీరా వివాహ సమయానికి ముఖం కళావిహీనంగా మారుతుంది.**

ఇలాంటప్పుడు చర్మం పునరుత్తేజం పొందడానికి ఈ సహజ స్క్రబ్‌లు మేలు చేస్తాయి.

- ఎండ ప్రభావానికి చర్మం నిర్జీవంగా మారిందా? కప్పు అరటిపండు గుజ్జుకి చెంచా చక్కెర కలిపి ముఖానికి రాసి రుద్దండి. ఇలా పది నిమిషాలు చేసి శుభ్రం చేస్తే చాలు. ఇందులో ఉండే విటమిన్ ఎ,బి,ఇ పొటాషియం వంటి పోషకాలు చర్మంపై మృతకణాలను తొలగించి మృదువుగా మారుస్తుంది.
- రెండు చెంచాల కాఫీ పొడిలో కాస్త తేనె కలిపి ఓ పదినిమిషాల పాటు ముఖాన్ని రుద్దండి. కాఫీ స్కబ్ ముఖంపై ఉన్న దుమ్మై ధైళీ మృతకణాలను సులువుగా తొలగిస్తుంది. చర్మాన్ని బిగుతుగా చేసి, ప్రకాశవంతంగా మారుస్తుంది.
- రెండు టేబుల్ స్పూన్ల ఓట్స్‌లో కాసిని పాలు, తేనె, గులాబీనీళ్లు కలిపి ముఖానికి రాయాలి. మునివేళ్లతో కనీసం పది నిమిషాలైనా రుద్దిచల్లటి నీటితో కడగాలి. ఇలా చేయడంవల్ల మొటిమలు, మచ్చలు తగ్గ చర్మం కాంతిమంతంగా మెరుస్తుంది.
- కప్పు కలబందలో రెండు చెంచాల చక్కెర, నిమ్మను కలిపి ముఖానికి స్క్రబ్ చేయాలి. ఇది కంటికింద నల్లటి వలయాలను దూరంచేసి, చర్మాన్ని తేమగా ఉంచుతాయి. □

# గిన్నె మాడిందా..



వంటచేసేటప్పుడు కొన్నిసార్లు పాత్రలు మాడిపోవడం సహజం. ఇవి ఓ పట్టాన వదలవు కూడా. ఈ చిట్కాలతో వాటిని మెరిసేలా చేసేయొచ్చిలా..

- నిమ్మలోని ఆమ్లాలకు మరకల్ని తొలగించే గుణం ఉంది. నిమ్మచెక్కను ఉప్పులో అది.. నానబెట్టిన పాత్రలను రుద్దాలి. మూడు మరకలు సులభంగా వదిలిపోతాయి.
- బేకింగ్ సోడాను నీటిలో కలిపి పేస్టులా చేసుకోవాలి. దాన్ని మాడిన గిన్నెలకు పట్టించి పది నిమిషాల తరవాత శుభ్రం చేస్తే మరకలు వదులుతాయి.
- మాడిన గిన్నెను స్టౌవ్ మీద పెట్టి అందులో నీళ్లు, కొద్దిగా ఉప్పు వేసి అది కరిగే వరకూ మరిగించాలి. తరువాత స్క్రబ్బర్‌తో రుద్దితే మాడిన మరకలు కనిపించవు. □


### చెలి చిట్కా

అరటికాయ ముక్కలుగా కోసేటప్పుడు తోలుతీసిన అరటికాయలను మజ్జిక కలిపిన నీళ్లలోముంచండి. ఆ తర్వాత కోస్తే ముక్కలు నల్లబడవు. □

# అందమైన బొట్టు మాల!









అమ్మాయిలంటేనే అలంకరణలూ, ఆభరణాలు, సందర్భం ఉండాలే కానీ, అందంగా తయారై మెరిసిపోరూ! పండగలు, వేడుకల వేళ సంప్రదాయం, సొగసూ ఇనుమడించేలా కనిపించేందుకు బొట్టునగల్ని మించిన ఎంపిక ఉండదు మరి. కాలాన్ని బట్టి దుస్తులూ, యాక్సెసరీల్లోనే కాదు.. నగల్లోనూ డిజైన్లలోనూ ఎన్నో మార్పులు వచ్చేస్తుంటాయి. అయితే, కొన్నిసార్లు నయా రకాలు వస్తే మరికొన్ని పాత ఫ్యాషన్లే కొత్తందాలు చుట్టుకుని వస్తుంటాయి. అలా ఒకప్పుడు అమ్మ, అమ్మమ్మల తరం.. మెడలో పెట్టుకుని మురిసిపోయిన బొట్టు నగలు ఇప్పుడు ఆధునికతరంఅందాన్ని రెట్టింపు చేసేందుకు కొత్త సొబగులద్దుకుని మళ్లీ వచ్చేశాయి. ధరించినవారి అందాన్ని చూపు తిప్పుకోనివ్వకుండా చేస్తున్నాయి.







# వెంట్రుకలు పీక్కోవడమూ రుగ్మతే!

వ్యథ



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న :** మా అమ్మాయికి తన వెంట్రుకలు తనే పీక్కునే అలవాటు ఉంది. తల ముందు వైపు, ప్రక్కల్లో ఖాళీలు ఏర్పడటంతో పేను కొరుకుడు అనుకున్నాము. చిట్కా వైద్యం చేసినా తగ్గకపోవడంతో డాక్టరు వద్దకు తీసుకుని వెళ్ళాము ఆయన అన్ని పరీక్షలు చేసి ఆమె మానసిక సమస్యలతో బాధపడుతుందని చెప్పారు. తన వెంట్రుకలు తానే పీక్కునే సమస్యను మానసిక రుగ్మతగా చూడాలి అని చెప్పారు. వెంటనే మానసిక వైద్యుని వద్ద చికిత్స చేయించమని సలహా ఇచ్చారు. సహజంగా వెంట్రుకలు రాలిపోతేనే ఆడపిల్లలు బాధపడుతుంటారు. అలాంటిది ఆమె వెంట్రుకలను ఆమే పీక్కోవడం ఏమిటో అర్థం కావడం లేదు. ఆమె వయస్సు 15 ఏళ్ళు. ఇటీవలనే పదవ తరగతి పాస్ అయ్యింది. ఆమెలో ఈ సమస్య రెండు మూడు ఏళ్ళ నుంచి ఉన్నట్టు భావిస్తున్నాము. ఇటీవల ఎక్కువ కావడంతో గమనించాము. ఆమెను అడిగితే తనకు తెలియకుండానే వెంట్రుకలు పీకేయాలని పిస్తుందని చెప్పింది. ఒక్కోసారి వద్దనుకున్నా ఆగలేక పీక్కుంటానని తెలిపింది. అంటే తనకు ఇష్టం లేకపోయినా అసంకల్పి తంగా వెంట్రుకలు పీకేసుకుంటున్నది. ఆమెలో ఈ అలవాటు మాన్పడానికి తగిన సూచనలు చేయండి. **- ఒక సోదరి, గుంటూరు.**



**జవాబు :** అమ్మా డాక్టరు చెప్పినట్టు మీ అమ్మాయి ట్రైకోటిల్లో మానియా (వెంట్రుకలు పీక్కునే రుగ్మత)తో బాధపడుతున్నది. దీనిని మానసిక రుగ్మతగా గుర్తించాలి. ఈ రుగ్మత ఉన్నవారు తల, కనుబొమ్మలు, చర్మం ఇతర బాగాలలోని వెంట్రుకలను పీకేసుకుంటారు. కొందరు వెంటుకలు లాగేసి మొదటి భాగంలో ఉన్న పదార్థాన్ని తింటుంటారు. కొందరు వెంట్రుకలను కొరకడం, నమలడం కూడ చేస్తుంటారు. వారు వద్దనుకున్నా ఆపుకోలేక పోతుంటారు. ట్రైకోటిల్లో చాలా తక్కువ మందిలో ఉంటుంది. యుక్తవయస్సుకు ముందు లేదా ప్రారంభదశలో వస్తుంది. కొద్ది మందిలో 10-13 ఏళ్ళ మధ్యలో వస్తుంది. దీనికి అనేక కారణాలు ఉంటాయి.ప్రధానంగా జన్యు సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, మానసిక ఒత్తిడి, ఆందోళన డిప్రెషన్ వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. కొందరిలో ఇది అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఓసిడి)గా కూడ పరిణమించవచ్చు. ఈ రుగ్మత పురుషులకంటే స్త్రీలలో ఎక్కువగా ఉంటుంది. కొందరిలో కొద్దిగా కొందరిలో ఒక మోస్తరుగా మరి కొందరిలో తీవ్రస్థాయిలో ఉంటుంది. ఒక మోసనతరు సమస్యవున్న వారికి తగిన కౌన్సెలింగ్ చేయిస్తే తగ్గిపోవచ్చు. సమస్య తీవ్ర స్థాయిలో ఉంటే మాత్రం సైకియాటిస్టు ద్వారా చికిత్స చేయంచడం తప్పని సరి. మానసిక ఒత్తిడి, భయం, ఆందోళన, డిప్రెషన్ లాంటి లక్షణాలు ఉంటే ముందు వాటిని తగ్గించాలి. ఓసిడి లక్షణాలకు చికిత్స చేయించాలి. ఆనసిక ఉపశమన మార్గాలు, ధ్యానం, స్వీయ హిప్నాటిజం కూడ పని చేస్తుంది. కాగ్నిటివ్ బిహేవియర్ థెరపీ ఉప యుక్తంగా ఉంటుంది. అయితే మీరు ప్రయోగాలు చేయడంకంటే సైకాలజిస్టు లేదా సైకియాట్రిస్టును సంప్రదించడం మంచిది. □

# 'రసబలీ' మిఠాయి



ఒడియా ప్రసిద్ధ పిండివంటల్లో 'రసబలీ' మిఠాయి ఒకటి. దీన్నెలా చేయాలంటే.. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో రెండు కప్పుల పాటు పోసి, కాస్త కుంకుమ పువ్వు వేయాలి. సన్న సెగ మీద పాలు సగం అయ్యేవరకూ మరిగించాలి. అందులో అర కప్పు పంచదార వేసి.. అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి.. కలియ తిప్పి దించేయాలి. మరో పాత్రలో కప్పు పంచదార వేసి.. అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి.. కలియ తిప్పి దించేయాలి. మరోపాత్రలో కప్పు తురిమిన పనీర్. చెంచా చొప్పున ఉప్మా రవ్వ, గోధుమ పిండి వేసి బాగా కలిపితే.. మెత్తటి పిండిలా తయారవుతుంది. దాన్ని నిమ్మకాయంత భాగాలుగా చేసి, టిక్కీలుగా ఒత్తుకవోఆలి. సైజు, మందం అన్నీ సమానంగా ఉండేట్లు చేసి, కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేవరకూ వేయించాలి. వీటిని టిష్యూ పేపర్ మీదికి తీస్తే.. అదనంగా ఉన్న నూనె పీల్చేసుకుంటాయి. ఈ టిక్కీస్‌ను మరిగించిన పాలలో వేయాలి. అరగంట నానితే సరి. తియ్యటి రసబలీ మిఠాయి సిద్ధమైపోతుంది. సులువైన ఈ స్వీటు సూపర్ టేస్టీగా ఉంటుంది. తిని ఆనందించడమే తరువాయి. □

# సాయి సన్నిధియే పెన్నిది



ఆధ్యాత్మికం

మానవులు చేయలేని పనిని మహనీయులు చేస్తారు. చేస్తామని చాటింపు వేయించుకోరు. అంతా దైవలీల అంటారు సాయివంటి సద్గురువు. సాయి భక్తులకు సాయి సన్నిధియే పెన్నిది. రవి కాంచనిచోట, కవి గాంచును కదా! అని అంటారు. ఈ యాంత్రిక యుగంలో డాక్టర్లు కూడా నయం చేయలేక చేతులు ఎత్తివేస్తారు. ఆ సమయంలో సాయి తన కరుణ కిరణాన్ని ప్రసరింపచేయవచ్చును.

ఒక డాక్టరుకు, అందునా పిల్లల ప్రత్యేక నిపుణుడైన అతనికి వివాహం అయింది. పిల్లవాడు జన్మించాడు. పుట్టిన రెండు నెలల నుండిరాత్రులందు ఏడ్చేవాడు. ఆ డాక్టరు కారణాన్ని తెలుసుకోలేకపోయాడు. తోటి డాక్టర్లు కూడా కారణాన్ని తెలుసుకోలేకపోవటమే కాదు, ఆ పసిబాలుని రోదనను (రాత్రులందు) ఆపలేకపోయారు. డాక్టరుగారికి, ఆయన భార్యకు రాత్రులందు నిద్ర కరువైంది. భద్రావతిలో ఉండే ఆయన సోదరుడు షిరిడీ వెళ్లి ఊదిని తాయిత్తులో వేసి పట్టుకు వచ్చాడు. ఆ పసిబిడ్డకు ఆ తాయత్తును కట్టారు. అంతే, ఆబిడ్డడు ఏడుపుమానాడు, రాత్రులందు సుఖంగా నిద్రించసాగాడు. ఇది ఊదీ మహిమ. షిరిడీలోనే మురళీధర్ భికా ఉండేవాడు. ఆయనకు రెండున్నర సంవత్సరములున్న బిడ్డ ఉన్నది. ఒకసారి ఆ బిడ్డ అనారోగ్యం పాలైంది. సాయినాథుని ఆసుపత్రిలో చేర్చారు. పరీక్షలన్నీ చేసారు. వ్యాధిని నిర్ధారించ లేకపోయారు. బిడ్డను ఇంటికి పంపివేసినారు. బిడ్డను ఇంటికి తెచ్చినా వైద్యుడేడి? వైద్యం ఏది? షిరిడీలో ఉన్న ప్రముఖ డాక్టర్



గోండ్కరుకు చూపించారు. సాయిబాబా ఇచ్ఛపైనే ఆ బిడ్డ బ్రతికి బట్ట కట్టేది అని చెప్పాడు ఆ డాక్టరు. అది మే నెల. ఇక వైద్యులకే వైద్యుడైన సాయి సన్నిధి ద్వారామాయికి వెళ్ళారు. బాబా ఆసీనుడైన బండ వద్ద బిడ్డనుంచి, ధునికి ఎదురుగా గల సాయి ఫొటోను ప్రార్థించసాగారు. కన్నీటికి దైవం కరుగుతాడో లేదో తెలియదు గాని సాయి కరిగిపోయాడు. వారు సాయిని ప్రార్థించి బిడ్డ వద్దకు వెళ్ళారు. ఆ బిడ్డ అక్కడ లేదు. వారు గాబరాపడ్డారు. చుట్టూ చూడగా అక్కడికి దగ్గరలోనే ఇతర చిన్న పిల్లలతో ఆడుకుంటోంది వారి పసి బిడ్డ.

ఆ తల్లిదండ్రుల కృతజ్ఞతా పూర్వక ఆనంద భాష్పాలు సాయినాథుని పాదయుగళిని కడిగివేస్తాయని అనిపించింది చూచు వారలకు !

**- యం.పి.సాయినాథ్**

9-5pg9 ELECTION.qxd:9-5pg9 ELECTION.qxd 01/01/01 7:48 AM Page 1






# బిఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికలు సవాలే!

(ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్)

2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించి ఇటీవల అసెంబ్లీఎన్నికల్లో అనూహ్యంగా ఓటమి పాలైన బిఆర్ఎస్‌కి వెంటనే లోక్ సభ ఎన్నికలు రావడం కాస్త ఇబ్బంది గానే మారింది. అయినప్పటికీ ఈ ఎన్నికలను బిఆర్ఎస్ అధిష్ఠానం సవాలుగా తీసుకుంది. ఈ ఎన్నికల్లో గులాబీ పార్టీ పరువు దక్కించుకోవాలని, ఎంతో కొంత వైభవాన్ని పునరుద్ధరించుకోవాలని భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ ఓట్లు పొందిన లోక్‌సభ స్థానాలతోపాటు తక్కువ తేడాతో ఓడిపోయిన చోట తిరిగి ఆధిక్యం సాధిస్తుందా? అన్నది చర్చనీయాంశంగా మారింది. కొందరు సిట్టింగ్‌ఎంపీలు, ఎమ్మెల్యేలు,పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులు పార్టీని వీడిన నేపథ్యంలో కెడిఆర్‌ను సమాయత్తం చేసి గట్టి పోటీ ఇచ్చి ఎక్కువ ఎంపీ స్థానాలను గెలిచేందుకు బిఆర్ఎస్ యత్నం చేస్తోంది. ఓటింగ్ శాతం పెంపుపై కూడా దృష్టి పెట్టింది. అసెంబ్లీఎన్నికల తర్వాత నిరుత్సాహంలో ఉన్న పార్టీ ఇటీవల కాలంలో మళ్లీ కార్యక్రమాలు పెంచింది. దానికి లోక్ సభ ఎన్నికలుకూడా రావడంతో ఉత్సాహాన్నిపెంచుకుంది. ఇదేసమయంలో కెసిఆర్ కరువు ప్రాంతాల పర్యటనలు కూడా దీనికి తోడయ్యాయి. లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి చేపట్టిన బస్సుయాత్రతో శ్రేణుల్లో జోష్ వస్తున్నట్లు భావిస్తోంది. సాగు, విద్యుత్ అంశాలపై దృష్టికేంద్రీకరించి కెసిఆర్ మాట్లాడుతూ ఆయా ఎంపీ స్థానాల పరిధిలో పార్టీ యంత్రాంగంలో ఉత్సాహం నింపేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ ముఖ్యనాయకులు కెటిఆర్,హరీశ్‌రావులు కూడా రాష్ట్ర వ్యాప్తంగా సభలు, రోడ్‌షోలలో పాల్గొంటున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి దీటుగా ఈఎన్నికల్లో నిలబడేందుకు బిఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. మెదక్ సీటును కచ్చితంగా గెలుస్తామనే విశ్వాసంబిఆర్ఎస్‌లో ఉన్నా, ప్రస్తుతం అక్కడ త్రిముఖ పోటీ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్,బిజెపిలు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ లోక్‌సభ స్థానం పరిధిలో బిఆర్ఎస్‌కు 6.68లక్షల ఓట్లు, కాంగ్రెస్‌కు 4.2లక్షలు, బిజెపికి 2.2లక్షలు వచ్చాయి. బిఆర్ఎస్‌కు అత్యధిక మెజారిటీ వచ్చినా, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట అసెంబ్లీ సెగ్మెంట్‌తో పాటు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ కూడా ఈ స్థానం పరిధిలోనే ఉన్నాయి. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మాజీ కలెక్టర్, ప్రస్తుత ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డిని బరిలోకి దింపింది. హరీశ్‌రావు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం చేస్తున్నారు. కాగా, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి,ద్వితీయ శ్రేణి నాయకులు అనేకమంది కాంగ్రెస్,బిజెపిలలో చేరారు. బిజెపి,కాంగ్రెస్ పార్టీలు ఇక్కడహోరాహోరీగా పోరాడుతున్నాయి. లోక్‌సభఎన్నికల్లో బిఆర్ఎస్ తప్పక గెలిచే స్థానాల్లో మెదక్ ఒకటని భావించినా పోలింగ్ సమీపించే కొద్దీ ముక్కోణపు పోటీ వాతావరణం నెలకొంది. సికింద్రాబాద్‌లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఆరింటిని బిఆర్ఎస్ గెలుసు కోగా, ఒక చోట ఎంఐఎం గెలిచింది. బిఆర్ఎస్‌కు 4.63 లక్షల ఓట్లు రాగా, కాంగ్రెస్‌కు 2.8లక్షలు, బిజెపికి 2.16 లక్షలు వచ్చాయి. ఖైరతాబాద్ నుంచి బిఆర్ఎస్ తరఫున గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరి సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా బరిలోనిలిచారు. బిజెపినుంచి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పోటీ చేస్తున్నారు. బిఆర్ఎస్ నుంచి సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను లోక్‌సభ అభ్యర్థిగా బరిలో నిలిచారు. జిహెచ్ఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్, పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. ఇక్కడ త్రిముఖ పోటీ వాతావరణం నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల్లో లక్షా 80వేల ఓట్ల ఆధిక్యాన్ని సాధించిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు బిజెపి,కాంగ్రెస్‌లు సవాలుగా నిలిచాయి. చేవెళ్ల పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో బిఆర్ఎస్ నాలుగు, కాంగ్రెస్ మూడు గెలుచుకున్నాయి. బిఆర్ఎస్‌కు ఏడు లక్షలఓట్లు రాగా, కాంగ్రెస్‌కు ఆరులక్షలు, బిజెపికి3.35లక్షలు వచ్చాయి. బిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీరంజిత్‌రెడ్డి కాంగ్రెస్‌లోచేరి ఆపార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. బిజెపి అభ్యర్థి కొండావిశ్వేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ నుంచి కాసానిజ్ఞానేశ్వర్ రంగంలో ఉన్నారు. ఆదిలాబాద్ ఎంపీ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో బిజెపి కంటే బిఆర్ఎస్‌కు 17వేలఓట్లు అధిక్యం వచ్చింది. అయితే అసెంబ్లీ ఎన్నికల తర్వాత సిర్పూర్, ముథోల్, నిర్మల్‌లో పార్టీ తరఫున పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థులు, పలువురు ద్వితీయశ్రేణి నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ లోకసభ నియోజకవర్గం పరిధిలో మూడో స్థానంలో నిలిచిన ఆ పార్టీ ఇప్పుడు సర్వశక్తులూ ఒడ్డుతోంది. కరీంనగర్‌లోక్‌సభ నియోజకవర్గంపరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో బిఆర్ఎస్‌కు కాంగ్రెస్ కంటే ఐదువేలఓట్ల అధిక్యంవచ్చింది. మాజీ ఎంపీ, పార్టీ సీనియర్ నాయకుడు వినోద్‌కుమార్ బరిలో ఉన్నారు. ఇటీవల బిఆర్ఎస్,కాంగ్రెస్‌ల కంటే రెండున్నరలక్షల ఓట్లు పొందిన బిజెపి ఇప్పుడు ప్రధాన పోటీదారుగా మారింది. సిటింగ్ ఎంపీ బండిసంజయ్ తిరిగి పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి వెలిచాల రాజేందర్‌రావు రంగంలో ఉన్నారు. ఉద్యమగడ్డ కరీంనగర్‌లో మళ్లీ గులాబి జెండా ఎగరేసేందుకు బిఆర్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నా త్రిముఖ పోటీలో ఏ మేరకు సఫలీకృతం అవుతుందో చూడాల్సి ఉంది. కెటిఆర్ ప్రాతినిధ్యం వహించే సిరిసిల్ల అసెంబ్లీ సెగ్మెంట్ కూడా ఈ ఎంపీ స్థానం పరిధిలోనే ఉంది. నిజామాబాద్ పరిధిలోని ఏడు అసెంబ్లీస్థానాల్లో కలిపి కాంగ్రెస్ కంటే కేవలం ఐదువేల ఓట్లు మాత్రమే బిఆర్ఎస్‌కు ఎక్కువగా వచ్చాయి. ఇక్కడ బిజెపికి కూడా బిఆర్ఎస్, కాంగ్రెస్‌లలో పోటా పోటీగా ఓట్లు లభించాయి. త్రిముఖ పోటీ ఏర్పడిన ఈ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు ముగ్గురు ఎమ్మెల్యేలు ఉండగా, కాంగ్రెస్, బిజెపిలకు ఇద్దరేసి ఉన్నారు. అయితే ద్వితీయ శ్రేణి నాయకులు పలు చోట్ల పార్టీని వీడిన నేపథ్యంలో ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలు బిఆర్ఎస్‌కు సవాల్‌గానే మారాయి. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లను బిఆర్ఎస్ గెలుచుకోవడమే కాకుండా అన్ని చోట్లా భారీ ఆధిక్యాలు సాధించింది. మొత్తం 9.38 లక్షల ఓట్లు పొందింది. ఇక్కడ కాంగ్రెస్ 5.83లక్షలతో రెండో స్థానం, బిజెపి 4.25 లక్షలఓట్లతో మూడోస్థానంలో నిలిచాయి. ఇక్కడి నుంచి ఎంపీ అభ్యర్థిగా బిఆర్ఎస్ తరఫున రాగిడి లక్ష్మారెడ్డి పోటీలో ఉన్నారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతామహేందర్‌రెడ్డి హస్తం పార్టీ తరఫున, మాజీ మంత్రి ఈటల రాజేందర్ బిజెపి పక్షాన బరిలో నిలిచారు. అందరికంటే ముందే ఈటల రాజేందర్ ప్రచారం ప్రారంభించారు. మల్కాజ్‌గిరి ఎంపీ స్థానం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత ఎన్నికల్లో గెలిచినది కావడంతో కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. బిఆర్ఎస్ తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్న బిజెపి, కాంగ్రెస్‌లు గట్టి పోటీదారుగా ఉన్నాయి.



# పూతలపట్టుపై 'పట్టు' ఎవరికి!

(ప్రభాతవార్త - చిత్తూరు)

నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా పూతలపట్టు(ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గం కొత్తగా ఏర్పాటయ్యింది. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు పలమనేరు, వేపంజేరి, చంద్రగిరి, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో వున్న మండలాల్లో ఒకొక్క మండలాన్ని విడదీసి పూతలపట్టు(ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గంను ఏర్పాటు చేశారు. పూతలపట్టు ఎస్సీ నియోజకవర్గంలో పూతలపట్టు, బంగారుపాళ్యం, యాదమరి, తవణంపల్లి, ఐరాల మండలాలున్నాయి. 2008 సంవత్సరంలో ఏర్పాటయిన పూతలపట్టు నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ మూడు ఎన్నికల్లో ఒక్కసారి ఇక్కడి నుండి కాంగ్రెస్ విజయం సాధించగా మరో రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించింది. మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో ఇక్కడి నుండి పోటీ చేసి తెలుగుదేశం పార్టీ ద్వితీయ స్థానంకే పరిమితం కావాల్సివచ్చింది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి నుండి మరోసారి విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేయాలని వైకాపా సర్వశక్తులు ఒడ్డుతుంది. మరోవైపు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లోనైనా విజయం సాధించి పూతలపట్టు(ఎస్సీ) నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి తెలుగుదేశం ఓడిపోతుందనే అపప్రదను తొలగించాలని తెలుగుదేశం నాయకులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. 2024 ఎన్నికల్లో ఇక్కడి నుండి వైకాపా అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ పోటీ చేస్తుండగా తెలుగుదేశం అభ్యర్థిగా డాక్టర్ మురళీమోహన్‌లు పోటీ చేస్తున్నారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రస్తుత వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్‌బాబు ఎన్నికల బరిలో నిలిచివున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎంఎస్ బాబు సిట్టింగ్ ఎమ్మెల్యేకావడం, నియోజకవర్గ పరిధిలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్ బాబుతో మంచి పరిచయాలు వుండటంతో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ చీల్చే ఓట్లతో తమ పార్టీ ఎమ్మెల్యే కుర్చీ సునాయాసంగా కైవసం చేసుకుంటుందని తెలుగుదేశం నాయకులు అంచనా వేస్తున్నారు. పూతల పట్టు(ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడిన అనంతరం 2009లో జరిగిన మొదటి ఎన్నికల్లో ఇక్కడి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ పూతలపట్టు రవి పోటీ చేశారు. అలాగే ఇక్కడినుండి తెలుగుదేశం అభ్యర్థిగా మాజీఎమ్మెల్యే ఎల్.లలిత కుమారి పోటీ చేశారు. అలాగే పి.పుష్పరాజ్ ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా ఇక్కడి నుండి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పూతలపట్టు రవి 961ఓట్ల స్వల్ప మెజార్టీతో సమీప తెలుగుదేశం అభ్యర్థి మాజీఎమ్మెల్యే ఎల్.లలిత కుమారి పై విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పూతలపట్టు రవికి 64,484 ఓట్లు లభించగా తెలుగుదేశం అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఎల్.లలిత కుమారికి 63,533 ఓట్లు లభించాయి. ఇక్కడి నుండి ప్రజారాజ్యం అభ్యర్థిగా పోటీ చేసిన పి.పుష్ప రాజ్‌కు 17,627 ఓట్లు లభించాయి. అనంతరం 2014లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగుకావడం, దానిస్థానంలో వైకాపా ఆవిర్భవిచడంతో ఈ నియోజకవర్గంలో వైకాపా, తెలుగుదేశం పార్టీలు ప్రత్యర్థులుగా మారాయి. 2014 ఎన్నికల్లో ఇక్కడి నుండి వైకాపా అభ్యర్థిగా డాక్టర్ సునీల్‌కుమార్ తెలుగుదేశంఅభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ తెలుగుదేశం అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారిపై 902 ఓట్ల స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి డాక్టర్ ఎం.సునీల్‌కుమార్‌కు 83,200 ఓట్లు రాగా తెలుగుదేశం అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారికి 82,298ఓట్లు లభించాయి. ఈ క్రమంలో 2019 సంవత్సరంలో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థిగా ఎంఎస్ బాబు ఇక్కడి నుండి పోటీ చేయగా తెలుగుదేశం అభ్యర్థిగా మరోసారి మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారి ఇక్కడి నుండి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో సైతం వైకాపా అభ్యర్థి ఎంఎస్ బాబు తెలుగుదేశం అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారిపై భారీ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి ఎంఎస్ బాబుకు 1,03,265 ఓట్లు రాగా తెలుగుదేశం అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారికి 74,102 ఓట్లు లభించాయి. ఈఎన్నికల్లో వైకాపా అభ్యర్థి ఎంఎస్ బాబు తెలుగుదేశం అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారిపై 29,163 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ప్రస్తుతం మళ్లీ ఇక్కడి నుండి వైకాపా అభ్యర్థిగా డాక్టర్ సునీల్‌కుమార్, తెలుగుదేశం అభ్యర్థిగా డాక్టర్ మురళీమోహన్, కాంగ్రెస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్‌బాబులు పోటీపడుతున్నారు. వైకాపా అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఇదివరకు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా వుండటంతో ప్రజలతో కొంత పరిచయాలు వుండటం, వైకాపా నాయకులు డాక్టర్ సునీల్ విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతుండటంతో ఈ సారి ఇక్కడి నుండి హ్యాట్రిక్ విజయం సాధిస్తామని వైకాపా నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే పాత్రికేయ వృత్తి నుండి రాజకీయాల్లోకి కొత్తగారావడం, తెలుగుదేశం శ్రేణులు కలసికట్టుగా విజయం కోసం శ్రమిస్తుండటంతో నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి తెలుగుదేశం పార్టీకి అందని ద్రాక్షగా వున్న విజయం ఈ సారి ఎలాగైనా సాధించాలని తెలుగుదేశం నాయకులు వ్యూహాలు రచించి అమలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల మధ్య ప్రస్తుత వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు కాంగ్రెస్ అభ్యరిగా బరిలో వుండటంతో తమకు లాభిస్తుందని తెలుగుదేశం అంచనా వేస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఒకొక్క మండలం నుండి 2 వేల ఓట్ల వరకు తెచ్చుకోగలిగితే తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం సులభం అవుతుందని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు.







# పార్వతీపురం మన్యంలో పాగా వేసేదెవరో!

(ప్రభాతవార్త - పార్వతీపురం): పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురంలో ఎన్నికల పోరు నువ్వా నేనా అనే చందంగా ఉంది. ప్రస్తుత ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి అలజంగి జోగారావు, కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం నుంచి బోనెల విజయచంద్రల మధ్య పోరు గట్టిగానే ఉంది. రెండోసారి గెలవాలనే పట్టుదలతో జోగారావు, ఎలాగైనా ఈసారి పార్వతీపురంలో జోగారావును ఓడించి పాగా వెయ్యాలని విజయచంద్ర పట్టుదలగా ఉన్నారు. అదే స్థాయిలో ప్రచారం కూడా చేస్తున్నారు. పార్వతీపురం నియోజకవర్గానికి మొట్టమొదటి ఎన్నికలు 1952లో నిర్వహించారు. మొదటి ఎమ్మెల్యేగా వీరభద్రదేవ్ బహుదూర్ జాతీయ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికయ్యారు. ఆయన 1952 నుంచి 1962 వరకు ఎమ్మెల్యేగా ఉన్నారు. తరువాత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి మరిశర్ల వెంకటరామనాయుడు ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిపొందారు. అనంతరం 1987లో జరిగిన ఎన్నికల్లో వెంకట్రామనాయుడు కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అలాగే 1972లో చీకటి పరుశురాం నాయుడు ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1978లో కాంగ్రెస్ ఐ పార్టీ తరపున పోటీ చేసిన చీకటి పుశురాం నాయుడు ఎమ్మెల్యేగా గెలిచారు. 1989లో ఎర్ర కృష్ణమూర్తి తెలుగుదేశం తరపున పోటీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994లో కూడా తెలుగుదేశం తరపున ఎర్ర కృష్ణమూర్తి గెలుపొందారు. 1997లో కృష్ణమూర్తి మృతి చెందడంతో ఉప ఎన్నిక జరిగింది. ఉప ఎన్నికల్లో కృష్ణమూర్తి భార్య ఎ ర్ర అన్నపూర్ణమ్మ టీడీపీ తరపున పోటీ చేసి గెలిచారు. 1999లో కాంగ్రెస్ అభ్యర్థి మరిచర్ల శివున్నాయుడు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన శత్రుచర్ల విజయరామరాజు గెలుపొందగా, 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా సవరపు జయమణి గెలుపొందారు. 2014లో బొబ్బిలి చిరంజీవులు టీడీపీ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2019లో వైసీపీ అభ్యర్థి అలజంగి జోగారావు గెలుపొందారు. ప్రస్తుత ఎన్నికల్లో వైసీపీ తరపున జోగారావు పోటీ చేస్తుండగా, కూటమి అభ్యర్థిగా బోనెల విజయ్‌చంద్ర పోటీ చేస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో పలువురు అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ పోటీ ప్రధానంగా జోగారావు, విజయచంద్రల మధ్యే ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యే జోగారావు రెండోసారి ఈ నియోజకవర్గానికి పోటీ చేస్తున్నారు. ఐదేళ్ళ జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ రెండోసారి తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన ఓటర్లకు హామీ ఇస్తూ ప్రచారం చేస్తున్నారు. ఆయనపై వినవస్తున్న ఆరోపణలు ఆయనకు మైనస్ పాయింట్. అయితే, తనకున్న పరిచయాలు, దూసుకుపోయే మనస్తత్వం ప్లస్ పాయింట్. ఇక కూటమి అభ్యర్థి విజయ్‌చంద్ర యువకుడు, విద్యావేత్త, సామాజిక స్పృహ ఉన్న వ్యక్తి అయినప్పటికీ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం ఇదే మొదటిసారి. నియోజకవర్గానికి, స్థానిక రాజకీయానికి కొత్త వ్యక్తి కూడా. ఈయనకి కూడా పార్టీలో వర్గ పోరు ఉంది. నిన్న మొన్నటి వరకూ నియోజకవర్గంలోను, పట్టణ కేంద్రంలోను సీనియర్ నాయకులతోను దూరంగానే మసిలారు. ఈయన పిలవడం లేదని సీనియర్లు, వాళ్ళే వస్తారనే ధీమాతో విజయచంద్ర చాలా కాలం కాలక్షేపం చేశారు. ఇప్పటికీ పార్టీలో కొంత మంది నేతలు ఈయనతో కడుపులో కత్తులు పెట్టుకుని కౌగలించుకున్న చందంగానే వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత, వైసీపీ అభ్యర్థిపై వినవస్తున్న ఆరోపణలు తనను గెలిపిస్తాయనే ధీమాతో విజయచంద్ర ప్రచారం చేస్తున్నారు. కలిసి వస్తున్న నాయకులతో పాటు కలిసి రాని నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో ఆయన నిమగ్నమయ్యారు. ప్రస్తుతానికి పోటీ నువ్వా నేనా అన్నట్లుగానే ఉంది. మరి చివరి రోజుల్లో పోల్ మేనేజ్మెంట్‌లో ఎవరు ముందుంటారో, ఇద్దరు అభ్యర్థుల్లో ఎవరి పంథా ఎలా ఉన్నా ప్రజలు ఎవరి వైపు మొగ్గుచూపుతారనేది ఆసక్తికరంగా మారింది.





# బందరులో మళ్లీ రాజకీయ వారసుల పోటీ

(ప్రభాతవార్త ప్రతినిధి / విజయవాడ)

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలకమైన నియోజకవర్గాల్లో మచిలీపట్నం అసెంబ్లీ సెగ్మెంట్ ఒకటి. ఈ నియోజకవర్గంలో అధికార వైసీపీ, జనసేన. బిజెపి అభ్యర్థుల నడుమ రసవత్తర పోటీ జరుగుతుంది. కృష్ణా జిల్లాలోని పరిధిలోని ఈ నియోజకవర్గం కేవలం ఒక్క మండలంలోనే విస్తరించిఉంది. ఇది బందరు లోక్‌సభ నియోజక వర్గం లోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఇది ఒకటి. ప్రస్తుతం ఈ నియోజకవర్గానికి వైకాంగ్రెస్ పార్టీకి చెందిన పేర్ని వెంకట రామయ్య (పేర్ని నాని) ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈ నియోజక వర్గంలో గతంలో పలు మండలాల గ్రామాలతో ఉన్నా 2009 నాటికి ఒక్క మండలానికే పరిమితమైంది. ఈ మండల పరిధిలోనే మచిలీపట్టణం నగరం ఉంది. 2019 నాటికి, నియోజకవర్గంలో మొత్తం 184,506 మంది ఓటర్లు ఉన్నారు. డిలిమిటేషన్ ఆర్డర్స్ (2008) ప్రకారం 2008లో నియోజకవర్గం స్థాపించబడింది. ఇక 2009 నుంచి 2019వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఒకసారి పరిశీలిస్తే, ఒకసారి కాంగ్రెస్, ఒకసారి టీడీపీ, ఒకసారి వైసీపీ పార్టీలు ఈ మచిలీపట్నం నియోజకవర్గం నుంచి గెలుపొందాయి. 2009లో కాంగ్రెస్‌పార్టీ నుంచి పోటీ తన సమీప టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర పై పేర్నినాని గెలుపొందారు. ఆయన ఆ టెర్మ్‌లో ప్రభుత్వ విప్‌గా పనిచేసారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికి సన్నిహితుడిగా ఉన్నారు. జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పుడు ఆయన వెంట నడిచారు. తెలంగాణా వేరుపడిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 2014లో టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర తన సమీప వైసీపీ అభ్యర్థి పేర్ని నానిపై విజయం సాధించారు. కొల్లు రవీంద్ర చంద్రబాబు మంత్రి వర్గంలో కీలకమైన ఎక్సైజ్ శాఖను నిర్వహించారు.ఇక 2019 ఎన్నికల్లో మళ్లీ వీళ్లద్దరి మధ్య పోటీ జరిగింది. ఈ ఎన్నికల్లో సుమారు 6వేల మెజార్టీతో వైసీపీ నేత పేర్ని నాని. టీడీపీ నేత కొల్లు రవీంద్రపై విజయం సాధించారు. పేర్నినాని 2019 నుంచి ఇంచుమించు మూడు సంవత్సరాల పాటు సీఎం జగన్ మంత్రి వర్గంలో సమాచార, రవాణ శాఖా మంత్రి పదవులు నిర్వహించారు.మంత్రి వర్గ పునర్యవస్థీకరణలో ఆయనకు తిరిగి బెర్త్ దక్కలేదు .మంత్రిగా ఉన్నప్పుడు లేనప్పుడు కుడా ఆయన అధికార వైకాంగ్రెస్ పార్టీకి అధికార ప్రతినిధిగా వ్యవహరించారు. టీడీపీ నేతలపైన, జనసేన అధినేతలపైన ఆయా సందర్భాల్లో విరుచుకుని పడేవారు. ఇప్పటికి అదేతంతు. ఈ క్రమంలో ఆయన రాజకీయాలకు దూరంగాఉంటానని, ఎన్నికల్లో పోటీ చేయని స్పష్టంచేసారు. బందరు పోర్టు నిర్మాణం పనులు తన హయంలో ప్రారంభమై ముగింపుకు వచ్చాయని, మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేసుకుని తరగతులు జరుగుతున్నాయని నాని చెబుతుంటారు. తాను ఇంకా రాజకీయాల్లో ఉండనంటారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసానని టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానిస్తుంటారు. పేర్నినాని తన తండ్రి మాజీ మంత్రి పేర్నికృష్ణ మూర్తి అయితే, కొల్లు రవీంద్ర తన మామ, మాజీ మంత్రి నడికుదిటి నరసింహరావుకు రాజకీయ వారసుడు. కొల్లు రవీంద్ర మే13న జరిగే ఎన్నికల్లో వైకాంగ్రెస్ అభ్యర్ది పేర్ని సాయి కృష్ణమూర్తి (కిట్టు) తో పోటీ పడుతున్నారు. 2009 నుంచి ఈ అసెంబ్లీ స్థానంలో ఎన్నికల్లో పోటీ చేసే ప్రత్యర్థులు రాజకీయ వారసులు కావడం విశేషం. ప్రస్తుతం ఈ నియోజకవర్గం నుంచి అధికార వైకాంగ్రెస్ అభ్యర్థిగా కిట్టు, టీడీపీ కూటమి అభ్యర్థిగా కొల్లు రవీంద్ర, కాంగ్రెస్ అభ్యర్థిగా అబ్దుల్ మతిన్ పోటీ పడుతున్నారు. 2019లో ఈ నియోజక వర్గంలో వైకాంగ్రెస్ అభ్యర్ది పేర్నినానికి 66,141 ఓట్లు (44.3శాతం) ఓట్లు. టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్రకు 62.23 (40.36 శాతం) ఓట్లు లభించాయి. జనసేప పార్టీ అభ్యర్థి,ఆర్కే హోటల్స్ యాజమాని బండి రామకృష్ణకు 18,807 ఓట్లు(12.61శాతం) లభించాయి.కాపు సామాజిక వర్గం అధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో మత్స్యకారులు ఓట్లు కీలకమే! మత్సకార వర్గం నుంచి కొల్లు రవీంద్ర, కాపు సామాజిక వర్గం నుంచి పేర్ని కిట్టు పోటీ చేస్తున్నారు.బీసీల్లో అటు అధికార పార్టీకి, ఇటు కూటమికి మంచి పట్టే ఉంది. మైనార్టీలు, ఎస్సీలు,ఎస్టీ వర్గాల్లో వైకాంగ్రెస్‌కు పట్టు ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మైనార్టీ వర్గం నుంచి అభ్యర్థిగా అబ్దుల్ పోటీ చేస్తున్నారు.ఆయప ఈ వర్గంపై ఎంత వరకు ప్రభావం చూపుతారనేది విషయం ప్రశ్నార్థకమే ! ఈ సీటుపై జనసేన ఈ ఎన్నికల్లో నమ్మకం పెట్టుకుంది. అలియెన్స్‌లో సీటును టీడీపీ కేటాయించారు. జనసేన నాయకుల్లోనూ, క్యాడర్‌లో పైకి కనిపించపోయినా అసంతృప్తి ఉంది. వారు ఎటు మొగ్గ చూపుతారనే ప్రశ్న తలెత్తినా పార్లమెంటుకు కాపు సామాజిక వర్గానికి చెందిన ఎంపీ వల్లభనేని శౌరి పోటీ చేస్తున్నందున జనసేన ఓట్లు చీలక పోవచ్చునంటున్నారు.








# కడపలో ముప్పై యేండ్లుగా మైనార్టీలదే ఆధిపత్యం

(ప్రభాతవార్త బ్యూరో / కడప)

రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువైన కడపలో ముప్పైయేండ్లుగా ముస్లిం మైనార్టీల ఆధిపత్యం కొనసాగుతుంది. పార్టీ ఏదైన మైనార్టీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా గెలుపొందుతున్నారు. 1994 నుండి ఇప్పటి వరకు రెండు సార్లు టీడీపీ గెలుపొందగా మిగిలిన అన్నీ సార్లు కాంగ్రెస్, వైసీపీ పార్టీలు విజయఢంకా మోగిస్తున్నాయి. ఈ పార్టీలకు వైఎస్ కుటుంబం అండగా నిలవడమే. ఈ కారణంగా కాంగ్రెస్ హయాంలో వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ఆర్ పార్టీలో జగన్ మోహన్‌రెడ్డిలు బలపరచిన అభ్యర్థులే ఇక్కడ గెలుపు గుర్రాలుగా నిలుస్తున్నారు. ఈ సారి ఎలాగైన గెలవాలని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. గతంలో కేంటే భిన్నంగా ఈ సారి అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తోంది. లక్కిరెడ్డిపల్లెకు చెందిన మాజీ మంత్రి ఆర్. రాజగోపాల్‌రెడ్డి కోడలు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి భార్య మాధవిరెడ్డి టీడీపీ తరుపున పోటీలో ఉన్నారు. వైసీపీ తరపున ఉప ముఖ్యమంత్రి అంజద్ భాషా పోటీ చేస్తున్నారు. ఈయన ఇప్పటికి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లో అంజాద్‌భాషాను ఉపముఖ్యమంత్రి పదవీ వరించింది. ఈసారి హ్యాట్రిక్ విజయంపై గురిపెట్టారు. మంత్రికి వివాదరహితునిగా పేరుంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో కడప నగరాన్ని అభివృద్ధివైపు నడించే ప్రయత్నంచేస్తున్నారు. ముఖ్యంగా సర్కిల్స్, కూడళ్లను అందంగా తీర్చిదిద్ది డ్రైనేజీలు రోడ్లు వేయించి కడపను మరింత సుందరంగా ఆదునీకరిస్తున్నారు. కొన్ని దశాబ్దాలుగా నెలకొన్ని ఆక్రమణల సమస్యకు పరిష్కారం చూపారు. పట్టణం నడిబొడ్డు గోకుల్ లాడ్జీ సెంటర్, కృష్ణా సర్కిల్, వై జంక్షన్‌లలో ఆక్రమణలు తొలగించి రోడ్లను విస్తరించడం కత్తిమీద సాముగా మారిన పరిష్కారం చూపడంతో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోయింది. దీంతోపాటు సిఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తన గెలుపుకు దోహద పడతాయని ధీమాగా ఉన్నారు. 1994లో మొదలైన మైనార్టీల ప్రస్తానం 2024 వరకు కొనసాగింది. 1994లో మాజీ డాక్టర్ ఖలీల్‌భాషా గెలుపొందారు. 1999లో కూడా రెండవ సారి విజయకేతనం ఎగురవేశారు. 2004లో జరిగిన ఎన్నికల్లో అహమ్మదుల్లా కాంగ్రెస్‌పార్టీ తరుపున పోటీ చేసి గెలిచారు. 2009 ఎన్నికల్లో మరోసారి అదే పార్టీ తరుపున విజయం సాధించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి క్యాబినెట్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా అవకాశం దక్కింది. రాష్ట్ర విభజన తరువాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. 2014లో ఆ పార్టీ తరుపున అంజాద్‌భాషా పోటీ చేసి గెలుపొందారు. 2019లో రెండసారి గెలిచి మైనార్టీ సంక్షేమ ఉప ముఖ్యమంత్రిగా అవకాశం లభించింది. కార్పోరేటర్ స్థాయి నుండి మంత్రి వరకు అంజాద్ భాషా అనతి కాలంలోనే ఎదిగారు. ఇదిలా ఉండగా 2004 నుండి కడపలో టీడీపీ ఓటమీ చవిచూస్తూనే ఉంది. అప్పటి నుండి జరిగిన ప్రతి ఎన్నికల్లో అభ్యర్థి ఎవరైన విజయం మాత్రం ప్రత్యర్థి పార్టీలనే వరిస్తుంది. ముప్పై యేండ్లుగా సైకిల్ పార్టీ తిరోగమనంలో పయనిస్తోంది. ఈ ఎన్నికల్లో ఎలాగైన గెలవాలని పావులు కొదుపుతోంది. ఈసారి ప్రయోగాత్మకంగా మహిళా అభ్యర్థి బరిలో నిలిపారు. టీడీపీ తరుపున మాధవీరెడ్డి, అంజాద్‌భాషాతో తలపడనుంది. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి రావడం అనర్గళంగా మాట్లాడుతూ అందరిని ఆకట్టుకుంటుండడం ఆ పార్టీకి కలిసొచ్చే అంశం కడప రెడ్డమ్మగా పేరు తెచ్చుకొని టీడీపీలో ఫైర్ బ్రాండ్‌గా మారింది. అయితే ఈమె బావ మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి రాయచోటి ఎమ్మెల్యే సీటు దక్కక పోవడంతో ఇటీవలే వైసీపీలో చేరారు. ఆయనను ఆ పార్టీలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు. వైసీపీ తరుపున ప్రెస్‌మీట్లు నిర్వహించి టీడీపీపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. రమేష్‌రెడ్డివైసీపీ గూటికి చేరడం మాధవిరెడ్డికి కొంత ఇబ్బంది కరంగా మారింది.



## బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

### - సంపూర్ణ ప్రజా సేవతో బంగారు బాపట్ల భవిష్యత్‌కు బాటలు: నరేంద్రవర్మ

**బాపట్ల,మే 8,ప్రభాతవార్త:**
ఎన్నికల సమయం సమీపిస్తున్న కొద్ది బాపట్ల నియోజకవర్గ టిడిపి.జనసేన,బిజేపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ తన ప్రచారంలో మరింత జోరు పెంచారు.దానికి తగినట్లుగానే నియోజకవర్గ ప్రజలలో మునుపెన్నడూ లేని విధంగా జోష్ తో పసుపు సైనికులు పనిచేస్తున్నారు.2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తప్పకుండా బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త పనిచేస్తున్నారు.గత ప్రభుత్వం పై వ్యతిరేకత కొంత ఉంటే వేగేశన నరేంద్రవర్మ గత పదేళ్లుగా ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలు ,ఆయన ద్వారా బాగుపడిన ఎన్నో జీవితాలు ఇలా చెప్పుకుంటూ పోతే వేగేశన గెలుపుకు చాలా సమీకరణాలు సానుకూలంగా కపబడుతున్నాయి,టిడిపి రూపొందించిన సూపర్ సిక్స్ పదకాలు,ఎన్డిఏ రూపొందించిన మేనిఫెస్టో అన్నింటికి మించి స్థానికసమస్యలపై వేగేశన స్పందించే తీరు ఇవన్నీ ఆయన గెలుపుకు సానుకూల అంశాలుగా మారుతున్నాయి, పట్టణంలోని 15,16,20 వార్డులో వేగేశన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లబించింది.ప్రచారంలో ఆయా వార్డుల ప్రజలు,మహిళలు వేగేశనకు హారతులు,గుమ్మడికాయలతో దిష్టి తీసి ఘనంగా స్వాగతం పలికారు.బాపట్లలో మీ వంటి నాయకులు అవసరం ఉందంటూ మహిళలు ముక్తకంఠంతో నినాదాలు చేశారు.యువత జై తెలుగుదేశం,జై వేగేశన,జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. కర్లపాలెం మండలం యేట్రవారిపాలెం,పాత నందాయపాలెం,కొత్తనందాయపాలెం, నల్లమోతువారిపాలెంలో వేగేశన నరేంద్రవర్మ ,మాజిశాసన సభ్యులు చీరాల గోవర్ధనరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం బుధవారం జోరుగా నిర్వహించారు.ఈ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లబించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్దులకు రూ.4వేల ఫించన్‌తో పాటు,దివ్యాంగులకు నెలకు ఆరువేల పించన్,మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్‌లు,రైతులకుఏటా రూ.20వేల పెట్టుబడి సాయంతో పాటు ,నిరుద్యోగ యువత కొసం 20లక్షల ఉద్యోగాల కల్పన, లేని పక్షంలో మూడువేల రూపాయల నిరుద్యోగ భృతి కల్పించెందుకు తెలుగుదేశం పార్టీ అన్ని ఏర్పాట్లను చేసిందన్నారు. ప్రజల జీవితాల్లో సమూలమైన మార్పులు తెచ్చేందుకు జనసేన,బిజేపి,టిడిపిలు కూటమిగా ఏర్పడ్డాయన్నారు. చంద్రబాబు నాయుడు సారద్యంలో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడం నూటికి నూరుశాతం పక్కా అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి కూటమి ఎమ్మె అభ్యర్థిగా తనను,ఎంపి అభ్యర్థిగా టి.కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి.జనసేన,బిజేపి నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.







## టిడిపి తీర్థం పుచ్చుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి గుండ్రెడ్డి శివ

### - పార్టీ కండువా కప్పి అహ్వానించిన వేగేశన నరేంద్రవర్మ

**బాపట్ల,మే08,ప్రభాతవార్త:**
బాపట్ల నియోజకవర్గ అభివృద్ది సాధించడంలో నరేంద్రవర్మ కు తోడుగా బాపట్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేయడానికి ఎంతవరకైనా పయనం చేస్తానని ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి గుండ్రెడ్డి శివ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఉమ్మడి ఎమ్మేల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ సమక్షంలో గుండ్రెడ్డి శివ పార్టీ తీర్ధం పుచ్చుకున్రు.శివకు వేగేశన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా గుండ్రెడ్డి శివ మాట్లాడుతూ వైసిపిలో ఇద్దరు వ్యక్తుల మద్య ఇమడ లేకనే పార్టీ మారుతున్నానన్నారు. వారి వలన అభివృద్ది కుంటు పడటం క్యాడర్‌కు తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు.వారి అవసరాలకు అక్రమాలకు హద్దు అదుపు లేకుండా నియోజకవర్గానికి బ్రష్టు పట్టిస్తున్నారన్నారు..అధినాయకుడు కూడా వారికే వత్తాసు పలకడం తీవ్రంగా మనస్తాపం చెంది నియోజకవర్గాన్ని ఏ విధంగా చేయాలా అనే అంశాలను గాలికి వదిలేసేన్నారు. మన ప్రాంతాన్ని నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోక,వారికి సరైన గుణపాఠం చెప్పాలని మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే అది టిడిపి తోనే సాధ్యమవుతుందన్నారు.వారి ఒంటెద్దు పోకడలను వెకిలిపెట్టాలన్నారు.అందువలననే వైసిపి నుంచి టిడిపిలో చేరడం జరిగిందన్నారు. ఆ ఇరువురి వైసిపి నేతల వలన నియోజకవర్గంలో వైసిపి కేడర్ పోయిందన్నారు. బాపట్లలో ఎవరు ఎటువంటి వారో ప్రజలందరికి తెలుసున్నారు.మనందరికీ పనులన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ఏదిఏమైనా బాపట్ల రాష్ట్ర అభివృద్ధి టిడిపితో సాధ్యమవుతుందనన నరు.నియోజకవర్గంలో ఎన్డిఏ అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మతోనే పట్టణాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.నరేంద్రవర్మ గెలుపుకు ప్రజలందరూ కష్టపడి పనిచేయాలన్నారు.



## అవినీతి లేని అభివృద్ధిని నరసరావుపేటకు అందిస్తాం : డాక్టర్ అరవిందబాబు

**నరసరావుపేట, మే 8 ప్రభాతవార్త**
నరసరావుపేట నియోజకవర్గానికి అవినీతికి స్థానం లేకుండా ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకు అభివృద్ధిని అందిస్తామని టిడిపి నియోజకవర్గ అసెంబ్లీ కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నియోజక వర్గంలో బుధవారం పలు గ్రామాలు, వార్డుల్లో జరిగిన ప్రచార కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని రావిపాడు గ్రామానికి చెందిన పలువురు నాయకులు పార్టీలో చేరడంతో వారిని డాక్టర్ చదలవాడ ఆహ్వానించారు. బిసి నాయకులు పూర్ణచంద్రరావు నాయకత్వంలో పలువురు బిసి నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశంలో చేరారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి డాక్టర్ అరవిందబాబు మాట్లాడారు. రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ అధికారపార్టీ చేస్తున్న అన్ని మోసాలకు, దగాలకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు ఈ ఎన్నికలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. భారీ మెజార్టీలతో ఎమ్మెల్యేగా తాను, ఎం.పి.గా లావు శ్రీకృష్ణదేవరాయలు విజయం సాధించడం తధ్యమన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఇల్లు తన సొంత ఇంటిగా భావించి వారికి మంచి చేసేందుకు కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు. ఎన్నికల్లో అధికారపార్టీ నాయకులు చేస్తున్న బెదిరింపులు, ప్రలోభాలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఖచ్చితంగా అన్యాయాన్ని ప్రశ్నిస్తామని, దౌర్జన్యాలను ఎదిరిస్తామని డాక్టర్ అరవిందబాబు తెలిపారు. కూటమి ఆధ్వర్యంలో రాబోయేది ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. వైకాపా పాలన మొత్తం అధిక ధరలు, ఛార్జీలు, భారాలు, అవినీతి, దౌర్జన్యాలు మాత్రమే ప్రజలు భరించాల్సి వచ్చిందన్నారు. నిరుద్యోగులు ఉపాధి లేక, రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు రాక వలసలు వెళ్ళారన్నారు. ఇక్కుర్తి గ్రామంలో భారీ ర్యాలీతో పాటు ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. విజయవంతం చేసిన గ్రామ నాయకులకు, పార్టీ శ్రేణులకు డాక్టర్ అరవిందబాబు అభినందనలు తెలిపారు.



## గణపవరం హైస్కూల్లో పోస్టల్ బ్యాలెట్ రీ పోలింగ్‌ను పరిశీలించిన కూటమి యంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు

**నాదెండ్ల,మే8,ప్రభాతవార్త**
మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న కెల్లంపల్లి భద్రావలం హైస్కూల్లో బుధవారం యంపి అభ్యర్థుల పోస్టల్ బ్యాలెట్ రీ పోలింగ్‌ను నిర్వహించారు. 5వతేదిన జరిగిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో జరిగిన తప్పిదంవల్ల ఆ రోజు పోలయిన 1219 ఓట్లును ఎన్నికల కమిషన్ రద్దుచేసింది. కాగా ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆ 1219 ఓట్లుకు సంబందించిన ప్రభుత్వ ఉద్యోగులకు తిరిగి 8,9 తేదీలలో గణపవరం హైస్కూల్లో ఏర్పాటుచేసిన 6 పోలింగ్ బూత్‌లలో పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకోవచ్చునని మంగళవారం చిలకలూరిపేట తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చెప్పిన సంగతి విదితమే. దీనిలో భాగంగా బుధవారం గణపవరం హైస్కూల్లో ప్రభుత్వ ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్లును వినియోగించుకున్నారు.కాగా ఈ ప్రక్రియను నరసరావుపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు గణపవరం హైస్కూల్లోని 6పోలింగ్ బూత్‌లలోకి వెళ్లి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.



## బిసిలకు అన్ని రంగాలలో మేలు చేసిన సిఎం జగన్

### : ఎం.పి. ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, మే 8 ప్రభాతవార్త**
బిసిలకు అన్ని రంగాలలో మేలు చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎం.పి. ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాలలో బిసి కోసం పోరాటం చేస్తున్న ఎం.పి. ఆర్.కృష్ణయ్య పల్నాడుకు రావడం సంతోషమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రిగా చరిత్రలో బిసిలకు ఎవరూ ఇవ్వనన్ని సంక్షేమ పథకాలు అన్ని రంగాలలో ప్రాధాన్యతను వైకాపా ప్రభుత్వం చేసిందన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బిసిలు ఎదిగేందుకు వైకాపా అమలు చేసిన అనేక కార్యక్రమాలను వారు వివరించారు. 54 కార్పోరేషన్‌లను బిసిలకు ఏర్పాటు చేసి ఛైర్మన్‌లుగా, డైరెక్టర్లుగా వారికి ఎంతో గౌరవాన్ని కల్పించడం జరిగిందన్నారు. పల్నాడు జిల్లాలోనూ ఎం.పి.గా బిసి అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్‌ను వైకాపా నిలిపిందన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని తెలిపారు. బిసిలు అంటే వెనుకబడిన తరగతులు కాదని వారు సామాజానికి వెన్నెముక తరగతులని నిరూపించిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో 43 ఎమ్మెల్యే సీట్లను బిసిలకు కేటాయించి వారి రాజకీయ ఎదుగుదలకు వైకాపా చేసిన మేలు ఎంతో ఉందన్నారు. అదే విధంగా 25 ఎం.పి.స్థానాలలో 11 ఎం.పి.స్థానాలను బిసిలకు కేటాయించడం వైఎస్సార్‌సీపీ మాత్రమే చేసిందన్నారు. 2019 ఎన్నికల్లో వైకాపా వెంట 43 శాతం బిసిలు ఉంటే 2024 ఎన్నికల్లో 53 శాతం బిసిలు వైకాపాకు మద్దతుగా నిలుస్తున్నట్లు అన్ని సర్వేలు స్పష్టంగా చెప్తున్నాయన్నారు. పార్లమెంట్ అభ్యర్థిగా అనీల్‌కుమార్ యాదవ్‌ను, నరసరావుపేటలో ఎమ్మెల్యేగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని గెలిపించేందుకు బిసిలు కృషి చేయాలని, మరోసారి వైకాపా ప్రభుత్వం ఏర్పడేందుకు బిసిలు తమ ఓటును వేయాలని ఎం.పి. ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు బిసి నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## భూయాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలి

### - టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సురేష్‌యాదవ్

**కారంపూడి, ప్రభాతవార్త**
వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలులోనికి తీసుకొచ్చిన భూయాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి గోళ్లన్ల సురేష్‌యాదవ్ మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ యాక్టు చట్టం పరిశీలిస్తే భూములు, భవనాలు, ఇతర ఆస్తులు యజమానుల చేతుల్లో నుంచి వైఎస్సార్‌సీపీ నేతల పరం చేసేందుకు కుట్ర జరిగినట్లుగా కనిపిస్తుందన్నారు. కేంద్ర నీతి ఆయోగ్ ప్రతిపాదనకు పూర్తి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించడానికి పూనుకోవడం జరిగిందన్నారు. చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు. చట్టంలో ప్రతిపాదించిన వ్యవస్థాగత ఏర్పాట్లకు సంబంధించిన నియమాలు అధికార పార్టీ కనుసన్నల్లో నడచుకునే అధికారులకు పూర్తి అధికారాలు సంక్రమింపజేసి యాజమాన్య హక్కులను అతి సులువుగా అన్యాక్రాంతం చేసే విధంగా ఉన్న భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలని వినతిపత్రంలో రెవెన్యూ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షడు ఉన్నం లక్ష్మీనారాయణ, శివరామకృష్ణ, శ్రీనివాసరావు, కర్ణ అమర సైదారావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు కేసానుపల్లి కృష్ణబాబు, బీజేపీ నాయకులు శెట్టి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## కారంపూడి సర్కిల్ ఎలక్షన్ సీఐగా నారాయణస్వామి

**కారంపూడి, మే 8 ప్రభాతవార్త**
కారంపూడి సర్కిల్ ఎలక్షన్ సీఐగా నారాయణస్వామిని బుధవారం నియమించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సర్కిల్ పరిధిలోని కారంపూడి, దుర్గి, రెంటచింతల మండలాల్లోని సమస్యాత్మక గ్రామాలపై దృష్టిపెట్టేందుకు ఎలక్షన్ కమిషన్ నారాయణస్వామిని నియమించినట్లు తెలుస్తుంది. నారాయణ స్వామి గతంలో కారంపూడి ఎస్సైగా విధులు నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఎలక్షన్ సీఐగా బాధ్యతలు స్వీకరించనున్నారు.



## మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ప్రచారం

**విజయపురిసౌత్, మే 8 ప్రభాతవార్త**
మాచర్ల మండలంలోని కొత్తపల్లి, ద్వారకాపురి, లచ్చంబావి తండా, అచ్చమ్మకుంట, కొప్పునూరు, సుబ్బారెడ్డిపాలెం, నాగులవరం, తాళ్లపల్లి, భైరవుని పాడు గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో జగనన్నకు విజయాన్ని ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



## బొల్లాను గెలిపిస్తే పేదల భూములన్నీ ఖాళీ

### - ఐదేళ్ళుగా ఎమ్మెల్యే బొల్లా విచ్చలవిడి దోపిడి
### - గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే తాగునీరు లేక ప్రజల ఇక్కట్లు
### - కూటమి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సమస్యల పరిష్కారం

**వినుకొండ, మే 8,ప్రభాతవార్త**
అధికారం కోసం నవరత్నాలు పేరుతో నయవంఛన చేసి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి రాక్షస పాలనకు మే 13న ప్రజలు చరమ గీతం పాడాలని, సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి కూటమిని గెలిపించాలని వినుకొండ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు అభ్యర్థించారు. బుధవారం బొల్లాపల్లి మండలం వడ్డెంగుంట, సరికొండపాలెం తదితర గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు జీ.వీకి, మక్కెనకు, కూటమి నాయకులకు అపూర్వ స్వాగతం పలికారు. పూలమాలలు, గజమాలలు వేశారు. మహిళలు హారతులు పట్టి వీర తిలకం దిద్దారు. జీ.వీ మాట్లాడుతూ అభివృద్ధి చేస్తానంటే జగన్‌రెడ్డిని నమ్మి ఒక్క ఛాన్స్ ఇస్తే ఐదేళ్ళుగా రాష్ట్రంలో అరాచక పాలన చేశారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలపై దాడులు, అక్రమ కేసులు పెట్టారన్నారు. పంచాయితీలకు నిధులు లేక గ్రామాల్లో తాగునీరు, సాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని చెప్పారు. అక్రమార్జనే ధ్యేయంగా ఐదేళ్ళు పాలన చేసిన జగన్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి పేదల భూములు, ఆస్తులు కొట్టేయడానికి కుట్రలు చేస్తున్నారని ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఐదేళ్ళు ఎమ్మెల్యేగా పని చేసిన బొల్లా నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. మక్కెన మాట్లాడుతూ డబ్బు, అహంకారంతో విర్రవీగుతున్న బూతుల ఎమ్మెల్యే బొల్లాను తరిమికొట్టాలన్నారు. మరోసారి బొల్లాకు ఓటు వేస్తే వినుకొండను అక్రమాలకు కేరాఫ్‌గా చేస్తాడని విజ్ఞత గల ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని మంచి వ్యక్తులు జీ.వీ, కృష్ణదేవరాయులును గెలిపించాలని అభ్యర్థించారు.





**బొల్లా కబ్జా చేసిన భూములు పేదలకు పంపిణీ చేస్తాం.....**

ఔఅధికార మదంతో బొల్లా బ్రహ్మనాయుడు నియోజకవర్గంలో కబ్జా చేసిన వందల ఎకరాలను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సా ్వధీనం చేసుకొని పేదలకు పంపిణీ చేస్తామని వినుకొండ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు అన్నారు. బుధవారం ఈపూరు మండలం దుస్మాన్‌పేట తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో జీ.వీకి నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు.ప్రజలు పలుసమస్యలను జీ.వీ దృష్టికి తీసుకువచ్చారు.జీ.వీ మాట్లాడుతూ ప్రజలందరి ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం రాబోతుందని సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బొల్లా బ్రహ్మనాయుడు చేసిన అక్రమ భూకబ్జాలుపై విచారణజరిపి పేదలకు భూములు పంపిణీ చేస్తామన్నారు.

## జగన్‌కు ఓటేస్తే మహిళలు భారీగా నష్టపోతారు

### : 18,20 వార్డుల ప్రచార కార్యక్రమంలో ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారి

**చిలకలూరిపేట,మే8,ప్రభాతవార్త**
ఈ ఎన్నికల్లో పొరపాటున కూడా ఎవరైనా వైకాపాకు ఓటేస్తే మహిళలు తీవ్రంగా నష్టపోయినట్టేనని మాజీమంత్రి, కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారి అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని 18,20వార్డులలో ఆమె ప్రత్తిపాటి తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులలో టిడిపినాయకులు, మహిళలు,కార్యకర్తలు ఆమెకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా టిడిపి సూపర్‌సిక్స్ పథకాలను వార్డులోని ప్రజలకు వివరిస్తూ వారికి కరపత్రాలను పంచిపెట్టారు.అనంతరం వెంకటకుమారి మాట్లాడుతూ ఫించన్ల విషయంలో వైకాపాకి,కూటమికి హామీల మద్య రూ1000తేడా ఉందని ప్రజలు గుర్తించాలన్నారు. హామీలతో పాటు,చంద్రబాబు సమయంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయన్న విషయం కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆమె తెలిపారు. డ్వాక్రా సంఘాలకు ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి గుర్తింపు తెచ్చింది,బాలికా విద్యకు ఎ విధంగా ప్రోత్సహించారో కూడా గుర్తుచేసుకోవాలన్నారు. ప్రత్తిపాటి గెలిస్తే నియోజకవర్గం మహిళలకు ఏకష్టం వచ్చినా ఆయనతో పాటు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. తొలుత కళామందిర్ సెంటర్ వద్దనున్న పెద్ద శివాలయంలో వార్డుకు చెందిన పార్టీ నాయకులు,మహిళలతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మే 13వతేదిన జరగబోయే ఎన్నికల్లో అసెంబ్లీ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటికి, యంపి కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న లావు శ్రీకృష్ణదేవరాయలకు తమ అమూల్యమైన రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా ఆమె అభ్యర్దించారు.



## ఒక్కొక్క యువకుడు కనీసం పదిమందితో కూటమికి ఓటేయించాలి


### - కమ్మవారిపాలెం, గోవిందపురం గ్రామాలలో ప్రచారంలో పాల్గొన్న శరత్

**చిలకలూరిపేట,మే8,ప్రభాతవార్త**
మే13వతేదిన జరగబోతున్న ఎన్నికల్లో ఒక్కొక్క యువకుడు కనీసం 10మందితో కూటమికి అనుకూలంగా ఓటు వేయించాలని ప్రత్తిపాటి తనయుడు శరత్ పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి మండలంలోని కమ్మవారిపాలెం, గోవిందపురం గ్రామాలలో ప్రత్తిపాటి తరపున ఆయన కుమారుడు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామాలలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు శరత్‌పై పూలవర్షం కురిపించి, మహిళలు హారతులు ఇచ్చి గ్రామాలలోకి ఘనస్వాగతం పలికారు. శరత్ గ్రామాలలోని ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్‌సిక్స్ పథకాలను వివరించి కరపత్రాలను పంచిపెట్టి, ఓటు విలువ గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాలతో పాటు వారు కోరుకునే అభివృద్ధి, ఉపాధికి ఊతం, నైపుణ్యాభివృద్ధికి ఊతం, స్వయం ఉపాధి ప్రయత్నాలకు భరోసా లభించాలంటే కూటకికి ఓటు వేయడం తప్ప మరోమార్గం లేదన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, ప్రదానమంత్రి మోడీ వంటి దార్శనీకత ఉన్న నాయకుల రూపంలో ఈసారి యువతకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉందన్నారు. వీరు ముగ్గురు ఎప్పుడూ అభివృద్ధిగురించి, ఉద్యోగ, ఉపాధికల్పనల గురించి ఆలోచిస్తారని, దురదృష్టవశాత్తు గడిచిన ఐదేండ్లలో రాష్ట్రంలో అదే మిస్‌అయిందన్నారు. గత ఎన్నికల్లో వైకాపా తరుపున 151మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తేనే కనీసం ఒక్కరంటే ఒక్కరైనా యువత గురించి, వారి ఉద్యోగాల గురించి, ఉపాధి గురించి మాట్లాడారా అని ప్రత్తిపాటి శరత్ ప్రశ్నించారు. పదవిలో లేకపోయినా తన తండ్రి ప్రత్తిపాటి ఏఎన్ఆర్డితో కలసి ఎంతోమంది విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్లతో పాటు ఉద్యోగాలు కూడా ఇప్పించారన్నారు. మే 13వతేదిన జరగబోయే ఎన్నికల్లో ప్రత్తిపాటికి, యంపి అభ్యర్దిగా పోటీచేస్తున్న లావు శ్రీకృష్ణదేవరాయలకు సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా శరత్ గ్రామ ప్రజలను అభ్యర్దించారు.



## జనవిజ్ఞాన వేదిక రూపొందించిన పీపుల్స్ మేనిఫెస్టో బుక్ విడుదల

**యడ్లపాడు, మే 8, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన యడ్లపాడులోని నారాయణ స్కూల్‌లో బుధవారం జనవిజ్ఞాన వేదిక రూపొందించిన పీపుల్స్ మేనిఫెస్టో బుక్ లేట్ అవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ సభ్యులు కె శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ అన్ని వర్గాల వారికి మేలు చేకూర్చే మానిఫెస్టోను జెవివి రూపొందించిదని, శాస్త్రీయ దృక్పదం, సైన్సు అండ్ టెక్నాలజీ, పర్యావరణం, నీటి వనరులు, అరోగ్యం వ్యవసాయం, విద్యారంగంపై శ్రద్ధ చూపే చిత్తశుద్ధి గల నాయకులను ఎన్నుకోవాలని, ఈ మ్యానిఫెస్టోలో పొందు పరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్దానిక జెవివి అధ్యక్షురాలు చెరుకూరి సృజన, సీనియర్ సభ్యులు నూతలపాటి కాళిదాసు, పల్నాడు జిల్లా అధ్యక్షులు దార్ల బుజ్జిబాబు, బ్రహ్మం మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించు కున్న వృద్ధులు, వికలాంగులు


**యడ్లపాడు, మే 8, ప్రభాతవార్త**
జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్న లక్ష్యంలో భాగంగా ప్రధాన ఎన్నికల అధికారుల 85సంవత్సరాలు నిండి రాలేని వృద్దులు, వికలాంగులకు ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశాన్ని కల్పించింది. ఇందులో భాగంగా మండలంలో 36మందిని గుర్తించటం జరిగింది. ఇందులో భాగంగా బుధవారం 20మంది, గురువారం 16మందికి ఓటు హక్కు వినియోగించుకోనే అవకాశం కల్పించారు. ఇందులో బాగంగా స్దానిక ఎన్నికల నిర్వహణ అధికారులు అర్‌ఓలు గుర్తించిన వారి ఇళ్లవద్దకే వెళ్లి వారికి పోస్టల్ బ్యాలెట్‌లను అందజేసారు. బుధవారం నాటికి 20మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవటం జరిగింది.



## డ్వాక్రా సంఘాలకు రూ. 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు

### - ఉచిత బస్సు ప్రయాణం
### - అందుబాటులో ఉండే వ్యక్తి జీ.వీని గెలిపించండి:గోనుగుంట్ల లీలావతి

**వినుకొండ,మే8,ప్రభాతవార్త**
ఔ తెదేపా అధినేత, మాజీ సీఎం చంద్రబాబునాయుడు అందించబోతున్న సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంటిలో సంక్షేమ కాంతులు నింపబోతున్నారని వినుకొండ కూటమి అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు సతీమణి గోనుగుంట్ల లీలావతి అన్నారు. ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 25వ వార్డుతోపాటు తదితర వార్డుల్లో లీలావతి బుధవారం పర్యటించారు. వార్డుల్లోని ప్రతి ఇంటింటికి వెళ్లి కూటమి అభ్యర్థులు జీ.వీ, కృష్ణదేవరాయులుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం వస్తే డ్వాక్రా సంఘాలకు రూ. 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రతి సామాజిక వర్గం సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా చేసుకొని చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ పథకాలు ప్రవేశపెట్టారని చెప్పారు. తాము అధికారంలో ఉన్నా లేకున్నా వినుకొండ నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు నిత్యం అందుబాటు ఉన్నామన్నారు. బొల్లా ఎమ్మెల్యే అయిన తరువాత నియోజకవర్గంలో ఒక్క పేదవానికైనా సాయం చేశాడా అని ప్రశ్నించారు. సమస్యలతో వస్తే అవమానించే దుర్మార్గపు వ్యక్తిత్వం గల బొల్లాకు మరోసారి ఓటు వేస్తే నియోజకవర్గాన్ని అక్రమాలకు అడ్డాగా మార్చేస్తాడని ప్రజలు కూటమికి మద్దతుగా నిలవాలని కోరారు.



## రోడ్డు ప్రమాదంలో కుటుంబం బలి!

ట్రక్కు డ్రైవర్ చేసిన ఘోరతప్పిదానికి ఓ కుటుంబం బలైంది. ఈ ఘటన రాజస్థాన్ రాష్ట్రంలో ఆదివారం చోటుచేసుకోగా.. తాజాగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఓ కుటుంబం సికార్ జిల్లా నుంచి రణతంబోర్‌లోని త్రినేత్ర గణేష్ ఆలయానికి కారు బయల్దేరింది. ఈ క్రమంలో వీరు ప్రయాణిస్తున్న కారు బనాస్‌నది వంతెన సమీపంలో ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్ వైపెకిరాగానే ఓట్రక్కు బలంగా ఢీకొట్టింది. ముందుకువెళ్తున్న ఓ ట్రక్కు ఒక్కసారిగా రాంగ్ యూటర్న్ తీసుకోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు అక్కడిక్కడే మరణించారు.

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM


## దేశంలో కరోనా తాజా కేసులు-118

భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 118 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,38,066కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,45,03,660మంది కోలుకోగా 810 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,596కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

9-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 99 పేజీలు: 12 వెల: 6.50



ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు కోసం

బాబును మళ్ళీ రప్పిద్దాం

Issued by Telugu Desam Party

# 'దక్షిణాది వారు ఆఫ్రికన్లలా కన్పిస్తార్ను

## మరో వివాదంలో శామ్ పిట్రోడా



**న్యూఢిల్లీ,మే 8:** భారత్‌లో భిన్నత్వంపై కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి తెరలేపాయి. దక్షిణాది వాళ్ల ఆఫ్రికన్లలా, తూర్పు భారతీయులు చైనీయుల మాదిరిగా కన్పిస్తారని ఆయన అన్నారు.లోక్‌సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా వ్యాఖ్యలు హస్తం పార్టీకి తలనొప్పిగా మారుతున్నాయి. ఇటీవల వారత్వం 'పన్ను'పై మాట్లాడి వివాదంలో చిక్కుకున్న ఆయన.. అది సద్దుమణగక ముందే కొత్త దుమారానికి తెర లేపారు. భారత్‌ను విభిన్న దేశంగా అభివర్ణించే క్రమంలో ఆయన చెప్పిన పోలికలు వివాదస్పద మయ్యాయి. దీనిపై బిజెపి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆయన జాతి వివక్షకు పాల్పడుతున్నారని దుయ్యబట్టింది.'ది స్టేట్స్‌మన్' పత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో భారత ప్రజాస్వామ్యం, భిన్నత్వం గురించి ఆయన మాట్లాడారు.'లౌకిక దేశాన్ని సాధించడం కోసం మన స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటిషర్లతో పోరాడారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్యానికి మన దేశమే ఉత్తమ నిదర్శనం. మనది వైవిధ్యమైన దేశం. తూర్పునఉన్న ప్రజలు చైనీయుల్లా.. పశ్చిమ వాసులు అరబ్బులుగా కన్పిస్తారు. ఇక ఉత్తరాది వాళ్ల శ్వేతజాతీయులుగా.. దక్షిణాది వాళ్ల ఆఫ్రికన్ల మాదిరిగా ఉంటారు. ఇవన్నీ ఎలా ఉన్నా.. మనమంతా సోదర సోదరీమణులమే.. భాషలు, మతాలు, సంప్రదాయాలు, పరస్పరం గౌరవించుకుంటాం. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మన మూలాల్లో పాతుకుపోయాయి' అని అన్నారు. అయితే, భారతీయుల రూపురేఖలపై శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు తాజా వివాదానికి తెరలేపాయి.



## ట్రంప్‌తో ఏకాంతంగా గడిపా..

### కోర్టులో శృంగార తార సాక్ష్యం

**వాషింగ్టన్, మే 8:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఏకాంతంగా గడిపానని శృంగార తార స్టార్మీ డేనియల్ పేర్కొన్నారు. ఈ విషయంపై బహిరంగంగా మాట్లాడకుండా ఉండేందుకు తనకు డబ్బులుకూడా ముట్టచెప్పారన్నారు. అధ్యక్ష ఎన్నికల సమయంలో తనపై వ్యతిరేకంగా మాట్లాడకుండా అడ్డుకోవడానికి ట్రంప్ అడ్డదారులు తొక్కారనే ఆరోపణలపై విచారణ జరుగుతోన్న క్రమంలో న్యూయార్క్ కోర్టులో ఆమె వాంగ్మూలం ఇచ్చారు. 2006లో జరిగిన ఓ గోల్ఫ్ టోర్నమెంట్‌లో ట్రంప్‌ను తొలిసారి కలిశా. ఆ తర్వాత ఓ బాడీగార్డ్ ద్వారా నన్ను డిన్నర్‌కు ఆహ్వానించారు. అనంతరం హోటల్ సూట్‌కు తీసుకెళ్లారు. ఆయన ఉద్దేశం ఏంటో అర్థమైంది. అక్కడ ఇద్దరం ఏకాంతంగా గడిపాం. ఆ తర్వాత పలుమార్లు భేటీ అయినప్పటికీ సన్నిహితంగా మెలగలేదు. మా సంబంధం గురించి ఎంతో మందికి తెలుసు అని డేనియల్ వివరించారు.

2011లో ఓ బ్లాగ్ ద్వారా ఈ విషయం బయటకు వచ్చిందని, 2016 ఎన్నికల సమయంలో 1,30,000 డాలర్ల మొత్తాన్ని ట్రంప్ న్యాయవాది మైఖేల్ కోహెన్ నుంచి స్వీకరించానని శృంగారతార తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. అయితే ట్రంప్ నుంచి డబ్బులు వసూలు చేయడం తన ఉద్దేశం కాదన్నారు. ఆమె చేసిన ఆరోపణలను ట్రంప్ తరఫున న్యాయవాదులు తోసిపుచ్చారు. కేవలం డబ్బుల కోసమే మాజీ అధ్యక్షుడిపై ఆమె తప్పుడు ఆరోపణలు చేస్తోందని వాదించారు. ఆ సమయంలో మాజీ అధ్యక్షుడు కూడా కోర్టు రూమ్‌లోనే ఉన్నారు.

## బిజెపి చీఫ్ జెపి నడ్డాకు

# బెంగళూరు పోలీసులు సమన్లు!

**బెంగళూరు, మే 8:** ఎన్నికల సీజన్‌లో వివాదాస్పద వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టి వైరల్‌చేయడం వంటి వాటికి కర్నాటక పోలీసులుచెక్‌పెట్టారు. తాజాగా భారతీయ జనతాపార్టీ చీఫ్ జెపినడ్డా, ఆ పార్టీ ఐటిసెల్‌చీఫ్ అమిత్‌మాలవీయలకు కర్ణాటక పోలీసులు సమన్లు జారీచేసారు. వారం రోజులలోపు తమ ముందుకు హాజరుకావాలని కోరుతూ సమన్లు జారీఅయ్యాయి. అంతే కాకుండా హైగ్రౌండ్స్ పోలీస్‌స్టేషన్‌లో ఇందుకు సంబంధించి ఎఫ్ఐఆర్ కూడా నమోదుచేసారు. వివాదాసప్పద పోస్టులో ఒక విడియో కూడా ఉంది. ఆ విడియోలు కాంగ్రెస్ పార్టీముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు సానుకూలంగా ఉందని, ఎస్సీఎస్టీ ఇతర ఒబిసిలనుంచి రిజర్వేషన్లు తీసుకుని ముస్లింలకు ఇచ్చే కుట్రలుచేస్తోందని అన్నారు. ఇదే ఆరోపణను బిజెపికిచెందిన అనేక మంది సీనియర్ నాయకులు కూడా అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ కూడా గత కొన్నిరోజులుగా ఇదే ప్రస్తావనకు తెచ్చారు. కర్ణాటక ఎన్నికల సిఇఒ ఇందుకు సంబంధించి ఆపోస్టును వెంటనే తొలగించాలని రాష్ట్ర బిజెపి యూనిట్‌కు ఆదేశాలిచ్చారు. అయినా కూడా ఆచరణలోకి రాకపోవడంతో ఎన్నికల సంఘం సోషల్‌మీడియా దిగ్గజం ఎక్స్‌కు నోటీసులు జారీచేసి వెంటనే తొలగించాలని ఆదేశించింది. ఈ పోస్టు న్యాయపరమైన నిబంధనలు, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిందని ఎక్స్‌కు పంపించిన నోటీస్‌లో వెల్లడించింది. ఇందుకు సంబంధించి ఎఫ్ఐఆర్ ఇప్పటికే రిజిస్టరు అయిందని, అంతేకాకుండా కర్ణాటక సిఇఒ కూడా సైబర్‌క్రైమ్ డివిజన్ బెంగళూరుల నుంచి ఈనెల ఐదవ తేదీ ఈ అభ్యంతరకర పోస్టు తొలగించాలనికూడా ఆదేశాలిచ్చారని కోరారు. ఐటిచట్టంపరిధిలో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని నోటీసులో వెల్లడించారు. అయినా కూడా ఈపోస్టును ఇప్పటికీ తొలగించలేదని ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. అయితే తాజాగా ఈ పోస్టును చూడాలని ప్రయత్నిస్తేమాత్రం పేజ్



అందుబాటులో లేదని, ఎర్రర్ సందేశం వస్తోందని సైబర్‌క్రైమ్‌పోలీసులు గుర్తించారు. అయినా కూడా నడ్డా, ఐటివిభాగం చీఫ్‌లకు సమన్లు జారీచేసి వారంరోజుల్లోపు తమముందు హాజరుకావాలని పేర్కొనడంతో ఇపుడు కాంగ్రెస్, బిజెపిలమధ్య సోషల్‌మీడియా వార్ పతాకస్థాయికి చేరుకున్నది.

# కొవిషీల్డ్ వ్యాక్సిన్‌ను రద్దు చేసిన ఆస్ట్రాజెనెకా!



**లండన్, మే 8:** ప్రపంచ వ్యాప్తంగా ఆస్ట్రాజెనెకా సంస్థ తయారుచేసిన కొవిషీల్డ్ వ్యాక్సిన్‌ను మార్కెట్ నుంచి తొలగిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. కొన్ని వాణిజ్య కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ తెలిపింది.టీకా తీసుకున్న వారిలో థ్రోంబోసైటోపెనియా సిండ్రోమ్ (టీటీఎస్) కారణంగా చాలా అరుదుగా థ్రోంబోసిస్ అనే అనారోగ్య సమస్యలు వస్తున్నట్లు కంపెనీ అంగీకరించింది. కొన్ని మీడియా నివేదికల ప్రకారం టీకా తీసుకున్న వారిలో చాలా అరుదుగా రక్తం గడ్డకట్టడం, ప్లేట్‌లెట్‌కౌంట్ తగ్గపోవడం వంటి దుష్ప్రభావాలు ఏర్పడుతున్నాయని గుర్తించారు. ఈ మేరకు సంస్థ వీటిని ధ్రువపరుస్తూ యూకే కోర్టులో పత్రాలనుఅందజేసింది. అనంతరం ఆస్ట్రాజెనెకా తనకొవిడ్ వ్యాక్సిన్‌ను ప్రపంచ వ్యాప్తంగా ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. కొత్తకొవిడ్ వేరియంట్‌లతో పోరాడే వ్యాక్సిన్‌ను ఇకపై సంస్థ తయారు చేయదని, దానికి సంబంధించిన డ్రగ్‌ను సరఫరా చేయదని సంస్థ స్పష్టం చేసింది. ఐరోపాలో సరఫరా చేస్తున్న కొవిడ్ వ్యాక్సిన్ వాక్స్‌జెవ్రియా మార్కెటింగ్ తొలగిస్తున్నట్లు చెప్పింది. అధిక సరఫరా వల్ల దీనికి డిమాండ్ తగ్గిందని పేర్కొంది. ఇకపై ఈ వ్యాక్సిన్ ఉత్పత్తి జరగదని వివరించింది.వ్యాక్సిన్‌ను రూపొందించడానికి గతంలో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఆస్ట్రాజెనెకా ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. యూకే ఆధారిత ఫార్మా కంపెనీ కూడా ప్రపంచ వ్యాప్తంగా కొవిషీల్డ్ అందించేందుకు పరస్పరం ఒప్పందం చేసుకున్నాయి. అయితే తాజా నిర్ణయంతో ఆ ఒప్పందాలు రద్దయినట్లు తెలిసింది. యూకేకు చెందిన జామీ స్కాట్ అనే వ్యక్తి 2021లో కొవిషీల్డ్ టీకా వేయించుకున్నాడు. అప్పటి నుంచి నిత్యం అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. పూర్తి వైద్యపరీక్షలు చేసిన అనంతరం తన శరీరంలో రక్తం గడ్డకడుతుందని వైద్యులు గుర్తించారు. అయితే టీకా వేయించినప్పటి నుంచి ఈ సమస్య ఉండడంతో తన అనారోగ్యానికి అదే కారణమని అనుమానం వ్యక్తం చేశారు. మరిన్ని వైద్యపరీక్షలు చేసినతర్వాత తన పరిస్థితికి టీకా కారణమని నిర్ధారణ అయింది. తాను థ్రోంబోసైటోపెనియా, థ్రాంబోసిస్ బారిన పడినట్లు తేలింది. దాంతో యూకే కోర్టులో దావా వేశారు. తాజాగా కంపెనీ వివరణఇస్తూ చాలాఅరుదుగా ఇలాంటి అవకాశం ఉందని అంగీకరించింది.

## జూన్ 4న దేశంలో తొలి ప్రైవేటు రైలు!

**తిరువనంతపురం,మే 8:**దేశంలో తొలి ప్రైవేట్ రైలు సర్వీసు జూన్ 4నుంచి కేరళలోని తిరువనంతపురం నుంచి గోవా మార్గంలో రాకపోకలు ప్రారంభించనుంది. ఎస్ఆర్ఎంపీఆర్ గ్లోబల్ రైల్వేస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ రైలు సర్వీసును నిర్వహించనుంది. ఈ రైలు ప్రధానలక్ష్యం పర్యాటకులను ఆకర్షించడం. భారత్ గౌరవయాత్ర ప్రాజెక్టులో భాగంగా భారతీయ రైల్వే,ప్రిన్సి వరల్ట్ ట్రావెల్స్ లిమిటెడ్ సంయుక్త సహకారంతో ఈ ప్రైవేటు రైలు సర్వీసును నిర్వహించనున్నారు. తిరువనంతపురం నుంచి గోవా మార్గంలో త్రివేద్రం, కొల్లాం, కొట్టయం, ఎర్నాకులం, త్రిస్సూర్, కోజికోడ్,కన్నూర్,కాసర్‌గోడ్‌సహా పలు స్టేషన్లలో రైలును ఆపుతారు. ఇందులో ఏకకాలంలో 750 మంది ప్రయాణం చేయొచ్చు. 2 స్లీపర్‌క్లాస్ కోచ్‌లు, 11 థర్డ్‌క్లాస్ ఏసీ కోచ్‌లు, 2సెకండ్‌క్లాస్ ఏసీ కోచ్‌లు ఉన్నాయి. వైద్యనిపుణులు సహా మొత్తం 60మంది సిబ్బంది అందుబాటులో ఉంటారు.

## ప్రజ్వల్ వీడియోల స్టోరీకి డైరెక్టర్, ప్రొడ్యూసర్ కుమారస్వామే

### కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్



**బెంగళూరు, మే 8:** హాసన ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించిన అశ్లీల వీడియోల వ్యవహారంలో తనపై వచ్చిన ఆరోపణలను కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్ తోసిపుచ్చారు. ఆ దృశ్యాలు వైరల్ ఆకవడం వెనుక ఉన్నది ప్రజ్వల్ బాబాయ్, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామే అని ఆరోపించారు. ఆయన బ్లాక్ మెయిలింగ్ కింగ్ అని ఈ మొత్తం స్టోరికి డైరెక్టర్, ప్రొడ్యూసర్, ప్రధాన పాత్రధారి ఆయనే అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ పెన్‌డ్రైవ్ వ్యవహారంగురించి కుమారస్వామికి మొత్తం తెలుసు. దీనిపై కొందరు ఇప్పటికే మాట్లాడుతున్నారు. కుమారస్వామి నా రాజీనామా అడుగుతున్నారు. వక్కళిగల నాయకత్వం కోసం పోటీ ఉన్నట్లు కనిపిస్తోంది. ఆయన కోరుకున్నట్లుగా నన్ను రాజీనామా చేయనివ్వండి అని ఎద్దేవా చేశారు. రాజకీయంగా ఒకరి తర్వాత ఒకరిని తొక్కేయడం ఆయన పని. ఆయన బ్లాక్‌మెయిలింగ్ కింగ్. అధికారులు, రాజకీయనాయకులతో సహా అందరినీ బెదిరిస్తుంటారు. ఆయన పని చేసుకోనివ్వండి. సమయం వస్తుంది. అప్పుడు అన్నింటిని అసెంబ్లీలో చర్చిద్దాం అనిఅన్నారు. ఈ వ్యవహారంలో తనపేరు, తన తండ్రి దేవెగౌడ పేరు లాగొద్దని, రేవణ్ణ కుటుంబం వేరని ఇదివరకు కుమారస్వామి వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై డికె స్పందిస్తూ మరి అలాంటప్పుడు ఆయన ఎందుకు ఆందోళన చెందుతున్నారు. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, దోషులకు శిక్ష పడాలని చెప్పిన ఆయన ఎందుకు మాట్లాడుతున్నారు అని ప్రశ్నించారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ కుమారస్వామి రాష్ట్రంలో తొలివిడత ఎన్నికలకు ముందు హాసన, బెంగళూరు గ్రామీణ నియోజకవర్గాలతో పాటు రాష్ట్రమంతటా అశ్లీల వీడియోలు విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రణాళిక సిద్ధం చేసుకుందని నిందించారు. ఇందులోభాగంగా 25 వేలకు పైగా పెన్‌డ్రైవ్‌లను ఉప ముఖ్యమంత్రి శివకుమార్ సూచనతో కార్యకర్తలు పంపిణీ చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనతో పనిచేసే సిట్‌నురద్దు చేసి సిబిఐ ద్వారా ఈ కేసును విచారించాలని డిమాండ్ చేశారు.

# 'పోల్' పదనిసలు

## 72 యేళ్లలో హిమాచల్ నుంచి కేవలం ముగ్గురుమహిళలే లోక్‌సభకు!

### ఈముగ్గురు రాయల్ కుటుంబాలకు చెందినవారే



**సిమ్లా, మే 8:** హిమాచల్‌నుంచి లోక్‌సభకు గడచిన 72 ఏళ్ల ఎన్నికల చరిత్రను చూస్తే కేవలం ముగ్గురు మాత్రమేమహిళలు ఎన్నికయ్యారు. ఈసారి ఇద్దరు బరిలో నిలిచారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్లలో 49శాతం మంది మహిళలే ఉన్నారు. గతంలో రాజ్‌కుమారి అమృత్‌కౌర్, చంద్రేశ్‌కుమారి, ప్రతిభాసింగ్ ఈముగ్గురే ఇప్పటివరకూ లోక్‌సభకు హిమాచల్‌నుంచి ప్రాతినిధ్యం వహించారు. అయితే ఈముగ్గురు కూడా రాయల్ కుటుంబానికిచెందినవారే. రాష్ట్రంలోని నాలుగు లోక్‌సభ స్థానాలకుగాను జూన్ ఒకటవ తేదీ ఎన్నికలు జరగనున్నాయి. బిజెపి, బిఎస్‌పి పార్టీలు రెండూ కూడా మహిళా అభ్యర్థులను బరిలోకి దించాయి. మండి నుంచి బాలివుడ్‌నటి కంగనా రనౌత్ పోటీచేస్తుంటే బిఎస్‌పి టికెట్‌పై కాంగ్రెస్‌నుంచి రేఖారాణి పోటీచేస్తున్నారు. 49శాతం మంది ఓటర్లున్నా ఆ నిష్పత్తిమేరకు మహిళాప్రాతినిధ్యం లేదని చరిత్రపరిశోధకులు చెపుతున్నారు. హిమాచల్‌లో రాజకీయ పార్టీలు కూడా చట్టసభల్లోకి మహిళలనుప్రోత్సహించడంలేదని పరిశీలకుల అంచనా. మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పార్టీలు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళుతున్నాయే కానీ చట్టసభల్లో వీరిప్రాతినిధ్యం పెంచేవిధంగా కృషిజరగడంలేదన్నది చరిత్ర కారుల అంచనా. అంతేకాకుండా పురుషుల ఓట్లకంటేమ మహిళల ఓట్లే అత్యధికంగా పోల్ అవుతున్నాయి. దీన్నిబట్టిచూస్తే మహిళా ఓటర్లలో చైతన్యం పెరుగుతున్నదని తెలుస్తోంది. మొత్తంగాచూస్తే ఈసారి హిమాచల్ ఎంపి స్థానాల్లో కేవలం ఇద్దరు మాత్రమే పోటీపడుతున్నారు. బిజెపి అభ్యర్థి కంగనా రనౌత్‌చేసే వివాదాస్పద వ్యాఖ్యలకు ఇపుడు బిజెపి హైకమాండ్ తలపట్టుకుంటున్నది.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించితే

# మేం మద్దతిస్తాం: జెజెపి



**చండీఘర్, మే 8:** హర్యానాలోని నాయిబ్‌సింగ్‌సైనీ ప్రభుత్వం మెజార్టీ కోల్పోయిందని, తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని హర్యానా కాంగ్రెస్ పార్టీ డిమాండ్‌చేసింది. ముందురోజు హర్యానాలోని నాయిబ్‌సింగ్ సైనీ ప్రభుత్వానికిముగ్గురు స్వతంత్రులు మద్దతు ఉపసంహరించడంతో మెజార్టీలో ఉన్నప్రభుత్వం మైనార్టీలో పడింది. అంతకుముందు జన్‌నాయక్ జనతాపార్టీకూడా హర్యానా ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకుంది. పార్లమెంటు ఎన్నికల వేళ హర్యానా ప్రభుత్వంలో ఏర్పడిన సంక్షోభం ఒకవిధంగా బిజెపికి తలనొప్పిగానే మారిందని భావించవచ్చు. జెజెపి నాయకుడు దుష్యంత్‌చౌతాలా మాట్లాడుతూ విపక్షనేత భూపేందర్‌సింగ్ హుడా ప్రస్తుత గణాంకాలప్రకారం ప్రభుత్వాన్ని గద్దెదించాలని ప్రయత్నిస్తే అందుకు మేం సంపూర్ణమద్దతునిస్తామని ప్రకటించారు. ఇక హర్యానాలోప్రభుత్వాన్ని గద్దెదించే అంశంపై కాంగ్రెస్ పార్టీయే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చౌతాలా అన్నారు. హర్యానా సీఎం నాయబ్‌సింగ్‌సైనీ స్వతంత్రుల మద్దతు ఉపసంహరణపై సిర్సాలో మీడియాతోమాట్లాడుతూ తమ ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏమీలేదని, ప్రభుత్వం చిక్కుల్లో లేనేలేదని స్పష్టంచేసారు. అయితే కాంగ్రెస్‌చీఫ్ ఉదయ్‌భాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం మైనార్టీలో ఉందని, ఇక ఆప్రభుత్వం కొనసాగేవీలులేదని, అందువల్లనే ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్‌చేయాలనిగవర్నర్‌కు లేఖరాస్తామని స్పష్టంచేసారు. అదేవిధంగా జెజెపికూడా ప్రభుత్వాన్ని డిస్మిస్‌చేయాలని లేఖరాయాలని సూచించారు. ఐఎన్ఎల్‌డి అభయ్‌సింగ్ చౌతాలా, స్వతంత్ర ఎమ్మెల్యే బాల్‌రాజ్ కుందులు కూడా ఇదేవిధంగా గవర్నర్‌కు లేఖలు రాస్తారన్నారు. ముగ్గురు స్వతంత్రులు తమ మద్దతును ఉపసంహరించుకుంటున్నట్లు ఇప్పటికే గవర్నర్‌కు లేఖరాసారని పిసిసిచీఫ్ అన్నారు. అయితే బిజెపి కథనం మరోలా ఉంది. సైనీ ప్రభుత్వం గత మార్చి 13వ తేదీ విశ్వాసపరీక్షలో నెగ్గిందని, సభలోమెజార్టీ నిరూపించుకోవాలనిపిస్తే మళ్లీ నిరూపించు కుంటుందని, నెగ్గితీరుతుందని బిజెపి ఎమ్మెల్యే జవహర్ యాదవ్ అన్నారు. ప్రభుత్వానికిమరో ఇద్దరుమద్దతు ఉన్నప్పటికీ మరో ఇద్దరు మద్దతు ఉంటేనేమెజార్టీ మార్కు దాటుతుంది. ప్రస్తుతం సభలో 88 మంది సభ్యులుంటే మెజార్టీ మార్కు 44 అవసరం అవుతుంది. ప్రస్తుత సభలో బిజెపికి 40 మంది ఎమ్మెల్యేలుంటే కాంగ్రెస్‌కు 30 మంది, జెజెపికి పది మంది సభలో ఉన్నారు. అవిశ్వాస పరీక్షకు తీర్మానం పెడితే బిజెపి అవసరమైతే జెజెపి ఎమ్మెల్యేలను హాజరుకావద్దని విజ్ఞప్తి చేసే అవకాశం ఉంది. కురుక్షేత్రనుంచి ఎంపిగా ఎన్నికైన సైనీ ఇపుడు కర్నాల్ అసెంబ్లీనుంచి ఉప ఎన్నికలో ఎన్నికవుతారు. ఆయన ఎన్నికయితే అసెంబ్లీలోబిజెపి బలం 41కి పెరుగుతుంది.

## 14న మోడీ వారణాసిలో నామినేషన్

### ముందురోజు నగరంలో భారీ ర్యాలీ

**న్యూఢిల్లీ, మే 8:** ప్రధాని నరేంద్రమోడీ తాను పోటీచేసే వారణాసి నియోజకవర్గంలో ఈనెల 14వ తేదీ నామినేషన్ దాఖలుచేస్తారని బిజెపి నగరఅధనయక్షుడు విద్యాసాగర్‌రాయ్ తెలిపారు. నామినేషన్‌కు ముందురోజు మోడీ నియోజకవర్గంలో 13వ తేదీ రోడ్‌షో కూడా నిర్వహిస్తారని అందుకు సంబంధించిన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నట్లు ఆయన తెలిపారు. రోడ్‌షో రూటును కూడా ఖరారుచేసామని ఆమార్గంలోనేమోడీ రోడ్‌షో జరుగుతుందన్నారు. 14వ తేదీ నామినేషన్ దాఖలుచేసిన తర్వాత వారణాసిలోకూడా మోడీ ప్రసంగిస్తారని చెప్పారు. 2019 ఎన్నికల్లోప్రధానిమోడీ 6,74,664 ఓట్లు అంటే 63.62శాతం ఓట్లు సాధించారు. ఆయన సమీప ప్రత్యర్థిసమాజ్‌వాదిపార్టీనుంచి పోటీచేసిన అభ్యర్థి షాలినీ యాదవ్‌కు 1,95,159 ఓట్లు లభించాయి. అంటే 18.40శాతం ఓట్లు పోల్ అయ్యాయి. కాంగ్రెస్‌నుంచి పోటీచేసిన అజయ్‌రాయ్‌మూడోస్థానంలో నిలిచారు. ఆయనకు 1,52,548 ఓట్లు వచ్చాయి. అంటే మొత్తం ఓట్లలో 14.38 శాతం అజయ్‌రాయ్‌కు లభించాయి. ఈసారి కూడా కాంగ్రెస్ పార్టీయుపి కాంగ్రెస్ చీఫ్ అజయ్‌రాయ్‌నే బరిలోకి దించింది. బిఎస్‌పి నుంచి అథర్‌జమాల్ లారిపోటీచేస్తున్నారు.

## ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక అదనపు ఓపిఓను కేటాయించండి

**అనంతపురం న్యూటౌన్, మే 8 ప్రభాతవార్త** ప్రతి పోలింగ్ కేంద్రానికి అదనపు మరో ఓపిఓను అదనంగా నియమించాలని అత్యవసర సమయంలో వేసవి కాలం, పోలింగ్ అధికారుల ఇతర అవసరాలకోసం రిలీవర్‌గా వీరు ఉపయోగపడతారని ప్రధాన ఎన్నికల అధికారికి నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దాదాపు 48 గంటల సమయం పోలింగ్ విధుల్లో కొనసాగే క్రమంలో వేసవి కాలం, అనారోగ్యం,

ఇతర అవసరాల కోసం రిలీవర్‌ను కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్‌కు ఒకే సమయంలో జరగడం ఉద్యోగులకు కొంత ఒత్తిడి ఉంటుంది అని ఈ క్రమంలో అదనంగా ఒక ఓపిఓను కేటాయించి ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరగడానికి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

## రైల్వే పాఠశాల ప్రధానోపాధ్యాయుని పోస్టుకు దరఖాస్తు ఆహ్వానం

**గుంతకల్లు రైల్వే, మే 8 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న గుంతకల్లులోని చందమామ (సౌత్) ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయుని పోస్టుకు అర్హులైన అభ్యర్థుళ న ఉంచి దరఖాస్తులను ఆహ్వానిస్తు సంఘం పాఠశాల కార్యదర్శి నురూప్ సింగ్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఏదేని విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పట్టభద్రులు (పోస్టు గ్రాడ్యుయేషన్), రెగ్యులర్ విధానంలో బిఇడి విద్యార్హత గల అభ్యర్థులు అర్హులు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామని ఆమె నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. వీటితోపాటు ఈ ఏడాది ఏప్రిల్ 30 నాటికి 15 సంవత్సరాల ప్రధానో పాధ్యాయిని/సహాయ ప్రధాన ఉపాధ్యాయినిగా అనుభవం కలిగి ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషలతోపాటు కంప్యూటర్ నాలెడ్జ కలగి ఉండాలని అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 25లోగా పాఠశాల కార్యదర్శి, రైల్వే చందమామ ప్రాథమిక పాఠశాల, సైత్ కాలనీ, అరవింద్ నగర్, గుంతకల్లు 515801 చిరునామాకు పంప వలసిందిగా ఆమే తమ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులకు వ్రాంత పరీక్ష (ఉత్తీర్ణులైన వారికి), మౌఖి పరీక్షలు నిర్వహిస్తామని తుది నిర్ణయం సెలక్షన్ కమిటిదేనని ఆమె తమ క్రటనలో స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా టిడిపిలో చేరిన 23 వైఎస్సార్సీ కుటుంబాలు

**కళ్యాణదుర్గం టౌన్, మే 8 ప్రభాతవార్త** కళ్యాణదుర్గం మున్సిపాలిటీకి వైసీపీకి చెందిన ఎలుగు కుటుంబం శ్రీనివాసులు, గోవింద, తిప్పేస్వామి, తిమ్మరాజు, భాస్కర్, గణేష్, ప్రశాంత్, కార్తిక్, చిదానంద, తిమ్మరాజు, ఆనంద్, రాజు, శశికల, లక్ష్మిదేవి, శాంతి, నాగేంద్ర, నాగవేణి, ఆదిలక్ష్మి, మంజునాథ్, తరుణ్‌సాయి, ఫజల్, గణేష్, అరుణ కుటుంబాలు కళ్యాణదుర్గం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో టిడిపి ఎ మ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా వైసీపీకి రాజీనామా చేసి కళ్యాణదుర్గం తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీలో చేరారు.



రామకుప్పంలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

# అవినీతి ప్రభుత్వం పోవాలి ప్రజాప్రభుత్వం రావాలి

**- చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి**

**కుప్పం, మే 8 ప్రభాతవార్త** రాష్ట్రంలో ఉన్న అవినీతి ప్రభుత్వం పోవాలని ప్రజాప్రభుత్వం రావాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా బుధవారం రామకుప్పం పట్టణం, బందార్లపల్లి, పెద్దగరిగపల్లి, పల్లికుప్పం, పిఎంకె తాండా, కుప్పం మండలం కంగుంది, దాసేగానూరు, తంబిగానిపల్లి తదితర 14 గ్రామాల్లో ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్దే తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ధ్యేయమన్నారు. తమ జెండాలు వేరైనా అజెండా ఒక్కటే అన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలన అంధకారం నుంచి ఆంధ్రులు బయటకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఐదేళ్ల పాలనలో వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రజలకు చుక్కలు చూపించిందని విమర్శించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం, గంజాయిమయం చేశారన్నారు. మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో చివరకు స్మశాన భూములను సైతం వదలక కబ్జాలు చేశారని విమర్శించారు. వైఎస్సార్సీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం భూకబ్జాలకోసమేనని, ప్రజల భూములు తీసుకునే హక్కు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలో వచ్చి ప్రజల జీవితాలు నాశనం చేశారన్నారు. ప్రజలు చేయిచేయి కలిపి ప్రజల ప్రభుత్వం తేవాలని కోరారు. గతంలో చం ద్రబాబు ముస్లింల కోసం అనేక పథకాలు అమలు చేశారని మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.

**చంద్రబాబు బ్రతికేది ప్రజల కోసమే :** ప్రజల కోసమే చంద్రబాబునాయుడు బ్రతుకుతున్నారని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయాలనేదే ఆయన తపన అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. అలాంటి సమయంలో కూడా చంద్రబాబును చూసి రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చాయన్నారు. ప్రతి జిల్లాను ఓ హబ్‌గా తయారు చేయాలని చంద్రబాబు ఆలోచించారన్నారు. తద్వారా భూముల విలువ పెరిగి ప్రజలు సంతోషంగా ఉంటారని భావించారన్నారు. అయితే వైఎస్సార్సీ రాక్షస ప్రభుత్వం వచ్చాక వారి అరాచకాలు భరించలేక పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని విమర్శించారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టినా ఒక్కటికూడా నిరూపించలేకపోయారన్నారు. 53 రోజులు తాను బయటకు వచ్చి పోరాటం చేశానన్నారు.

## జగన్‌రెడ్డిని అధికారంలో నుంచి దించుతాం

**- మే 13న సామాజిక విప్లవం చూస్తారు - రాష్ట్ర పెన్షనర్స్ పార్టీ**




మాట్లాడుతున్న దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, మే 8 ప్రభాతవార్త** ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక వర్గం ఆగ్రహం ఎలా ఉంటుందో.. జూన్ 4వ తేది వచ్చే ఫలితాలు చూసి సీఎం జగన్‌కు తెలిసి వస్తుందని ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ పార్టీ అధ్యక్షులు సుబ్బరాయన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ పార్టీ చేపట్టిన సుదీర్ఘ యాత్ర బుధశారంతో ముగిసింది. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని డిసెంబర్ 17వ అనంతపురం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా సాగింది. 4700 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న తర్వాత ఈ యాత్ర అనంత పురంలోనే ముగిసింది. ఈ సందర్భంగా హోటల్ మాసినేనిలో వారు సమావేశమయ్యారు. అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్‌ను గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమ మద్దతు దగ్గుపాటికి ఉంటుందని, ఆయన అనంతపురం నగరంలో మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సుబ్బరాయన్ మాట్లాడుతూ.. ఉద్యోగులకు ఎంతో మేలు చేసిన చంద్రబాబును కాదని, గత ఎన్నికల్లో జగన్‌ను గెలిపించుకున్నందుకు తాము ఎన్నో ఇబ్బందులు పడ్డామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సమయానికి పింఛను, ఆర్థిక ప్రయోజనాలను చంద్రబాబు అందించారని, ఈసారి ఆయనకే మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఉద్యోగులు, పింఛనుదారుల సమస్యలపై ప్రశ్నించేందుకే ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ స్థాపించామన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఏనాడూ ఒకటో తేదిన పింఛను ఇవ్వలేదన్నారు.

## ఎన్నికల బడ్జెట్ నిధులు ముందుగానే ఇవ్వాలి:

**గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం డిమాండ్**

**విజయవాడ, మే 8, ప్రభాత'వార్త' :** 2024 సాధారణ ఎన్నికల్లో పోలింగ్ బూతులు వద్ద టెంట్లు, కుర్చీలు, వాటర్, భోజన సదుపాయాలకు, ఇతర సదుపాయాలకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని అధికారుల ఆదేశాలిచ్చారే కానీ ఇప్పటివరకు ఎటువంటి బడ్జెట్ నిధులను విడుదల చేయాలేదని, ఆనిధులను వెంటనే విడుదల చేయాలని ఏపి రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం డిమాండ్ చేసింది. బుధవారం ఈ మేరకు సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు ఒక ప్రకటన విడుదల చేశారు. సదుపాయాలు కల్పించాలని ఆదేశాలిస్తున్న అధికారులు నిధుల విడుదల చేయలేదన్నారు. ఇలాగే ప్రతిసారి కింది స్థాయిలో వున్న విఆర్‌ఓలతో డబ్బులు ఖర్చు పెట్టిస్తున్నారే కానీ ఫండ్స్ మాత్రం ఇవ్వట్లేదన్నారు. అలాగే గత రెండు సంవత్సరాలుగా బిఎల్‌ఓలకు రావాల్సిన నిధులు కూడా ఇవ్వట్లేదన్నారు.

# 4 శాతం రిజర్వేషన్‌కు ఎలాంటి ఢోకా లేదు

- ఐదేళ్ల పాలనలో బిజెపితో అంటకాగింది జగనే - సిఎఎతోపాటు అనేక చట్టాలకు ఆయన మద్దతు పలికారు - మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్

**అనంతపురం అర్బన్, మే 8 ప్రభాతవార్త** ముస్లిం మైనార్టీలంతా టిడిపికి అండగా ఉన్నారన్న అక్కసుతో వైసీపీ వారిలో ఎన్డీయేకి వ్యతిరేకంగా విషపు బీజాలు నాటుతోందని మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధశారం అనంతపురం నగరంలోని టిడిపి అర్బన్ కార్యాలయంలో ఆయన మైనార్టీ నాయకులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్బాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాటు బిజెపితో అంటకాగి.. ఇప్పుడు టిడిపిపై విష ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. తనపై ఉన్న 32 కేసుల నుంచి తప్పించుకోవడానికి బిజెపి ఏం చెప్పినా వారు వంత పాడాలరన్నారు. పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)తోపాటు బిజెపి మైనార్టీలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన అనేక చట్టాలకు అడగకపోయినా మద్దతు తెలిపారు. ఎంపిలు మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డిలు ఈ చట్టాలకు వంతపాడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జగన్‌ను విశ్వసించవద్దని మైనార్టీ వర్గాలకు విజ్ఞప్తి చేస్తూ, రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధికి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నాయకత్వం ఎంతో అవసరమన్నారు. ముస్లిం రిజర్వేషన్లకు ఎలాంటి డోకా ఉండదని, ఈ రిజర్వేషన్లు కొనసాగు తాయని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్లు తీసేస్తారంటూ కొంత మంది వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. ముస్లింలకు మత ప్రాదికన రిజర్వేషన్లు ఇవ్వలేదని, పేదరికం, ఆర్థిక సామాజిక వెనుకబాటుతనం ప్రాతిపదికన రిజర్వేషన్లను ఇచ్చారని గుర్తు చేశారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ల అంశం ఆర్టికల్ 16 ప్రకారం రాష్ట్ర పరిధిలోనిదని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్లు నాడు చంద్రబాబు కాపాడారని స్పష్టం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే ముస్లిం రిజర్వేషన్లు న్యాయస్థానాల్లో ఉన్న అడ్డంకులను తొలగిస్తామని ఇగ్బాల్ హామీ ఇచ్చారు. అలాగే దుల్హాన్ పథకం, విదేశీ విద్య వంటి పథకాలకు మించిన పథకాలు వర్తింపజేస్తామని ఇప్పటికే హామీ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ నూర్ మహ్మద్, మాజీ జడ్పి ఛైర్మన్ చమన్‌సాబ్ తనయుడు డాక్టర్ ఉమర్, టిడిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సైఫుద్దీన్, మాజీ ఎంపిపి ఇస్మాయిల్, కార్పోరేటర్ జనబలం బాబా, ఐఎంఎం బాషా తదితరులు పాల్గొన్నారు.



నృత్యనీరాజనాలర్పిస్తున్న కళాకారిణులు

## అక్షయ తృతీయ సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం

**ఇంద్రకీలాద్రి, మే 8, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో అక్షయ తృతీయ సంధర్భంగా ఈనెల 10న శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు నిర్వహించే ఈ యాగంలో పాల్గొన దలచిన భక్తులు రు.1000 లు రుసుము చెల్లించి పాల్గొంటే వారికి శేషవస్త్రము, రవిక, పెద్దలడ్డు, చక్రపొంగలి, పులిహోర ప్రసాదములను అందిస్తామన్నారు. అలాగే 12వ తేదీన జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా ఉదయం 8.30 గంటలకు శ్రీ అమ్మవారి ఆలయం ఎదురుగా గల రావిచెట్టు వద్ద వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 5 గంటలకు నగరోత్సవం నిర్వహిస్తామనా న్నరు. ఈ నగరోత్సవం కనకదుర్గానటర్, కెనాల్‌రోడ్డు, వినాయకుని గుడి, రథం సెంటర్, దుర్గాఘాట్ రోడ్డు మీదుగా కొండపైకి చేరుతుందన్నారు. దుర్గమ్మను నృత్యనీరాజనంతో కళాకారులు అర్చించారు. బుధవారం ధర్మపథంలో భాగంగా జరిగిన నృత్య ప్రదర్శనలో విశాఖపట్నానికి చెందిన శ్రీసాయి నాట్య భారతి అకాడమికి చెందిన నాట్యకళారత్నం శిరీషారాణి నేతృత్వంలో అయిగిరి నందిని అంటూ ప్రారంభమై, శివపార్వతులు, అన్నమయ్య కీర్తనలు, అష్టలక్ష్మి స్తోత్రం తదితర భక్తి తరంగాలకు కళాకారులు నాట్యవిన్యాసంతో భక్తులను అలరించారు.

# సిఎం హోదాలో అవినీతి చేయలేదని కాణిపాకంలో ప్రమాణం చెయ్

**- కిరణ్‌కుమార్‌కు ఎంపి మిధున్ సవాల్**

**పుంగనూరు, మే 8 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రిగా తాను పనిచేసిన పదవీకాలంలో ఎటువంటి అవినీతికి పాల్పడలేదని కిరణ్‌కుమార్‌రెడ్డి కాణిపాకంలో ప్రమాణస్వీకారం చేసేందుకు సిద్దమైతే, తాము కూడా ఎటువంటి ప్రమాణానికైనా సిద్ధమని రాజంపేట ఎంపి, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ మిధున్‌రెడ్డి ప్రతిసవాల్ విసిరారు. వివరాలిలా ఉన్నాయి. మంగళవారం సాయంత్రం చిత్తూరు జిల్లా పుంగనూరు యువగళం సభలో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పెద్దిరెడ్డి తన కాళ్ళుపట్టుకున్నాడని, కాదంటే కాణిపాకంలో ప్రమాణానికి సిద్ధం కావాలని సవాల్ చేశారు. దీనిపై ఎంపి మిధున్‌రెడ్డి బుధవారం మీడియా ఎదురుగా మాట్లాడుతూ పై విధంగా స్పందించారు. అంతే కాకుండా కిరణ్‌కుమార్ తన తండ్రి అమరనాథరెడ్డికే జన్మించి ఉంటే తాను అవినీతికి పాల్పడలేదని కాణిపాకం గణపతి సాక్షిగా ప్రమాణం చేయాలన్నారు. లేదంటే కిరణ్ తేడా వ్యక్తి మాడాగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. చెప్పులపార్టీ తరువాత కిరణ్‌కుమార్ అసలు ప్రజల సంక్షేమం విస్మరించి పారిపోయాడన్నారు. ఇపుడు ఎన్నికల సందర్భంగా డబ్బు సంచుల కోసం పరుగులు తీసుకుని వచ్చాడన్నారు. చంద్రబాబు, కిరణ్‌లు ముస్లింలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. తాను 4శాతం రిజర్వేషన్ రద్దుచేయనని కూటమి వెంటనే మోదీ వద్ద చెప్పించాలన్నారు. పుంగనూరు నియోజకవర్గాన్ని చంద్రబాబు ఇపుడు పట్టించుకుంటానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నపుడు పుంగనూరును నిర్లక్ష్యంచేసి కక్ష సాధించారన్నారు. పాలు, మామిడి కాయల కమీషన్లు తప్పుడు మాటలని, నీటి సదుపాయం లేక అవస్థల పాలవుతున్న పడమటి మండలాలలో తాగు, సాగునీరందించేందుకే మూడు రిజర్వాయర్ల నిర్మాణానికి సిఎం వద్దనుంచి అనుమతి సాధించామన్నారు. పుంగనూరులో 40వేలకు పైచిలుకు ఓట్లతో తన తండ్రి, తాను విజయం సాధిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపదకళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి, పిఎంకే ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్, ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి, బోయకొండ కమిటీ ఛైర్మన్ నాగరాజరెడ్డిలు పాల్గొన్నారు.

## రైల్వే కార్మికుల సేవలు స్ఫూర్తిదాయకం

**మహిళా సంక్షేమ సంఘం డివిజనల్ అధ్యక్షురాలు అంజనీసింగ్**



రైల్వేలో సేవలందిస్తున్న కార్మికులకు సత్కరించిన మహిళా సంఘం

**గుంతకల్లు రైల్వే, మే 08 ప్రభాతవార్త:** దక్షిణ మధ్యరైల్వే గుంతకల్లు రైల్వే డివిజన్‌లో గత రెండు దశాబ్దాలుగా వృత్తిపట్ల నిబద్దత, చిత్తశుద్దిలతో డివిజన్ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న మీ సేవలు స్ఫూర్తిదాయకం అని రైల్వే మహిళా సంక్షేమ సంఘం గుంతకల్లు డివిజనల్ అధ్యక్షురాలు అంజనీ సింగ్ పేర్కొన్నారు. నూట ముప్పై మూడవ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని, గుంతకల్లు రైల్వే డివిజనల్ మహిళా సంక్షేమ సంఘం, డివిజన్‌లో గత ఇరవై ఏళ్లకు పైగా సర్వీసు పూర్తి చేశారన్నారు.

# తిరుమల సమాచారం

## నారాయణగిరి ఉద్యానవనంలో 17నుండి పద్మావతి పరిణయోత్సవాలు



**తిరుమల, మే 8ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువు కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించిన తొలిరోజుల్లో నారాయణవనంలోని ఆకాశరాజు కుమార్తె పద్మావతిని వివాహమాడిన శుభసందర్భంలో నేటికీ వైశాఖమాసంలో పద్మావతి పరిణయోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. మూడురోజులపాటు జరిగే ఈ పరిణయోత్సవాల్లో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి రోజుకో వాహనంపై వేంచేపుచేసి నారాయణగిరి ఉద్యానవనాల్లోని పెళ్ళివేదికకు చేరుకుంటారు. ఇక్కడ మంగళవాయిద్యాల నడుమ, ఛత్రచామరలతో కల్యాణవేదికలో అమ్మవార్లు, స్వామివారిని కొలువుదీర్చి కల్యాణఘట్టాన్ని శాస్త్రోక్తంగా జరిపిస్తారు. తొలిరోజు మే 17వతేదీ శుక్రవారం సాయంత్రం ఆలయంనుండి ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి గజవాహనంపై కల్యాణవేదికకు చేరుకుంటారు. అక్కడ ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా ఫల, పుష్పాలతో తీర్చిదిద్దిన కల్యాణమండపం వేదికపై స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చుతారు. ఆగమోక్తంగా కల్యాణఘట్టాన్ని జరిపిస్తారు. కొలువు, ఎదురుకోలు, పూలబంతులాట ,నూతన వస్త్రాలు ధరింపజేయడం వంటివి అర్చకులు జరిపిస్తారు. తొలిరోజు వేడుక ముగిసిన తరువాత స్వామిఅమ్మవార్లు తిరిగి మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకుంటారు. 18వతేదీ శనివారం సాయంత్రం యధావిధిగా స్వామివారు, అమ్మవార్లు అశ్వవాహనంపై, పల్లకీపై నారాయణగిరి ఉద్యానవనం చేరుకుంటారు. అక్కడ శాస్త్రోక్తంగా కల్యాణఘట్టాన్ని నిర్వహిస్తారు. యధాతథంగా రెండవరోజు పూలబంతులాట ముగిసిన తరువాత ఆలయానికి వేంచేపుచేస్తారు. చివరగా 19వతేదీ ఆదివారం సాయంత్రం మలయప్పస్వామి తనకెంతో ఇష్టమైన గరుడవాహనాన్ని అధిరోహించి, అమ్మవార్లు పల్లకీపై నారాయణగిరి ఉద్యానవనాలకు చేరుకుంటారు. అక్కడ శాస్త్రోక్తంగా వివాహఘట్టాన్ని జరిపించి నివేదనలు సమర్పిస్తారు. ఈ మూడురోజుల కల్యాణఘట్టానికి నారాయణగిరి ఉద్యానవనంలోని వేదికను పూర్తిగా అలంకరిస్తారు.

## 22న నృసింహజయంతి వేడుకలు



**తిరుమల, మే 8ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖమాసం స్వాతినక్షత్రంలో తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 22వతేదీ బుధవారం నృసింహస్వామి జయంతి వేడుకలు జరగనున్నాయి. ఆలయంలోపల యోగ నరసింహస్వామి మూలమూర్తికి ప్రత్యేక అభిషేకం చేస్తారు. తిరుమల వసంతమండపంలో మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు నరసింహస్వామి పూజ నిర్వహిస్తారు. ఎస్వీబిసి ప్రత్యక్షప్రసారం చేస్తుంది. తిరుమల శ్రీవారి ఆలయ మొదటి ప్రాకారంలో గర్భాలయానికి ఈశాన్యంవైపు మండపంలో పడరమగా యోగనరసింహస్వామి ఉప ఆలయం ఉంది. యోగనరసింహస్వామి విగ్రహాన్ని శాస్త్రప్రకారం రూపొందించారు. ఇక్కడ స్వామివారు యోగముద్రలో ఉంటారు.

## రేపటి నుండి భగవద్ రామానుజ అవతార మహోత్సవాలు



**తిరుమల, మే 8ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి దివ్యప్రబంధప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈనెల 10వతేదీ నుండి 12వరకు అన్నమాచార్యకళామందిరంలో రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా మూడు రోజులు పాటు సాయంత్రం 6గంటల నుండి రాత్రి 8.30గంటల వరకు భగవద్ రామానుజా చార్యులపై సాహితీసదస్సు, సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు. 10వతేదీ సాయంత్రం 5.30గంటలకు టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి మంగళశాసనాలతో రామానూజాచార్యుల అవతార మహోత్సవాలు ఆరంభమవుతాయి.

## టిటిడి సహకారంతో తమిళనాడు భక్తులకు సులభదర్శనం

**- తమిళనాడు మంత్రి రామచంద్రన్**



**తిరుమల, మే 8ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై తమిళనాడు వాసులు ఎంతో భక్తివిశ్వాసాలు కలిగి ఉంటారని, పలు రకాలుగా దర్శన టిక్కెట్లతో తిరుమలకు వస్తున్న తమిళభక్తులకు మరింత సులభంగా స్వామివారి దర్శనం చేయించేందుకు టిటిడి అధికారుల సహకారం కోరామన్నారు. తమిళనాడు పర్యాటకశాఖామంత్రి రామచంద్రన్ కుటుంబంతో కలసి బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## టర్కీలో జరిగే టోర్నమెంట్‌లో పాల్గొంటున్నా

**- టేబుల్‌టెన్నీస్ క్రీడాకారిణి జైస్వాల్**



**తిరుమల, మే 8ప్రభాతవార్తప్రతినిధి:** టర్కీదేశంలో త్వరలో జరగబోయే టోర్నమెంట్‌లో తాను పాల్గొననున్నానని టేబుల్ టెన్నీస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందు కున్నానన్నారు. కుటుంబసభ్యులతో కలసి బుధవారం ఉదయం తిరుమలకు వచ్చిన టేబుల్ టెన్నీస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయం లోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు ఆమెకు స్వాగతం పలికి వెంకన్న దర్శనం చేయించారు. శ్రీవారి ఆశీస్సులతోబాటు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కదిరి ఆర్‌ఓ, డిఎస్‌పిలపై ఇసికి ఫిర్యాదు - మీడియా సమావేశంలో వజ్ర

**కదిరి, మే 8 ప్రభాతవార్త** కదిరి డివిజన్ రిటర్నింగ్ అధికారి, డిఎస్పీలపై ఎలక్షన్ కమిషన్‌కు ఫజర్యాదు చేసినట్లు వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధశారం ఆయన కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 7న స్థానిక బాలికల పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్‌లో తాను జనరల్ ఏజెంట్‌గా ఉన్నానన్నారు. అయితే పోలింగ్ పరిస్థితులను పరిశీలించడానికి వెళ్లినప్పుడు అక్కడే ఉన్న ఆర్‌ఓ జనరల్ ఏజెంట్‌కు లోపలికి వ ఎళ్లడానికి వీలు లేదంటూ అడ్డుకున్నారు. పోలింగ్ బూతు వద్ద టిడిపి ఏజెంట్లు ఉన్నప్పటికీ తనను అడ్డుకోవడంతోపాటు బుధవారం జరుగు పోలింగ్‌లోకి రావడానికి కూడా వీలు లేదంటూ ఆర్‌ఓ హెచ్చరికలు జారీ చేసినట్లు తె లిపారు. ఇదే సందర్భ:లో డిఎస్పీ శ్రీలత, వారి సిబ్బంది మూకుమ్మడిగా చుట్టుముట్టి భయా దోళనకు గురి చేశారన్నారు. తాను ఓ ఉన్నతమైన పనిలో ఉన్నానని, జనరల్ ఏజెంట్‌గా ఉన్నందునే పోలింగ్ బూత్‌లో పరిస్థితులను పరిశీలించాలన్నారు.

9-5P7exHMNWJQE.qxd:9-5P7exHMNWJQE.qxd 01/01/01 8:04 AM Page 1



# ప్రధాని మోడీపై కాంగ్రెస్ చార్జిషీట్

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** పదేళ్ల పాలనలో దేశంలోని అన్నివర్గాల వారినీ మోదీ మోసం చేశారంటూ ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. మతం పేరతో దేశ ప్రజల మధ్య సోదరభావాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ ఏపీ పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున షర్మిల చార్జిషీట్ విడుదల చేశారు. ప్రధానిగా మోదీ పది ఫెయిల్యూర్లను ఎత్తిచూపుతూ దీనిని రూపొందించినట్లు చెప్పారు. తిరుమల సాక్షిగా ఇచ్చిన హామీని మరిచి ఏపీ ప్రజలను మోసం చేశారని షర్మిల ఆరోపించారు. కేంద్రంలో మోదీ పాలనలో ఏపీ తీవ్రంగా నష్టపోయి అన్ని విధాలుగా నాశనమైంది తీవ్ర విమర్శలు చేశారు. నాడు చంద్రబాబు, నేడు జగన్ కేంద్రంలోని బీజేపీకి అంటకాగుతూ విభజన చట్టంలో పేర్కొన్న హామీలను అమలుపరచడంలో విఫలమయ్యారని చెప్పారు. కుమారిడి కోసం చంద్రబాబు కేసుల భయంతో జగన్..రాష్ట్ర బీజేపీ ఈసారి మాత్రం తెరపైన చంద్రబాబుతో, తెరవెనుక జగన్‌తో చేతులు కలిపి సిగ్గుమాలిన రాజకీయం చేస్తున్నారని షర్మిల విమర్శించారు. “పదేళ్లుగా అన్ని విధాలుగా ఆంధ్రప్రదేశ్ వినాశనంలో ఇక్కడి పాలక, ప్రధాన ప్రతిపక్షాలతో కలిసి, కీలక పాత్ర పోషించిన మోదీ గారిపై, రాష్ట్రానికి సంబంధించి పది అతిముఖ్య వైఫల్యాలపై చార్జిషీట్ విడుదల చేశాము. మీ మన్ కీ బాత్ కాదు మోదీజీ, ఇది మా రాష్ట్ర ప్రజల మన్ కి బాత్, ఇది స్పష్టంగా ఘోషిస్తోంది మీరు నేరస్తులని” అంటూ ట్వీట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ గడ్డ మీద అడుగుపెట్టిగ ప్రతీసారి రష్ట్ర ప్రజలకు మోదీ క్షమాపణ చెప్పాల్సిందేనని షర్మిల పేర్కొన్నారు. చార్జిషీట్‌లోని పది అంశాలు ఇలా ఉన్నాయిపార్టమెంట్ సాక్షిగా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా అని హామీ ఇచ్చారు..ఆ తర్వాత మాట మార్చి మా రాష్ట్రానికి వెన్నుపోటు పొడిచారు.జగన్ రివర్స్ టెండరింగ్ ను అడ్డుకోకపోగా పోలవరం ఎత్తు తగ్గించే కుట్రలు చేస్తూ ప్రాజెక్టు వినాశనానికి నాంది పలికారు.నాడు మీరు భూమి పూజ చేసిన ‘అమరావతి’ పదేళ్ల తర్వాత కూడా నేటికీ నిర్మాణం పూర్తికాలేదు. ప్రజా పోరాటాలు, ప్రాణత్యాగాల ద్వారా సాధించుకున్న విశాఖ ఉక్కును అమ్మేద్దామని ప్రయత్నిస్తూ మళ్లీ విశాఖపై దొంగ ప్రేమను ఒలకబోస్తున్నారు. విభజన చట్టంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు..కడప స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ తదితర హామీలను అమలు చేయకుండా ఏపీకి తీరని అన్యాయం చేశారు.మీ దత్తపుత్రుడు మద్యం సిండికేటు నడుపుతూ కల్తీ మద్యంతో మనుషుల ప్రాణాలు తీస్తున్నా మీలో చలనం లేదు. ఢిల్లోలో కేజ్రీవాల్ ను అరెస్టు చేశారు కానీ ఏపీలో ఎలాంటి చర్యలు తీసుకోలేదేం..
దేశంలో ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లను అంతం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు జరుగుతున్నా మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా పట్టించుకోవడంలేదు. ఫిర్యాదులపై ఉలుకూ పలుకు లేకుండా ఏపీ సర్కారును ప్రశ్నించకుండా, చర్యలు తీసుకోకుండా మౌనం మహిస్తున్నారు. ఇసుక, మద్యం, ఖనిజాలు,
అక్రమ కాంట్రాక్టులు, దొడ్డిదారిలో ఏపీ సర్కారు చేస్తున్న అప్పులపైనా ఎలాంటి హెచ్చరికలూ లేవు. రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతున్నా కేంద్రం నుంచి ఎలాంటి చర్యలు తీసుకోవటంలేదు..
అవినాశ్ రెడ్డిని అరెస్టు చేసేందుకు కర్నూలు వచ్చిన సీబీఐ బృందం,శాంతిభద్రతల సమస్య పేరుతో వెనుదిరిగినా కేంద్ర ప్రభుత్వం మిన్నకుండిపోవడం యావత్ దేశానికే అవమానం. దేశంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ మాటిఇచ్చి, అధికారంలోకి వచిచన తర్వాత ఆ హామీనే మరిచిపోయారు. నిరుద్యోగులను ఘోరంగా మోసం చేశారు.

# కాంగ్రెస్ ఓవర్సీస్‌చైర్మన్ పదవికి శాంపిట్రోడా రాజీనామా!



**న్యూఢిల్లీ, మే 8:** సార్వత్రిక ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో కీలకపరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. పార్టీలో ఒక విబాగంగా ఉన్న ఓవర్సీస్ సెల్ ఛైర్మన్‌గా శామ్‌పిట్రోగా తన పదవికి రాజీనామాచేసారు. గడచిన కొంతకాలంగా పిట్రోడాచేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతోపాటు ఎన్నికల వేళ పార్టీకి శిరోభారంగా కూడా మారాయి. దీనితో ఆయన వ్యాఖ్యలపట్ల పార్టీ దూరంగానే కొనసాగింది. రంగు రూపాల ఆధారంగా వర్ణవివక్ష వ్యాఖ్యలుచేయడంతో ఆయన పార్టీకి ఇక రాజీనామా చేయడమే మంచిదని భావిస్తున్న తరుణంలో పిట్రోడా స్వయంగా రాజీనామా చేస్తున్నట్లుప్రకటించడంతో కాంగ్రెస్‌కు కొండంత శిరోభారం దిగినట్లయింది. తనవ్యాఖ్యలు వివాదాస్పదం కావడం వల్ల తానే స్వయంగా ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వారసత్వ పన్నుపై ఆయనచేసిన వ్యాఖ్యలకు విమర్శలు వెల్లువెత్తాయి. అవి మరువక ముందే తాజాగా జాతి వివక్ష వ్యాఖ్యలుచేయడంపై దుమారం రేగింది. భారత్‌లోని భిన్నత్వం గురించి పిట్రోడా మాట్లాడుతూ జాతి వివక్ష వ్యాఖ్యలకు పాల్పడ్డారు. తూర్పున ఉన్నప్రజలుచైనీయుల్లా పశ్చిమవాసులు అరబ్బులుగా, ఉత్తరాదివాళ్లు శ్వేతజాతీయులుగా, దక్షిణాదివాళ్లు ఆఫ్రికన్ల మాదిరిగా కనిపిస్తారని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బిజెపినేతలుమండిపడుతున్నారు. వారసత్వ పన్నుపై ఇటీవల కాంగ్రెస్‌మేనిఫెస్టో విడుదలచేసిన అనంతరం పిట్రోడా వారసత్వ పన్నుపై వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. అమెరికాలో వారసత్వ పన్ను ఉంది. దానిప్రకారం ఒకవ్యక్తి దగ్గర 100 మిలియన్ల డాలర్ల విలువైన సొత్తు ఉందనుకుంటే ఆ వ్యక్తి మరణం తర్వాత అందులో సుమారు 45శాతం మాత్రమే వారసులకు బదిలీ అవుతుంది. మిగిలిన 55శాతాన్ని ప్రభుత్వం స్వాధీనంచేసుకుంటుంది. అదొక ఆసక్తికరమైన అంశం ఇది న్యాయంగానే ఉందని పిట్రోడా వ్యాఖ్యలుచేసారు. 2023లో జూన్‌లోకూడా రామమందిరంపై వివాదాస్పద వ్యాఖ్యలుచేసి వార్తల్లోకి వచ్చారు. భారత్ ఎదుర్కొంటున్న నిరుద్యోగం,ద్రవ్యోల్బణం, విద్య,ఆరోగ్యసమస్యలను దేవాలయాలు పరిష్కరించలేవని అన్నారు. దేశవ్యాప్తంగా రామాలయం ప్రారంభోత్సవం కోసం ఎదురుచూసిన వేళ ఈ వ్యాఖ్యలపై బిజెపి మండిపడింది. 1984లో చోటుచేసుకున్న సిక్కు వ్యతిరేక అల్లర్లకు అనుకూలంగా 2019మేలో పిట్రోడా అనుచిత వ్యాఖ్యలుచేసి వివాదంలో చిక్కుకున్నారు. పుల్వామా ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ పాకిస్థాన్ భూభాగంలోని బాలాకోట్‌పై వైమానిక దాడులు జరిపి ముష్కరులకు ముచ్చెమటలు పట్టించినవిషయం తెలిసిందే. భారత వైమానిక దాడుల సామర్థ్యంపై ఆయన అనుమానం వ్యక్తంచేస్తూచేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద దుమారమేరేపాయి. సైన్యాన్ని కించపరిచేలా ఆయనవ్యాఖ్యలు ఉన్నాయంటూ పెద్ద ఎత్తుననిరసన వ్యక్తం అయింది. భారత రాజ్యాంగ రూపకల్పనలో బిఆర్‌అంబేద్కర్ కంటే భారత తొలిప్రధాని నెహ్రూ పాత్రే ఎక్కువ అంటూ పిట్రోడా పెట్టిన సోషల్‌మీడియా పోస్టుతీవ్ర వివాదానాకి దారితీసింది. ఇదిలా ఉంటే పిట్రోడాచేస్తునన వివాదాస్పద వ్యాఖ్యలు లోక్‌సభ ఎన్నికల వేళ బిజెపికి అస్త్రాలుగామారుతున్నాయి. ఇటీవల వారసత్వ పన్నుపై ఆయనచేసిన వ్యాఖ్యలపై బిజెపి మండిపడింది. ప్రజలు చెమటోడ్చి సంపాదించిన సొమ్మును కాంగ్రెస్‌నేతలు లాక్కోవాలనుకుంటున్నారని విమర్శించింది. ఇక పిట్రోడాచేసిన మరికొన్ని వ్యాఖ్యలనుప్రధానిమోడీ తీవ్రంగా ఖండించారు. దేశాన్ని విభజించాలని కాంగ్రెస్ చూస్తోందని, శరీరం రంగు ఆధారంగాప్రజలను అవమానిస్తే దాన్ని తానెప్పటికీ సహించబోనని ప్రధాని హెచ్చరించారు. మరోవైపు పిట్రోడా వ్యాఖ్యలపై కాంగ్రెస్ నష్టనివారణ చర్యలకు దిగింది. ఆయనవ్యాఖ్యలు వ్యక్తిగతమని పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టంచేసింది. తూర్పున ఉన్న ప్రజలుచైనీయులుగాను,
పశ్చిమవాసులు అరబ్బులుగా కనిపిస్తారని, ఉత్తరాదివాళ్లు శ్వేతజాతీ యులుగాను, దక్షిణాదివాళ్లు ఆఫ్రికన్ల మాదిరిగా ఉంటారని వ్యాఖ్యలుచేసారు. మనమంత సోదరసోదరీమణులమే భాషలు, మతాలు, సాంప్రదాయాలు, ఆహార అలవాట్లను పరస్పం గౌరవించుకుంటాం. ప్రజాస్వామ్యం స్వేఛ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం మనమూలాల్లో పాతుకుపోయాయి అని చేసిన వ్యాఖ్యలు బిజెపికి అస్త్రంగా లభించడంతో కాంగ్రెస్ ఇరుకున పడింది. ఈ నేపథ్యంలో ఆయనతన పదవికి రాజీనామాచేసారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

## ఉపఎన్నిక నామినేషన్లకు నేడు ఆఖరు గడువు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:** నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిని బిజెపి అధిష్ఠానం ప్రకటించింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. గత ఎన్నికల్లోనూ ఆయన పట్టభద్రుల స్థానం నుంచి పోటీ చేసి ఓటమి చవి చూశారు. ఈ స్థానం నుంచి ఎమ్మెల్సీగా కొనసాగుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగాం ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అందువల్ల ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇప్పటికే కాంగ్రెస్,బిఆర్‌ఎస్ పార్టీలు ఈ స్థానానికి ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించాయి. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బిఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. గత కొన్ని రోజులుగా కమలం పార్టీ అభ్యర్థి ఎవ్వరనే దానిపై తీవ్రంగా చర్చ జరిగింది. నామినేషన్ల దాఖలుకు గురువారం చివరి తేదీ అయినందున ఎట్టకేలకు బిజెపి అధిష్టానం ఉత్కంఠకు తెరదించింది. గురువారం(మే 9న) నల్లగొండలో ప్రేమేందర్‌రెడ్డి నామినేషన్ వేయనున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నామినేషన్ల పర్వంలో మంగళవారం మరో ఏడుగురు అభ్యర్థులు కొత్తగా నామినేషన్ వేశారు. వీరితో కలిపి ఇప్పటి వరకు నామినేషన్ వేసిన అభ్యర్థుల సంఖ్య 29కు చేరింది. బిఆర్‌ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి తరఫున ప్రతిపాదకులు నామినేషన్ దాఖలు చేయగా, మంగళవారం మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలతో కలిసి ఆయన మరోసెట్ నామినేషన్‌ను వేశారు. శ్రమజీవి పార్టీ నుంచి జాజుల భాస్కర్, స్వతంత్ర అభ్యర్థులుగా పిడిశెట్టి రాజు, పూజారి సత్యనారాయణ, భీమా గుగులోతు,పెంచాల శ్రీనివాస్, కంటే సాయన్న,అల్వాల కనకరాజులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సిహెచ్ మహేందర్‌కు నామపత్రాలు అందజేశారు. బుధవారం కూడా పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు వేవారు. 10న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు 13వ తేదీ తుది గడువు విధించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈనెల 27న పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ నియోజకవర్గంలో 4,61,806 మంది పట్టభద్రులు తమ ఓటు వేయనున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఇఎపిసెట్ అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి సంబంధించిన పరీక్షల్లో భాగంగా అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్ష రెండు రోజులపాటు ప్రశాంతంగా ముగిశాయి. తెలంగాణతోపాటు ఏపీలో కూడా ఈఏపీ సెట్-2024 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. బుధవారం కూడా అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్ష కొనసాగింది. నేటి(గురువారం) నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్షలు జరగనున్నాయి. బుధవారంతో ముగిసిన అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకి సంబంధించిన ప్రాథమిక కీతోపాటు విద్యార్థుల రెస్పాన్స్ షీట్స్‌ని ఈ నెల 11 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు ఎప్ సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల నుంచి ప్రాథమిక కీపై అభ్యంతరాలను ఈ నెల 13న ఉదయం 11 గంటల వరకు స్వీకరించనున్నట్లు ప్రకటించారు. బుధవారం జరిగిన పరీక్షలకి 91.67 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈఏపీ సెట్-2024కి ఇంజనీరింగ్‌కి సంబంధించి 2,55,158 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 99,890 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3,55,393 దరఖాస్తులు వచ్చాయి. అగ్రికల్చర్, ఫార్మసీని 135 కేంద్రాల్లో నిర్వహించారు. తెలంగాణలోపాటు ఏపీలోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏపీలో కర్నూల్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అగ్రికల్చర్, ఫార్మసీకి తెలంగాణ నుంచి 87,911 మంది దరఖాస్తు చేసుకోగా.. ఏపీ నుంచి 12,349 మంది దరఖాస్తు చేసుకున్నారు. మంగళవారం ప్రారంభమైన అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్ష బుధవారం కూడా కొనసాగింది. తెలంగాణ నుంచి 30,288 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 28,073 మంది హాజరయ్యారు. ఏపీలో 3139 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2568 మంది హాజరయ్యారు. మొత్తంగా 33,427 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 30,641 మంది హాజరయ్యారు. మొత్తంగా పరీక్షకి దరఖాస్తు చేసుకున్న వారిలో 91.67 శాతం మంది హాజరయ్యారు.

> 11న ప్రాథమిక కీ విడుదల..13 వరకు అభ్యంతరాల స్వీకరణ
>
> రెండో రోజు 91.67 శాతం హాజరు
>
> నేటి నుంచి ఇంజనీరింగ్ పరీక్షలు
>
> కన్వీనర్ డీన్ కుమార్

# నీటిపారుదలశాఖలో పదవీ విరమణ చేసిన వారి స్థానాల్లో ఇతరులకు అదనపు బాధ్యతలు

**హైదరాబాద్,మే8,ప్రభాతవార్త:** నీటిపారుదలశాఖలో ఏప్రిల్ 30న పదవి విరమణ పొందిన వివిధ స్థాయి ఇంజనీర్ల స్థానాల్లో అదే శాఖలోని ఇతర అధికారులకు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ బుధవారం నీటిపారుదలశాఖ ప్రభుత్వ కార్యదర్శి రాహుల్ బొజ్జ ఉత్తర్వులు జారీచేశారు. జగిత్యాల ఇరిగేషన్ ఎస్ ఇ జి. అశోక్‌కుమార్ ఇటీవల వరంగల్‌లో రిటైర్డు అయిన సిఇ ఎం.విష్ణు ప్రసాద్ స్థానంలో నియమించారు. సంగారెడ్డి ఎస్ఇ ఏ. మురళీధర మంచిర్యాలలో జి శ్రీనివా సరెడ్డి సిఇ రిటైర్డు వల్ల ఖాళీ అయిన స్థానంకు పూర్తి అదనపు బాధ్యతలతో పదవిలో ఉంచడానికి ఉత్తర్వులు జారీచేశారు. హైదరాబాద్ సిఇ, సిడివో ఆఫీసులో ఇఇగా పనిచేస్తున్న కె.దయాకర్‌రెడ్డి సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇంజనీరు కార్యా లయంలో ఎస్ఇగా పోస్టింగ్ ఇచ్చారు. హుస్సేన్ సాగర్ సరస్సు డివిజన్ ఇఇ పి.శంకర్‌రావు హెచ్ఎల్‌డబ్ల్యు బిఎం సర్కిల్ ఎస్ఇగా పోస్టింగ్ ఇచ్చారు.ఆదిలాబాద్ సర్కిల్ ఇరిగేషన్ ఆఫీసులో ఇఇగా పనిచేసే కె.రవీందర్‌రావు నిర్మల్ సర్కిల్ సిఇ ఇరిగేషన్ శాఖ ఎస్ ఇగా పోస్టింగ్ ఇచ్చారు. చింతపల్లి ఇఇ ఎం యాదన్‌కుమార్ నల్లగొండ డిప్యూటీ సూపరిటెండెంట్ గా పోస్టింగ్ ఇచ్చారు. నిజామాబాద్ ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పనిచేస్తున్న ఎఆర్ అశోక్‌కుమార్ నిజామాబాద్‌లోనే డిప్యూటీ సూపరి టెండెంట్‌గా పోస్టింగ్ ఇచ్చారు. బోదన్ కార్యాయలంలో సయ్యద్ అహ్మద్ జానీ ఉన్నారు.




# జగ్గయ్యపేటలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్సీ

## ఆర్ఓ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదుచేసిన టిడిపి నేత నోముల రఘు

**జగ్గయ్యపేట, మే 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఈమేరకు సోషల్ మీడియాలో ప్రసారం చేస్తున్న వీడియో క్లిప్స్, ఫోటోలను జగ్గయ్యపేట నియోజకవర్గ ఆర్ఓ జి వెంకటేశ్వర్లుకు, కేంద్ర హోంశాఖకు బుధవారం ఫిర్యాదులు పంపినట్లు టిడిపి నేత నోముల రఘు తెలిపారు. వైఎస్ఆర్‌సిపికి చెందిన కొందరు వ్యక్తులు ఇంటింటికి తిరుగుతూ కూటమి అభ్యర్థులకు ఓటు వేస్తే మసీదులను కూల్చి మందిరాలు కడతారని, మసీదులో అజాను నిలిపి వేస్తారని, ముస్లిం మహిళల బుర్కాలను నిషేధిస్తారని, ముస్లిం మగవారి గడ్డం, టోపీలను పెట్టనివ్వరని, ముస్లిం సంప్రదాయాలకు అడ్డు పడతారని విద్వేషం రెచ్చగొడుతూ వైఎస్ఆర్‌సిపికి లబ్ధి చేకూర్చాలని ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆయన వివరించారు. ఈమేరకు ఎన్నికల అధికారులకు, పోలీస్ ఉన్నతాధికారులకు కూడా నిందితుల పేర్లు, ప్రచారం చేస్తున్న వీడియోలు, ఫోటోలను పంపినట్లు తెలిపారు.
నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

**స్వతంత్ర అభ్యర్థి విజయ్‌ని బెదిరించిన వైఎస్ఆర్‌సిపి నేతలు:** జగ్గయ్యపేట అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న వేల్పుల విజయ్ తనను వైఎస్ఆర్‌సిపి నేతలు బెదిరించారని, నలుగురిలో ఆత్మగౌరవాన్ని కించపర్చారని ఆర్ఓ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదుచేశారు. ఈమేరకు బుధవారం విజయ్ విలేకరులతో మాట్లాడుతూ అధికార వైఎస్ ఆర్‌సిపి నాయకులు ఎన్నికల నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని, ఓటర్లను ప్రలోభపెడుతున్నారని తాను ఇప్పటికే ఫిర్యాదుచేశానన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరుగుతున్న సందర్భంలో వైసిపి అభ్యర్థి కుమారుడు మాపై ఫిర్యాదులు పెడుతున్నావు, ఏమవుతుందంటూ పరుషంగా, అవమా నకరంగా మాట్లాడారని తనకు రక్షణ కల్పించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు వివరించారు.

# చంద్రబాబు వ్యాఖ్యలపై సిఇఒకు ఫిర్యాదు

## ముఖేష్ మీనాకు వినతి పత్రం అందించిన వైఎస్సార్సీ బృందం

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆధ్వర్యంలో సీఈఓ ముఖేష్ మీనానా వైఎస్సార్సీపీ బృందం కలిసింది. పాణ్యం, అనకాపల్లి సభల్లో సీఎం జగన్ పై చంద్రబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. చంద్రబాబు చేసే తప్పుడు ప్రచారాలు, అసభ్య వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ, ఈసీ ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధంగా వ్యవహరిస్తోందని తెలిపారు పొరుగు రాష్ట్రంలో దుర్భాషలాడిన నేతలపై 48 గంటలు నిషేదం విధించిందని అన్నారు. చంద్రబాబు బరితెగించి మాట్లాడుతున్నా చర్యలు తీసుకోవటం లేదని ఆరోపించారుఅసత్య ప్రచారాలతో చంద్రబాబు రాక్షస ఆనందం పొందుతున్నాడని మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశాకె. ల్యాండ్ టైటలింగ్ చట్టం తెచ్చిన కేంద్రాన్ని బాబు, పవన్ ఎందుకు ప్రశ్నించడం లేదు..ప్రశ్నించిరు 4 శాతం ముస్లిం రిజర్వేషన్ ఎత్తేస్తామంటున్న బీజేపీతో జతకట్టారని..రాష్ట్ర ప్రయోజనాలు పక్కన పెట్టి కాళ్లు మొక్కుతున్నారని విమర్శించారు. 2014లో కూటమి కట్టి విభజన చట్టాలను తుంగలో తొక్కారని ఆరోపించారు. ప్రత్యేక హోదాని ప్రత్యేక ప్యాకేజీగా మార్చేశారని దుయ్యబట్టారు. కూటమిని అడ్డుపెట్టుకొని పథకాలను అడ్డుకుంటూ..అధికారులను తెలుగుదేశం పార్టీ బదిలీ చేయిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే కూటమి అరాచకాలకు పాల్పడుతోందని పేర్కొన్నారు. అందుకే ఎన్నికలను సావుగా సాగనిస్తారా అన్న అనుమానం సీఎం జగన్ వ్యక్తం చేసారన్నారు.విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన జగన్ వెంటే జనం ఉన్నారని మల్లాది విష్ణు తెలిపారు.

# కేజ్రీవాల్‌కు సౌకర్యాలు కోరుతూ వ్యతిరేక ప్రచారం ఆపాలని న్యాయవాది పిటిషన్

## తీవ్రంగా స్పందించిన ఢిల్లీ హైకోర్టు

## పిటిషన్ డిస్మిస్, న్యాయవాదికి రూ.లక్ష జరిమానా

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహార్ జైల్లో వున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు తగిన వసతులు కల్పించాలని, దీంతో పాటు ఆయనపై ఎవరూ అనుచిత వ్యాఖ్యలు చేయకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని ఢిల్లీకి చెందిన శ్రీకాంత్ అనే న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేయడంతోపాటు ఈ పిటిషన్‌ను దాఖలు చేసిన న్యాయవాదికి హైకోర్టు లక్ష రూపాయల జరిమానా విధించింది. ఢిల్లీ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్, జస్టిస్ మన్‌మీత్ ప్రీతం సింగ్ అరోరాలతో కూడిన డివిజన్ బెంచ్ న్యాయవాది శ్రీకాంత్ పిటిషన్‌ను బుధవారం విచారించి దీనిని డిస్మిస్ చేయడంతో పాటు సదరు న్యాయవాదిపై ఆగ్రహం వ్యక్తం చేసి జరిమానా విధించింది. ఈ సందర్భంగా డివిజన్ బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. కేజ్రీవాల్‌పై ఎవరూ ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా మేమెలా అడ్డుకోగలం ఈ విషయంలో మేము ఎమ్మర్జెన్సీ విధించాలా ? మార్షల్ చట్టాన్ని అమలు చేయాలా? రా కీయ ప్రత్యర్థులు చేసుకునే వ్యాఖ్యలను ప్రసారం చేయకుండా మేము మీడియాపై సెన్సార్‌షిప్ ఎలా విధించగలం ? అని ప్రశ్నించింది.

# మేం రాగానే మెగా డిఎస్సీ

>>రైతాంగ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విజయవాడ కనకదుర్గమ్మ రధానికి ఉన్న వెండి సింహాలను దొంగిలిస్తే ఈప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడాలేదని మండిపడ్డారు. ఇంకా ఎదురు వెండిసింహాలు పోతే ఏంచేసుకుంటామని అనటం శోచనీయమన్నారు. దేవుళ్లని అవమానిస్తున్నారని, ఏమతానికి చెందిన దేవుడిని అయినా అగౌరవ పరచిన వారిని ఓడించాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో విలువలు పాటించాలని విలువలు లేని నాయకుల్ని చిత్తుచేయాలని విజ్ఞప్తి చేసారు. తనను ఓడించేందుకు కూటమి కట్టారు అంటూ జగన్ శాపనార్థాలు పెడుతున్నారని మెము ఉన్నది నిన్ను గెలిపించటానికా అని సూటిగా ప్రశ్నించారు. తప్పు చేస్తున్న అధికారులను ఎలక్షన్ కమీషన్ మారిస్తే గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించండి. అభివృద్ధి సంక్షేమం సమంగా చూస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళతామన్నారు. గన్నవరంలో వంశీ మంచివాడనుకుని 2014లో మద్దతు ఇస్తే తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన అన్న ఎన్‌టిఆర్ కుమార్తె భువనేశ్వరిని గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ కించపరచటం దారుణమన్నారు. భువనేశ్వరీని కించపరచటం అంటే నాసోదరిని అవమాన పరచినట్లే ఎక్కడో జరిగిందంటే రేపు మనింట్లోనే జరుగుతుంది మహిళలను కించపరచిన వంశీని ఓడించాలని పవన్ పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే వంశీ మోహన్ అవినీతికి దడిసి పారిశ్రామికవేత్తలు పారిపోయారని ఆరోపించారు. రాష్ట్ర క్షేమం కోసం, గన్నవరంలో మీబిడ్డల భవిష్యత్ కోసం వంశీని ఓడించాలని పవన్ పిలుపునిచ్చారు. యార్లగడ్డ వెంకట్రావ్ మంచి వ్యక్తిఅని గతంలో స్వల్ప తేడాతో ఓటమి చెందినా ఇక్కడే ఉండి గన్నవరం ప్రజలకు సేవచేయాలనే లక్ష్యంతో ముందుకుసాగుతున్నారని చెప్పారు. బూతులు తిట్టకపోవటం, హుందాగా ఉండటం వల్లే యార్లగడ్డకు అన్యాయం చేసారని పేర్కొన్నారు. జనసేన మద్దతుదారులు అందరూ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గన్నవరం నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తానన్న పవన్ విమానాశ్రయ విస్తరణ నిర్వాసితులు, మల్లవల్లి భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బ్రహ్మలింగయ్య చెరువు మట్టిని అమ్ముకుని కోట్లు దండుకున్నారని. ఈచెరువును రిజర్వాయర్‌గా మార్చి, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో పూర్తిస్థాయిలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పవన్ హామీల వర్షం కురిపించారు. రౌడీయిజం చేసే నాయకుల్ని ఎదిరించండి వారికి ఓటుతో బుద్ధి చెప్పండన్నారు. వైసిపి దాష్టికాలను ఎదుర్కొన్న చింతమనేని ప్రభాకర్‌ను గెలిపించాలని, బందరు యంపి అభ్యర్థి వల్లభనేని బాలశౌరిని, నూజివీడు అభ్యర్థి కెపి.సారధిని, పెనమలూరు అభ్యర్థి బోడే ప్రసాద్‌ను గెలిపించాలని పవన్‌కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ, జనసేన జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, నాయకులు చలమలశెట్టి రమేష్‌బాబు, ఫణికుమార్, గరికపాటి శివ తదితరులు పాల్గొన్నారు. పవన్ కల్యాణ్ బహిరంగసభకు భారీ సంఖ్యలో జనం తరలి రావటంతో జంక్షన్ రోడ్లన్నికిక్కిరిసిపోయాయి.

# బిసిలకు ప్రధాని మోడీ చేసిందేమీ లేదు

## ఇండియా కూటమికే బిసి సంఘాల మద్దతు : జాజుల శ్రీనివాస్‌గౌడ్



బుధవారం హైదరాబాద్‌లో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, జస్టిస్ ఈశ్వరయ్య,డాక్టర్ విజయ్‌భాస్కర్ తదితరులు

**హైదరాబాద్,మే 8,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి బిసిల మద్దతు ఉంటుందని రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈమేరకు బుధవారం బిసిసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లక్డీకపూల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇండియా కూటమికి బిసిలు ఎందుకు ఓటేయాలి.. ఎన్డీయే కూటమికి ఎందుకు వేయొద్ద అనే అంశాలతో కూడిన కోటి కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఢిల్లీలో రాహుల్‌గాంధీ నిర్వహించిన భేటీలో బిసిల సమస్యల పరిష్కా రానికి కట్టుబడి ఉన్నామని హామీ నిచ్చారని అధికారంలోకి రాగానే మొదటి సంతకం బిసికుల గణన, రిజర్వేషన్ల పెంపుపై చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారని తెలిపారు. 10 ఏళ్లుగా ఓబిసి ప్రధాని అయిన మోదీ బిసిలకు ఒరగబె ట్టింది ఏమీ లేదని పైగా బిసిలకు వ్యతిరేకిగా మారారని ఆరోపించారు. బిజెపి పుట్టింది ఆర్ఎస్ఎస్ పునాధులపైనే అందువల్లే ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించిందని విమర్శించారు. బిసిల హక్కుల కోసం పాటుపడు తున్న ఇం డియా కూటమికి బిసిలందరూ అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిసికులసంఘాల జేఏసీ చైర్మన్ చిన్నశ్రీశైలం యాదవ్, అఖిలభారత బిసి సమాఖ్య అధ్యక్షులు విజయ్‌భాస్కర్, బిసి విద్యార్థి సంఘం కేంద్రకమిటీ అధ్యక్షులు తాటికిండ విక్రంగౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, గొడుగు మహేష్‌యాదవ్, బడేసాబ్, జాపజుల లింగంగౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు తారకేశ్వరి, ఇంద్రం రజక, వరికుప్పల మధు తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ స్లాబ్ కూలి కార్మికుడు దుర్మరణం

## తాండూరు మున్సిపల్ పరిధిలో ఘటన



కూలిపోయిన భవనం

**తాండూరు, మే 8, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో ఘోరం జరిగింది. నిర్మాణంలో ఉన్న ఓ బిల్డింగ్ స్లాబ్ కూలి ఓ కార్మికుడు దుర్మరణం పాలైన సంఘటన బుధవారం తాండూరులో తీవ్ర కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని లారీ పార్కింగ్ సమీపంలో హసన్ నగర్ ప్రాంతంలో ఓ వ్యాపారి భవన నిర్మాణాన్ని చేపట్టారు. అనుమతులు లేకుండానే సుమారు 4అంతస్తుల బిల్డింగ్ నిర్మాణం చేస్తున్నారు. ఈ బిల్డింగ్‌లో పనులు చేసేందకు బొంరాస్‌పేట్ మండలం జానకంపల్లికి చెందిన మోతుకూర్ వెంకటయ్య(42) సత్యమ్మ అనే మహిళతో కలిసి నిర్మాణ పనులు చేస్తున్నారు. వెంకటయ్య భవనం కింద ఉన్న సమయంలో 4వ అంతస్తులోని స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయింది. సరిగ్గా భవనం కింద ఉన్న వెంకటయ్యపై స్లాబ్ పడిపోవడంతో శిథిలాల కింద ఇరుక్కుపోయిన వెంకటయ్య తీవ్ర గాయాలతో అక్కడిఅక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.
విషయం తెలుసుకున్న పట్టణ సిఐ సంతోష్‌కుమార్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. శిథిలాల కింద ఉన్న వెంకటయ్య మృతదేహాన్ని జేసీబీ యంత్రంతో బయటకు తీశారు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మరోవైపు **ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డిని వివరణ కోరగా** తాండూరు పట్టణంలో భవనం పైకప్పు కూలి ఓ కార్మికుడు దుర్మరణం చెందినట్లు తెలిసిందని అయితే, భవన నిర్మాణానికి మాత్రం ఎలాంటి అనుమ తులు లేవని తేల్చి చెప్పారు. అంతేకాకుండా భవన నిర్మాణానికి సంబందించిన సర్వే నంబర్ ప్రాంతం పూర్తిగా కోర్టు పరిధిలో ఉందని తెలిపారు.

9-4pg10exHMNWJQE.qxd:9-4pg10exHMNWJQE.qxd 01/01/01 6:53 AM Page 1



# ఒకే సారి ఐపిఎల్, పిఎస్ఎల్

## ఏదో ఒక టోర్నీకే ప్లేయర్లు పరిమితం

## ఫ్రాంచైజ్‌లతో పాక్ చర్చలు

## సూపర్ లీగ్ షెడ్యూల్‌లో మార్పులు




**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్), పాకిస్థాన్ సూపర్ లీగ్ (పిఎస్ఎల్)లు ఒకే సారి జరగనున్నాయి. వచ్చే ఏడాది ఈ రెండూ టోర్నీలు ఒకే సారి నిర్వహించే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇందు కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ఇప్పటికే సంబంధిత ఫ్రాంచైజ్‌లతో చర్చలు సైతం జరిపింది. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025 జరగనుంది. ఇందులో భాగంగా పాకిస్థాన్ సూపర్ లీగ్‌కు సంబంధించిన షెడ్యూల్‌లో మార్పులు చేయాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భావిస్తోంది. ఇందులో భాగంగానే పిఎస్ఎల్‌ను ఏప్రిల్ 7 నుండి మే 20 వరకూ నిర్వహించాలని నిర్ణయించుకుంది. ఇక భారత్ ఎప్పటి మాదిరిగానే ఐపిఎల్- 2026ను ఏప్రిల్, మే నెలల్లో నిర్వహించనుంది. ఇదే జరిగితే ఐపిఎల్, పిఎస్ఎల్ రెండు లీగ్‌ల్లోనూ ఆడే ఆటగాళ్లకు ఇక అది సాధ్యం కాదు. ఏదో ఒక లీగ్‌ను మాత్రమే ఎంచుకోవాల్సి ఉంటుంది. మరోపక్క ఐపిఎల్-2025 నిర్వహణపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కసరత్తు చేస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీ 2008 సంవత్సరంనుండి ప్రారంభమైనప్పటి నుండి విజయవంతంగా కొనసాగుతోంది. దీన్ని ఆదర్శంగా తీసుకుని ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో లీగ్‌లు వచ్చినా, అవి ఐపిఎల్ దరిదాపుల్లోకి రాలేకపోయాయి. చివరికి ఐపిఎల్ ప్రపంచంలోనే రిచ్చెస్ట్ లీగ్‌గా మారిపోయింది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లోని స్టార్ ప్లేయర్లు సైతం ఈ లీగ్‌లో ఆడేందుకు ఆసక్తి చూపడంతో ఈ ఐపిఎల్‌కు అగ్రస్థానం లభించింది. అత్యంత ఉత్కంఠ భరితంగా ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లు ప్రతీ ఏడాదీ ఏప్రిల్, మే నెలల్లో జరుగుతుంటాయి. ప్రస్తుతం ఐపిఎల్ 17వ సీజన్ గతంలో జరిగిన వాటికి భిన్నంగా అత్యధికంగా స్కోర్లు నమోదవుతూ వివిధ విభాగాల్లో పలు రికార్డుల పరంపర కొనసాగుతోంది. అయితే ఈ ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీ స్ఫూర్తితో భారత్ దాయాది దేశం పాకిస్థాన్ కూడా ఓ లీగ్‌ను నిర్వహిస్తోంది. పాకిస్థాన్ సూపర్ లీగ్ పేరిట ఈ టోర్నీని పాక్ క్రికెట్ బోర్డు నిర్వహిస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొనే పలువురు విదేశీ క్రికెటర్లు పాకిస్థాన్ సూపర్ లీగ్ టోర్నీలో పాల్గొనడం సర్వసాధారణం. ఇందుకు అనుగుణంగా ప్రతీ ఏటా ఐపిఎల్ ప్రారంభానికి ముందే పాక్ సూపర్ లీగ్‌ను నిర్వహిస్తోంది. అయితే వచ్చే పాకిస్థాన్ సూపర్ లీగ్-2025ను ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లు జరిగే సమయంలో నిర్వహించే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. దీంతో ఒకే సారి ఈ రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరగనుంది. దీంతో సూపర్ లీగ్ షెడ్యూల్‌ను మార్చాలని పిసిబి భావిస్తోంది. దీనిపై ఇప్పటికే ఆయా ఫ్రాంచైజీలతో పాక్ బోర్డు చర్చలు జరిపింది. ఈ విషయమై పిసిబి సిఏఏ సల్మాన్ నసీర్ స్పందిస్తూ ఇంటర్నేషనల్ క్రికెట్ ట్రోఫీ-2025కి తాము ఆతిథ్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. తమ దేశంలో జరిగే పాకిస్థాన్ సూపర్ లీగ్‌ను ఏప్రిల్ 7 నుండి మే 20 వరకూ నిర్వహించాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. అయితే దీనిలో మార్పులు చేర్పులు చేసే అవకాశం ఉందన్నారు. ఇతర దేశాలకు చెందిన ఆటగాళ్లు రెండు లీగ్‌ల్లోనూ అంటే ఐపిఎల్, పిఎస్ఎల్‌లో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారికి అసౌకర్యం కలుగకుండా ఆయా ఫ్రాంచైజీలు చర్యలు తీసుకోవాల్సి ఉందని చెప్పారు.




# అంపైర్‌తో పెద్ద గొడవ ఫలితం..

## ఆర్ఆర్ కెప్టెన్ సంజూకు భారీ జరిమానా

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్), 17వ సీజనులో అంపైర్‌తో పెద్ద గొడవ పడిన ఫలితంగా రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్‌కు భారీ జరిమానా పడింది. మ్యాచ్ ఫీజులో 30 శాతం ఫైన్ వేస్తూ నిర్ణయం తీసుకుంది. ఐపిఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించినందుకు గాను అతడిపై ఇండియన్ ప్రీమియర్ లీగ్ అడ్వైజరీ కమిటీ ఈ చర్య చేపట్టింది. ఆర్టికల్ 2.8 లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు తేల్చింది. కాగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో తాజాగా జరిగిన ఉత్కంఠ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 20 పరుగుల తేడాతో ఓడిపోయిన నేపథ్యంలో ఈ వివాదం ఏర్పడింది. సంజు శాంసన్ 86 పరుగులతో ఒక్కడే తన బ్యాట్‌తో పోరాడాడు. క్రీజులో దూకుడుగా ఆ డిన సంజు ముఖేశ్ కుమార్ వేసిన 16వ ఓవర్లో షార్ట్ పిచ్ బాల్‌ను లాంగాన్ వైపు సిక్సర్ బాదేందుకు ప్రయత్నం చేశాడు. అయితే బౌండరీ లైన్ వద్ద ఉన్న హోప్ బంతిని క్యాచ్‌ను పట్టుకున్నాడు. క్యాచ్ పట్టగానే అతడి ఎడమ పాదం బౌండరీ హద్దును తాకింది. అంటే దాదాపుగా తాకినట్లు రీప్లేలో కనిపించింది. అతడి షూకు, బౌండరీ లైన్‌కు మధ్య అస్సలు ఖాళీనే కనిపించ లేదు. కానీ రీప్లే చూసి మూడో అంపైర్ ఔట్ ప్రకటించాడు. బాల్ బౌండరీ హద్దును తాకిందని చెప్పడానికి స్పష్టమైన ఆధారం కనిపించ లేదు. దీంతో సంజు అసంతృప్తి వ్యక్తం చేశాడు. అంపైర్‌తో దీనిపై వాదించినా ఫలితం దక్క లేదు. ఈ నేపథ్యంలో వివాదాస్పద ఔట్‌తో క్రీజును విడిచాల్సి వచ్చింది. దీంతో రాజస్థాన్ రాయల్స్ ఓటమి బాధ తప్పలేదు. దీన్ని దృష్టిలో మ్యాచ్ రిఫరీ నిర్ణయం మేరకు ఐపిఎల్ అడ్వైజరీ కమిటీ జరిమానాను విధించింది.

# పాక్ సిరీస్ నుండి ఐర్లాండ్ పేసర్ ఔట్



**ఢిల్లీ:** దేశం కంటే ఇండియన్ ప్రీమియరల్ లీగ్ (ఐపిఎల్)కే ప్రాధాన్యత ఇస్తూ ఐర్లాండ్ ఫాస్ట్ బౌలర్ జోష్ లిటిల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఈ స్టార్ పేసర్ అంతర్జాతీయ మ్యాచ్‌ల కంటే ఐపిఎల్ ఆడటానికే ఆసక్తి చూపిస్తూ పాకిస్థాన్ సిరీస్ నుండి తప్పుకున్నాడు. జోష్ లిటిల్ పాకిస్థాన్‌తో జరగబోయే మూడు టీ 20 మ్యాచ్‌ల సిరీస్‌లో ఆడాల్సి ఉంది. అయితే ఈ సిరీస్ నుండి అతడు అనూహ్యంగా వైదొలగాడు. జూన్ 1వ తేదీ నుండి టీ 20 వరల్డ్ కప్ జరగనుంది.
వెస్టిండీస్, అమెరికా ఈ మెగా టోర్నీకి సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ప్రతిష్టాత్మకమైన ఈ ప్రపంచ కప్ సమరానికి ఐర్లాండ్ తమ 15 మందితో కూడిన ప్రాబబుల్స్‌ను ప్రకటించింది. పాల్ స్టిర్లింగ్ ఈ జట్టుకు కెప్టెన్సీ చేయున్నాడు. ఈస్క్వాడ్‌లో జోష్ లిటిల్‌కు స్థానం దక్కింది. ప్రస్తుతం లిటిల్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఈ 17వ సీజనులో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతూ బిజీగా ఉన్నాడు. వరల్డ్ కప్‌కు ముందు ఐర్లాండ్ జట్టు పాకిస్థాన్, నెదల్లాండ్స్‌తో టీ 20 సిరీస్ ఆడనుంది. పాకిస్థాన్‌తో మూడు టీ 20 మ్యాచ్‌లు ఈ నెల 10 నుండి 14వ తేదీ వరకూ జరగనున్నాయి. ఈ సిరీస్ తర్వాత ఈ నెల 19 నుండి 24 వరకూ నెదర్లాండ్స్, స్కాట్‌లాండ్‌లతో సిరీస్ ఆడాల్సి ఉంది. అయితే ఈ రెండు సిరీస్‌లకు లిటిల్ దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాడు. ప్రపంచ కప్ సమయానికి లిటిల్ ఐర్లాండ్ జట్టులో చేరతాడు. ఒక వేళ గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్‌కు అర్హత సాధించకుంటే ట్రై సిరీస్‌కు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. 2023 సీజన్‌లో 10 మ్యాచ్‌ల్లో 7 వికెట్లు తీసి సత్తా చాటిన ఈ ఐరిస్ పేసర్ ఈ సీజన్‌లో మాత్రం ఒకటే మ్యాచ్ ఆడాడు. ఈ నెల 4న రాయల్ ఛాలెంజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతడు 4 ఓవర్లలో 45 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు.

# ఐసిసి అవార్డు రేసులో ప్లేయర్లు



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అవార్డు రేసు పలువురు ప్లేయర్లు పోటీ పడుతున్నారు. క్రికెట్ కౌన్సిల్ తాజాగా ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు నామినీస్‌ను ప్రకటించింది. పురుషుల విభాగంలో పసికూన జట్లకు చెందిన ఇద్దరు పాకిస్థాన్ స్పీడ్‌స్టర్ షాహిన్ ఆఫ్రిది పోటీ పడుతున్నారు. యూఏఈ కెప్టెన్ మహ్మద్ వసీం, నమీబియా సారధి గిర్హార్డ్ ఎరాస్మాస్‌లు అవార్డు బరిలో నిలిచారు. ఇక మహిళల విభాగంలో హేలీ మాథ్యూస్, చమరి ఆటపట్టు, లారా వోల్వార్డ్‌త్‌లు అవార్డు బరిలో పోటీపడుతున్నారు. ఒమన్ పర్యాటనలో నమీబియా కెప్టెన్ ఎరాస్మస్ ఆల్ రౌండ్ షోతో మెరిశాడు. సిరీస్ డిసైడర్‌లో అతడు ఆరు సిక్సర్లతో 29 బంతుల్లోనే 64 పరుగులు బాదాడు. దాంతో నమీబయా 62 పరుగుల తేడాతో గెలిచింది. యూఏఈ కెప్టెన్ వసీం ఏసీసీ ప్రీమియర్ కప్‌లో చితకొట్టాడు. ఇక ఒమన్‌పై బౌండరీలతో వసీం విరుచుకు పడ్డాడు. టీ 20ల్లో మూడో సెంచరీ నమోదు చేశాడు. అలాగే పాకిస్థాన్ టీ 20 జట్టు మాజీ కెప్టెన్ ఆఫ్రిది న్యూజిలాండ్‌పై నిప్పులు చెరిగాడు. 3/13, 4/30 గణాంకాలతో పాక్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇక మహిళల విభాగంలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ పోటీలో ఉన్న లారా శ్రీలంక పర్యటనలో అదరగొట్టింది. ఒక హాఫ్ సెంచరీతో కలిపి మూడు వన్డేల సిరీస్‌లో 335 పరుగులు కొట్టింది. అలాగే పాక్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో విండీస్ చిచ్చర పిడుగు మాథ్యూస్ దంచి కొట్టింది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుపొందింది. ఇక చమరి ఆటపట్టు టీ 20 సిరీస్‌లో సఫారీ బౌలర్లకు చుక్కలు చూపింది.

## వాణిజ్యం

# 'సంపద పన్నుతో బిలియనీర్లు తరలిపోయే ముప్పు'



**ముంబై, మే 8:** దేశంలో సంపద పన్ను విధించడం ద్వారా భారత్ నుంచి వ్యాపార వేత్తలు దుబాయ్ వంటి దేశాలకు తరలిపోయే అవకాశం ఉందని రాజకీయ ఆర్థిక వేత్త, రచయిత గౌతమ్ సేన్ హెచ్చరించారు. సంపద పన్ను అనేది రూ.కోటి కంటే ఎక్కువ ఆదాయం, కంపెనీ ఆదాయం రూ.10 కోట్ల కంటే ఎక్కువ ఉన్న వ్యక్తిపై విధిస్తారు. ఈ పన్ను విధానం వల్ల అంబానీలు, అదానీలు, మహీంద్రాలు, టాటాలు, టాప్ 500 లేదా అంతకంటే తక్కువ మంది ధనవంతులు, బిలియనీర్ వర్గం వారు పన్నులు తక్కువగా ఉండే దేశాలకు వలస వెళ్లడానికి ఆసక్తిచూపిస్తారు. దీని వల్ల దేశం గణనీయమైన సంపదను కోల్పోతుందని ఆయన అన్నారు. దుబాయ్‌లో ఆదాయపు పన్ను లేకపోవడం వల్ల ఇప్పటికే 70 శాతం మంది అక్కడికి వెళ్లారు. సంపద పన్ను ప్రవేశ పెట్టినట్లయితే మిగిలిన వారు సైతం యుఎఇలో తమ వ్యాపారాలను తిరిగి నమోదు చేసుకుంటారని గౌతమ్ సేన్ తెలిపారు. ఉదాహరణకు స్వీడన్ చరిత్రలో ప్రపంచంలోనే అత్యధిక పన్ను విధించే దేశాలలో ఒకటిగా ఉండగా, చాలా మంది ధనవంతులు పన్నుల భారాన్ని భరించలేక ఇతర దేశాలకు తరలిపోవడంతో స్వీడన్ వారసత్వపు పన్నును తీసివేసింది. ఐకియా యజమాని కూడా స్వీడన్ నుంచి వలస వచ్చారని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. సంపద పన్ను విధించడం ద్వారా భారత్‌కు తీవ్ర నష్టమని ఆర్థికవేత్త హెచ్చరిస్తున్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, భారత ఆర్థిక వ్యవస్థ చాలా బాగా పని చేస్తోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ. మనం 8శాతానికి చేరుకోగలిగితే, సాధ్యమేనని నేను భావిస్తున్నాను. ఆర్థిక వ్యవస్థ పరిమాణం 14 సంవత్సరాలలో మూడు రెట్లు పెరుగుతుంది. ఇది 7 లక్షల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని భావిస్తున్నట్లు ఆర్థికవేత్త, రచయిత గౌతమ్ సేన్ అన్నారు.

# స్టోరేజ్ టెక్నాలజీస్ లిస్టింగ్ భేష్

**ముంబై, మే 8:** దేశీయ స్టాక్ మార్కెట్లో స్టోరేజీ టెక్నాలజీస్ అండ్ ఆటోమేషన్ ఐపిఒ ఎంట్రీ ఇచ్చింది. కంపెనీ షేర్లు అలాట్‌మెంట్‌లో పొందిన ఇన్వెస్టర్లు లాభాల మత్తులో సంతోషంగా గడుపుతున్నారు. మార్కెట్లోకి 90శాతం ప్రీమియం రేటుతో ఒక్కో షేరు రూ.148.20 వద్ద అడుగుపెట్టిన విషయం విదితమే. వాస్తవానికి కంపెనీ ఇష్యూ గరిష్ట ధర సబ్‌స్క్రిప్షన్ సమయంలో రూ.78గా ఉంది. రిటైల్ ఇన్వెస్టర్ల బెట్టింగ్ కోసం ఐపిఒ ఏప్రిల్ 30న తెరచుకుని మే 3న ముగిసింది. బంపర్ లిస్టింగ్ నమోదు చేసిన ఐపిఒ అరంగేట్రం తర్వాత నెలకొన్న కొనుగోళ్ల పోటీతో స్టోరేజ్ టెక్నాలజీస్ అండ్ ఆటోమేషన్ షేర్లు 5శాతం ఎగువ సర్క్యూట్‌కు చేరి రూ.155.59కి చేరుకున్నాయి. స్టోరేజ్ టెక్నాలజీస్ షేర్లు మొదట రోజునే పెట్టుబడిదారుల డబ్బును రెట్టింపుచేశాయి. తాజా ఐపిఒ నుంచి కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.29.95 కోట్లను విజయవంతంగా సమీకరించింది. బిఎస్ఇ ఎన్ఎస్ఇ కేటగిరీలో జాబితా అయిన కంపెనీ అక్టోబర్ 2010లో స్థాపించబడింది. ఈ కంపెనీ స్టోరేజ్ ర్యాకింగ్ సిస్టమ్స్ వ్యాపారంలోఉంది. ఐపిఒ పూర్తికి ముందు కంపెనీలో ప్రమోటర్ల వాటా 100 శాతంగా ఉండగా, ప్రస్తుతం అది 70.90 శాతానికి తగ్గింది. స్టోరేజ్ టెక్నాలజీస్ అండ్




ఆటోమేషన్ యొక్క ఐపిఒ మొత్తం 278.82 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 242.74 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకోటా 577.02 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 117.86 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడి కోసం లాట్ పరిమాణాన్ని 1600 షేర్లుగా నిర్ణయించడంతో వారు పాల్గొనేందుకు కనీస మొత్తంగా రూ.1,24,800 ఇన్వెస్ట్ చేశారు.

# విమాన రంగంలో టాటాలకు గడ్డుకాలం..70 సర్వీసులు రద్దు


**ముంబై, మే 8:** టాటా గ్రూప్ ఏవియేషన్ వ్యాపారం అతిపెద్ద కుదుపులకు లోనవుతోంది. ఒక దాని తర్వాత మరొక కంపెనీలో ఉద్యోగులు వరుస సిక్‌లీవ్ పెడుతూతమ నిరసనను వ్యక్తంచేస్తున్నారు. దీంతో టాటాగ్రూప్ తన విమాన సేవలను భారీగా క్యాన్సిల్‌చేస్తోంది. అప్పుల్లో ఉన్న ఎయిర్ ఇండియాను టాటా గ్రూప్ కొనుగోలు చేసిన విషయం విదితమే. అప్పటికే ఈ గ్రూప్ విస్తారా విమానయాన సంస్థను నడుపుతోంది. అయితే కొనుగోలు తర్వాత విమానయాన సంస్థలను ఏకీకృతం చేయాలని టాటా గ్రూప్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో ఎఐఎక్స్ కనెక్ట్ ఎయిరిండియాలో విస్తారాను విలీనం చేయాలని టాటా గ్రూప్ నిర్ణయించింది. ఈ విలీనంపై ఉద్యోగుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సంస్థాగతంగా నిర్వహణ లోపాలు, ఉద్యోగులపై అనుసరిస్తున్న వైఖరిపైనా ఉద్యోగులు గుర్రుగా ఉన్నారు. వివరాల్లోకి వెళితే గత కొత్త కాలంలో విస్తారా పైలట్లు తమ వేతన సవరింపులకు నిరసనగా సిక్‌లీవ్ పెట్టడం కంపెనీ వ్యాపారాన్ని భారీగా దెబ్బతీసింది.



ఈ క్రమంలో టాటా గ్రూప్ అనేక విమాన సర్వీసులను రద్దు చేయడంపై రెగ్యులేటర్ డిజిసిఎ సైతం వివరణ కోరింది. అయితే ఇప్పుడు టాటాల యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లోనూ సమస్యలు మొదలయ్యాయి. కంపెనీలోని క్రూ ఉద్యోగులు ఏకకాలంలో అనారోగ్య కారణాలు చూపుతూ సెలవు తీసుకోవడంతో 70విమాన సేవలను కంపెనీ నిలిపి వేసినట్లు వెల్లడైంది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు 70కిపైగా అంతర్జాతీయ, దేశీయ విమానాలను రద్దు చేసినట్లు ఎయిర్‌లైన్స్ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. తమ క్యాబిన్ సిబ్బందిలోని ఒకవిభాగం గత రాత్రి నుంచి చివరి నిమిషంలో అనారోగ్యంతో ఉన్నట్లు తెలియటంతో కొన్ని విమానసేవలను ఆలస్యంగా నిర్వహిస్తుండగా, మరికొన్ని ఏకంగా రద్దుచేయాల్సిన పరిస్థితి వచ్చినట్లు కంపెనీ వెల్లడించింది. అయితే దీని వెనక కారణాలను తెలుసుకునేందుకు సిబ్బందితో చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. దీంతో ప్రయాణికులకు కలిగే అసౌకర్యాన్ని వీలైనంత త్వరగా తగ్గించాలని ప్రయత్నిస్తున్నట్లు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పేర్కొన్నారు. ఈ క్రమంలో టిక్కెట్ క్యాన్సిల్‌అయిన వారికి రీఫండ్‌తో పాటు కాంప్లిమెంటరీ రీషెడ్యూలింగ్ అవకాశాన్నికల్పిస్తోంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బుధవారం ఉదయం కొచ్చిన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి మధ్యప్రాచ్య నగరాలకు అనేక విమానసేవలను రద్దుచేసింది. దీనిపై వందలాది మంది ప్రయాణికులు నిరసనవ్యక్తం చేశారు. తమ ప్రయాణాన్ని సులభతరం చేయడానికి తాజా టిక్కెట్లు లేదా వెంటనే రీఫండ్‌లనుడిమాండ్ చేశారు. విమానాల రద్దు కారణంగా తమ ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని చాలా మంది ఆందోళన చెందుతున్నారు. బుధవారం షార్జా, దామామ్, మస్కట్, బహ్రెయిన్ నుంచి కొచ్చిలో దిగాల్సిన విమానాలు కూడా రద్దు చేయబడినట్లు తెలిసింది.

# హీరో మోటార్స్ ఆదాయం రూ.1,016 కోట్లు..

**న్యూఢిల్లీ, మే 8:** ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ కంపెనీ హీరో మోటోకార్ప్ తన ఆర్థిక ఫలితాలను విడుదల చేసింది. కంపెనీ మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికానికి నికర లాభం యేడాది క్రితంతో పోలిస్తే 18.4 శాతం పెరిగి రూ.1,016 కోట్లకు చేరుకుందని ప్రకటించింది. బలమైన వాల్యూమ్ వృద్ధి, కొత్త ఉత్పత్తులు విపణిలోకి రావడం, కమోడిటీ ఖర్చులను తగ్గించడం, అధిక సగటు అమ్మకపు ధరల నేపథ్యంలో కంపెనీ లాభం గతంతో పోలిస్తే పెరిగిందని హీరో మోటోకార్ప్ ఒక ప్రకటనలో పేర్కొంది. అలాగే యేడాది ప్రాతిపదికన రాబడి ఎఫ్‌వై23లో నాలుగో త్రైమాసికంలో రూ.8,307 కోట్లతో పోలిస్తే ఇప్పుడు 15 శాతం పెరిగి రూ.9,510 కోట్లకు చేరుకుంది. బోర్డు మీటింగ్‌లో ఒక్కో షేరుకు రూ.40 తుది డివిడెండ్ఇవ్వడానికి అంగీకరించారు. పూర్తి ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం 11శాతం పెరిగి రూ.37,456 కోట్లకు చేరుకోవడంతో నికర





లాభం యేడాది ప్రాతిపదికన 36శాతం పెరిగి రూ.3,968 కోట్లకు చేరుకుంది. హీరో మోటోకార్ప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నిరంజన్ గుప్తా మాట్లాడుతూ, కొత్త ఉత్పత్తులు లాంచ్ చేయడం, నెట్‌వర్క్ అప్‌గ్రేడ్, కస్టమర్ సంతృప్తిపై మా దృష్టి కేంద్రీకరించడం కొత్త శిఖరాలకు నడిపించిందని అన్నారు. ఎఫ్‌వై24లో ప్రీమియం, 125 సిసి సెగ్మెంట్‌లో కొత్త లాంచ్‌ల నేపథ్యంలో మార్కెట్ షేర్ లాభాలను పెంచుకుంటాము. అలాగే రాబోయే సంవత్సరాల్లో ఎలక్ట్రిక్ వాహనాలలో పెద్ద పురోగతిని చూస్తామని నిరంజన్ గుప్తా పేర్కొన్నారు.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. లోక్‌సభ ఎన్నికల వేళ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడమే దీనికి కారణం. చివరికి సెన్సెక్స్ 45.46పాయింట్లు క్షీణించి 73,466.39 పాయింట్లవద్ద నిలిచింది. నిఫ్టీ మాత్రం క్రితం ముగింపు 22,302.50 పాయింట్ల వద్దే స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.51గా ఉంది. ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎల్అండ్‌టి, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధర 82.27 డాలర్లుగా ఉంది.


# కెనరాబ్యాంకు నికరలాభం 18% వృద్ధి

**ముంబయి, మే 8:** ప్రభుత్వరంగంలోని కెనరా బ్యాంకు నాలుగో త్రైమాసికంలో 18శాతం నికర లాభాల్లో వృద్ధిని నమోదుచేసింది. ఎక్కువ రాబడులు, తక్కువ కేటాయింపులతో బ్యాంకు నికర వడ్డీ ఆదాయాన్ని కూడా గణనీయంగా పెంచుకోవడంతో లాభాలు ఆర్జించింది. నికరవడ్డీ ఆదాయం 9580.2కోట్లరూపాయలు ఆర్జించినట్లు వెల్లడించింది. బ్యాంకు నికరలాభాల్లో 18.3శాతం పెరిగింది. 3757 కోట్లరూపాయలు ఆర్జించినట్లు వెల్లడించింది. మార్కెట్‌నిపుణులు అంచనాలు మాత్రం 3744.57కోట్లు అని అంచనావేసినా అంచనాలను అధిగమించి లాభాలు ఆర్జించింది. క్రమానుగతంగాచూస్తే బ్యాంకు 2.7శాతం పెరుగుదలను నమోదుచేసింది. స్థూల నిరర్ధకఆస్తులు 4.39 శాతం నుంచి 4.23శాతానికి పెరిగాయి. నికర నిరర్ధక ఆస్తులుచూస్తే 1.32శాతం నుంచి 1.27శాతానికి తగ్గాయి. బ్యాంకు నికరవడ్డీ ఆదాయం లాభదాయకతను పెంచేవిధంగా మెరుగుపడింది. మూడో త్రైమాసికంలో 3.02 శాతం ఉంటే నాలుగో త్రైమాసికానికి 3.05శాతం పెరిగింది. ఇక బ్యాంకు రానిబాకీల కేటాయింపులు కూడా తగ్గాయి. వార్షిక పద్ధతిలో చూస్తే 20శాతం తగ్గి 2481.8 కోట్లుగా ఉంది. రుణవ్యయాలు 21బేసిస్ పాయింట్లు తగ్గి 0.96శాతంగా ఉన్నాయి. కేటాయింపుల కవరేజి నిష్పత్తి 89.10శాతంగా ఉంది. అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 179 బేసిస్ పాయింట్లుగా ఉంది. నిర్వహణ వ్యయాలు కొంతమేర పెరిగాయి 20.7శాతం పెరిగి 7410 కోట్లుగా ఉన్నాయి. ఈమొత్తంలో ఉదోనయగుల ఖర్చులే 20శాతం పెరిగాయి. 4458 కోట్లు నుంచి 20శాతం పెరిగినట్లు బ్యాంకు స్టాక్ ఎక్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది.



# క్షీణించిన పేటిఎం షేర్లు..

**ముంబై, మే 8:** దేశంలోని ఫిన్‌టెక్ స్టార్టప్ సంస్థ పేటిఎం పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. తాజా డేటా ప్రకారం పేటిఎం డిజిటల్ చెల్లింపుల వ్యాపారం తగ్గుదలనుసూచిస్తోంది. దీంతో వరుసగా 10వ రోజున పేటిఎం షేర్లు దేశీయ స్టాక్ మార్కెట్‌లో క్షీణించాయి. బుధవారం పేటిఎం షేర్లు 4శాతం మేర క్షీణించి రూ.320 స్థాయికి పడిపోయింది. ప్రస్తుతం ఫిన్‌టెక్ సంస్థకు కీలక రుణ భాగస్వాముల్లో ఒకరైన ఆదిత్య బిర్లా ఫైనాన్స్ రుణాలు అందించేందుకు నిరాకరించినట్లు నివేదికలు మార్కెట్లో వస్తున్నాయి. వాస్తవానికి పేటిఎం కస్టమర్ల నుంచి రీపేమెంట్స్ డిఫాల్ట్‌లను బిర్లా ఫైనాన్స్ కారణంగా చూపినట్లు తెలుస్తోంది. ఇది కంపెనీకి ఆర్‌బిఐ ఆంక్షల తర్వాత పెద్ద ఎదురుదెబ్బగా చెప్పుకోవాలి. కొంత మంది పేటిఎం వినియోగదారులకు గతంలో అందించిన ప్రీఅప్రూవ్డ్ రుణ లిమిట్ ఇప్పటికే బిర్లా ఫైనాన్స్ క్లోజ్ చేయడం మరింతగా బలాన్ని జోడిస్తోంది. 2024లో ఇప్పటి వరకు పేటిఎం కంపెనీ షేర్లు దాదాపు 50శాతం క్షీణతను చూశాయి. పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఇటీవల రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కఠిన ఆంక్షల తర్వాత ఆదిత్య బిర్లా ఫైనాన్స్‌తో పాటు, పిరమల్ ఫైనాన్స్, క్లిక్స్ కేపిటల్ వంటి ఇతర రుణదాతలు కూడా ఫిన్‌టెక్ కంపెనీతో భాగస్వామ్యాన్ని ఉపసంహరించుకున్నాయని నివేదికలు తెలిపాయి. అలాగే మార్చిలో 1,230.04 మిలియన్లుగా ఉన్న పేటిఎం యుపిఐ లావాదేవీలు, ఒక్క నెలలో 9శాతం క్షీణించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14